# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 75 | శనివారం 15-03-2025 | పేజీలు : 12 | వెల-6









# నిలిచాం.. గెలిచాం!

'దేశమంతా తలతిప్పి తిరిగి చూసేలా వంద శాతం స్ట్రైక్‌రేట్‌తో ఘన విజయం సాధించాం. ఎన్డీయే ప్రభుత్వాన్ని నిలబెట్టాం. ఈ రోజు జయకేతనం ఎగరేస్తున్నాం' అని జనసేన అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రకటించారు. జనసేన 12వ ఆవిరావీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కాకినాడ జిల్లా పిఠాపురం చిత్రాడలో నిర్వహించిన 'జయకేతనం' సభలో ఆయన ప్రసంగించారు. తొలుత తమిళంలో ప్రసంగం మొదలుపెట్టారు. అసెంబ్లీ గేటును కూడా తాకలేవని మనల్ని చాలెంజ్ చేసి.. చరిచిన ఆ తొడల్ని బద్దలుకొట్టాం.. అసెంబ్లీలో 21 మంది ఎమ్మెల్యేలు, పార్లమెంటులో ఇద్దరు ఎంపీలతో అడుగుపెట్టాం. దేశమంతా తలతిప్పి తిరిగి చూసేలా వంద శాతం స్ట్రైక్‌రేట్‌తో ఘన విజయం సాధించాం. ఎన్డీయే ప్రభుత్వాన్ని నిలబెట్టాం. ఈ రోజు జయకేతనం ఎగరేస్తున్నాం.

అమరావతి, చీఫ్ బ్యూరో నందిపత్రిక

- అసెంబ్లీ గేటును కూడా తాకలేవని సవాల్ చేశారు
- చరిచిన ఆ తొడల్ని బద్దలు కొట్టాం: పవన్ కల్యాణ్
- 100% స్ట్రైక్ రేటుతో ఘన విజయం సాధించాం
- నిలబడ్డాం.. 4 దశాబ్దాలటీడీపీని నిలబెట్టాం
- 21 మంది ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో, ఇద్దరు ఎంపీలతో పార్లమెంటులో అడుగుపెట్టాం
- ఇప్పుడు జయకేతనం ఎగరేస్తున్నాం.. వైసీపీ వాళ్లు మళ్లీ వస్తే తప్పు మనదే అవుతుంది
- రాజకీయాల్లోకి వచ్చి వేల కోట్లు సంపాదన.. ఆ డబ్బు కోసం అన్నాచెల్లెళ్లు కొట్టుకుంటే మనకు సమస్య ఎలా అవుతుంది?.. జనసేనకు తెలంగాణ జన్మస్థలం.. ఆంధ్ర కర్మ స్థానం

వివరాలు 2లో



# పథకాల్లో వివక్ష ఉండదు

- పార్టీలకతీతంగా సంక్షేమం: చంద్రబాబు
- వైసీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి
- సంక్షేమం వేరు.. రాజకీయ బంధాలు వేరు
- వైసీపీ నేతలతో కలవొద్దు!
- వారిని దరి చేరనివ్వొద్దు
- ఇన్‌చార్జి మంత్రుల జిల్లా పర్యటనలు పెరగాలి
- గ్రూపు రాజకీయాలకు తావివ్వొద్దు
- మూడు పార్టీ నేతలనూ కలుపుకొని వెళ్లాలి
- ఆ బాధ్యత ప్రజాప్రతినిధులే తీసుకోవాలి
- నామినేటెడ్ పదవులపై కసరత్తు జరుగుతోంది
- మొదటిసారే ఏమీ రాలేదని అనుకోవద్దు
- అందరికీ అవకాశాలిచ్చే బాధ్యత నాది
- పదవి పొందాక హుందాగా ఉండాలి: సీఎం

-మిగతా2లో

ఏ స్థాయిలో కూడా వైసీపీ నేతలతో సంబంధాలు పెట్టుకోకూడదని టీడీపీ నేతలకు ఆ పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ మాట చెబితే వైసీపీకి ఓటు వేసిన వారికి పథకాలు ఇవ్వొద్దని తాను చెప్పినట్లుగా ఆ పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దీనిని తిప్పికొట్టాలని టీడీపీ శ్రేణులకు పిలుపిచ్చారు. సంక్షేమ కార్యక్రమాల అమల్లో వివక్ష ఉండదని, పార్టీలకతీతంగా పథకాలు అందజేస్తున్నామని చెప్పారు. టీడీపీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో ఆయన శుక్రవారం టెలికానారేన్స్ నిర్వహించారు. పలు అంశాలపై పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమ పథకాలు వేరు.. రాజకీయపరమైన సంబంధాలు వేరన్నారు. వైసీపీ వారిని దరి చేరనివ్వొద్దని మరోసారి తేల్చిచెప్పారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని, పాలనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయని అన్నారు. ఇన్‌చార్జి మంత్రులు జిల్లాల్లో తప్పనిసరిగా పర్యటించాలని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత వారే తీసుకోవాలన్నారు. అభివ ృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించాలని సూచించారు. ఎక్కడా గ్రూపు రాజకీయాలకు తావివ్వకూడదన్నారు. ప్రతి ఎమ్మెల్యే అసెంబ్లీలో, ఎంపీలు పార్లమెంటులో తమ తమ నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించి వాటి పరిష్కారంపై ద ృష్టి పెట్టాలని కోరారు. మూడు పార్టీల నేతలను, కార్యకర్తలను కలుపుకొని ముందుకు వెళ్లాలని.. ఈ బాధ్యతను ప్రజాప్రతినిధులే తీసుకోవాలన్నారు. సీఎం ఇంకా ఏమన్నారంటే..

**పదవుల కోసం పేర్లు పంపండి**

నామినేటెడ్ పదవుల భర్తీకి కసరత్తు చేస్తున్నాం. వాటికి పేర్లను సిఫారసు చేయకుండా కొంత మంది నేతలు ఆలస్యం చేస్తున్నారు. వీలైనంత త్వరగా పార్టీ కోసం కష్టపడిన వారి వివరాలను నామినేటెడ్ పదవుల కోసం అందించాలి. సరైన వ్యక్తులను సరైన పదవుల్లో నియమిస్తాం. ఇప్పటివరకు నామినేటెడ్ పదవుల కోసం 60 వేల దరఖాస్తులు వచ్చాయి.

# మంగళగిరి శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి కల్యాణమహోత్సవంలో పాల్గొన్న మంత్రి లోకేశ్

- స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిన్న రాత్రి 12.00 గంటలకు కల్యాణ మహోత్సవం
- సతీసమేతంగా స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి లోకేశ్
- ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొన్న భక్తులు



యుగయుగాల దేవుడు మంగళగిరి శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి 12.00 గంటలకు నిర్వహించిన స్వామి వారి కల్యాణ మహోత్సవంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్, నారా బ్రాహ్మణి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మీ నరసింహస్వామివారికి ప్రభుత్వం తరఫున మంత్రి లోకేశ్ దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల మధ్య వైభవంగా జరిగిన స్వామి వారి కల్యాణాన్ని కనులారా వీక్షించి స్వామివారి అనుగ్రహం పొందారు. ఈ సందర్భంగా వేద పండితులు స్వామివార్లకు విష్వక్షణ ఆరాధన,

-మిగతా2లో

# నిలిచి గెలిచాం!

'అసెంబ్లీ గేటును కూడా తాకలేవని మనల్ని చాలెంజ్ చేసి.. చరచిన ఆ తొడల్ని బద్దలుకొట్టాం.. అసెంబ్లీలో 21 మంది ఎమ్మెల్యేలు, పార్లమెంటులో ఇద్దరు ఎంపీలతో అడుగుపెట్టాం. దేశమంతా తలతిప్పి తిరిగి చూసేలా వంద శాతం స్ట్రైక్‌రేట్‌తో ఘన విజయం సాధించాం. ఎన్డీయే ప్రభుత్వాన్ని నిలబెట్టాం. ఈ రోజు జయకేతనం ఎగరేస్తున్నాం' అని జనసేన అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రకటించారు. జనసేన 12వ ఆవిరాభవ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కాకినాడ జిల్లా పిఠాపురం చిత్రాడలో నిర్వహించిన 'జయకేతనం' సభలో ఆయన ప్రసంగించారు. తొలుత తమిళంలో ప్రసంగం మొదలుపెట్టారు. రాజకీయ వైరుధ్యాలు, భాషాయుద్ధాలు, జనసేన విజయాలు.. పలు అంశాలను స్పృశించారు. 'భయం లేదు. భయం లేదు.. భయమన్నది లేనే లేదు. ఒక దుర్నీతి దుర్జన లోకమంతా ఎదురొచ్చినా భయం లేదు.. భయం లేదు కాబట్టే అసలే చీకటి.. గాఢాంధకారమైన వెళ్లే దారంతా గోతులు గుంతలు, లోయలు అగాధాలున్నా.. ఇళ్లేమో దూరమైనా... చేతిలో దీపం లేకపోయినా గుండె ధైర్యమే కవచంగా ధరించిన వాడిని గనుకే.. అన్నీ ఒక్కడినే అయి.. 2014లో జనసేన స్థాపించా. ఓటమి భయం లేదు కాబట్టి 2019లో పోటీ చేశాం. ఓడినా అడుగు ముందుకే వేశాం. మనం నిలబడ్డాం. పార్టీని నిలబెట్టాం. మనం నిలదొక్కుకున్నాం.. నిలదొక్కుకోవడమే కాకుండా నాలుగు దశాబ్దాల టీడీపీ పార్టీని నిలబెట్టాం. మనం 2019లో ఓడినప్పుడు మీసాలు మెలేశారు.. జబ్బలు చరిచారు.. తొడలు కొట్టారు.. ఆడపడుచులను అవమానించారు..ప్రజలను నిరంతరం హింసించారు. ఇదేం న్యాయమని ప్రశ్నిస్తే గొంతెత్తితే వారిపై కేసులు పెట్టారు.. జైల్లో పెట్టారు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నాయకుడిని అక్రమ కేసుల్లో బం?ధించారు. టీడీపీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు రోడ్డు మీదకు రావాలంటేనే భయపడేలా చేశారు. ఇక నాలాంటి వాడిని తిట్టని తిట్టు లేదు. పాల్జేయని అవమానం లేదు.. చేయని కుట్ర లేదు.. వేయని కుతంత్రం లేదు' అని అన్నారు. దేశం కోసం చనిపోవడానికి సంసిద్ధంగా ఉన్నానన్నారు. ఇంకా ఏమన్నారంటే..

**నాపై రాతలు..** పవన్ కల్యాణ్ అవసరాలకు ఎలా పడితే అలా మార్చేస్తారని.. లెఫ్ట్, రైట్, సెంటర్ అంటూ మారిపోతున్నారని ఓ హిందీ పత్రికలో ప్రచురించారు. నేను చేగువేరాను ప్రేమిస్తా.. నారాయణగురును గౌరవిస్తా. నేను ఎలా పడితే అలా మార్చేస్తే ఏడు సినిమాలతో సూపర్ స్టార్ అవుతానా? 2007లో కామన్ మ్యాన్ ప్రొటెక్షన్ ఫోర్స్ పెట్టాను. అప్పుడు చేగువేరా, జయప్రకాశ్ నారాయణ, బాలగంగాధర్ తిలక్, మదర్ థెరిస్సా, భగత్‌సింగ్‌ను సూర్తిగా తీసుకున్నాను. నేను కాలేజీలు, యూనివర్సిటీలకు వెళ్లలేదు. కానీ జ్ఞానాన్ని సముపార్జించడాన్ని చిన్నప్పటి నుంచీ ఆపలేదు. నిత్యం నేర్చుకుంటూనే ఉన్నాను. చరిత్ర, సంస్కృతి, విదేశీ వ్యవహారాలు, ఫిలాసఫీ, సామాజిక, చారిత్రక, రాజకీయ అవగాహన లేకుండా ఎందుకు పార్టీ పెడతాను? దేశ విభజన, తిరుగుబాటు, విప్లవవీరుల గురించి చదవకుండా, అర్థం చేసుకోకుండా పార్టీ పెట్టేస్తామా? వీటి కోసం ప్రత్యేకంగా తెల్లగెడ్డం. సామాన్యుడికి అర్థం కాని లిటరేచర్‌తో మాట్లాడాలా?

**మీరే నా బంధం.. అనుబంధం..**మీరే నా బంధం.. అనుబంధం, జనసేనాని రక్తసంబంధం.. మనందరికి కీలక కర్తవ్యం ఉంది. రాజకీయ ప్రస్థానంలో అలుపెరిగిన పోరాటం చేసిన తర్వాత లభించిన చరిత్రాత్మక విజయం ఇది. ఈ విజయం పసిబిడ్డ లాంటిది. ఈ బిడ్డను మనం జాగ్రత్తగా కాపాడుకోవాలి. చాలా జాగ్రత్తగా చూసుకోవాలి. బాధ్యతతో కాపాడుకోవాలి. అలా కాపాడుకోగలిగితే అదే పెద్దదై సమాజాన్ని కాపాడుతుంది. ఈ బిడ్డను మనందరం కంటికి రెప్పలా కాపాడుకోవాలి. జనసేన సైనికులూ.. మీరు జాగ్రత్తగా, బాగుంటే మేమూ బాగుంటాం. మీరే మమ్మల్ని కూడా క్రమశిక్షణలో పెట్టాలి.

**దాశరథి మాటల బలం..** భరత భూమి నేర్పిందో.. ప్రజా కోర్టు నేర్పిందో.. నిజమేమిటో కానీ ఒంటి చేత్తో శత్రువుపై దుమికే శక్తి ఉంది.. అని చెప్పిన దాశరథి కృష?మాచార్య మాట బలం తెలంగాణకే కాదు.. నెల్లూరులో చదువుకున్న నాకు కూడా ఉంది. అందుకే అలా జనసేన స్థలం తెలంగాణ అయింది. కర్మ స్థలం ఆంధ్రా అయింది. రుద్రవీణ వాయిస్తా.. అగ్నిధారలు కురిపిస్తా. తిరుగుబాటు జెండా పట్టిస్తా.. దుష్టపాలన నుంచి విముక్తి కల్పిస్తా అన్న కృష?మాచార్య మాటలు.. నాకే కాదు.. మబ్బుల్లో పరుగెత్తే పిడుగులు. వేట కోసం బయటకు వచ్చిన కొదమ సింహాల్లాంటి పార్టీ నాయకులు, కార్యకర్తలకు కూడా ఊతం ఇచ్చాయి. ఊతమివ్వడం వల్లనే 2024 ఎన్నికల్లో దాష్టీక ప్రభుత్వాన్ని దించి. ఎన్డీయేని గెలిపించారు. అందుకే మీ అందరికీ గుండెల లోతుల్లో నుంచి ధన్యవాదాలు. కోటి దివిటీల కాంతి జ్యోతి తెలంగాణకు కరెంటు షాక్ తగిలి చనిపోబోయిన నాకు కొండగట్టు ఆంజనేయుడి దయ.. తెలంగాణ అన్నదమ్ముల దీవెన నాకు పునర్జన్మనిచ్చింది.అలాంటి తెలంగాణ తల్లికి వందనాలు.

**గద్దర్ నాకు అన్న..** బండెనక బండి కట్టి పదహారు బండ్లు కట్టి.. ఏ బండిలో పోతావు కొడుకో.. నైజాము సర్కరోడా. అని గాలికి గజ్జె కట్టి చేత కర్ర పట్టి.. ఆటనే, పాటనే ఆయుధంగా మరిలిచిన వాడు యువత గుండెల్లోపోరాట సూర్తి నింపినవాడు. నేను కనిపిస్తే ఎలా ఉన్నావు తంబి అని అప్యాయంగా పలకరించే. మన మధ్య లేని నా అన్న నా గద్దరన్న నేల నుంచి వచ్చిన నా తెలంగాణ జనసైనికులు, నాయకులు, వీరమహిళలకు హృదయపూర్వక శుభాకాంక్షలు.

**ఈ హెూలీ యాదృఛికం కాదు..** కొణతాల రామకృష? చెప్పినట్లు హెూలీ పండుగ. హెూలీ అంటే రంగులు, ఉత్సాహం, మైత్రిని పంచే పండుగ. చెడుపోయింది మంచి వచ్చిందని రంగులు జల్లుకునే పండుగ. మన జయకేతనం ఎగరవేసిన రోజునే హెూలీ రావడం యాదృఛికం కాదు.. భగవంతుడి నిర?యం. అందుకే దేశ ప్రజలందరికీ హెూలీ శుభాకాంక్షలు. జయకేతన సభకు తమిళనాడు, మహారాష్ట్ర, కేరళ, కరా?టక, ఒడిశా నుంచీ వచ్చారు. నా సినిమాలను కాదు.. సిద్ధాంతాలను నమ్మి 400 మందికిపైగా చనిపోయారు. వారి గౌరవం కోసం సినిమాల గురించి ఈ సభలో మాట్లాడకూడదు. జనసైనికులూ నా మాట వినండి. నా మాట వినకపోవడం వల్ల 151 సీట్లు వచ్చిన పార్టీ ఓడిపోయింది.

**2003లో పార్టీ పెడతానని చెబితే..** 2003లో నేను పార్టీ పెడతానని మా నాన్నకి, అమ్మకి చెప్పాను. అప్పుడు వారిద్దరికీ నచ్చలేదు. శుభ్రమైన భవిష్యత్ పెట్టుకుని పిచ్చా అని అడిగారు. సినిమాను దృష్టిలో పెట్టుకుని నేను ఎదగలేదు. సమాజాన్ని దృష్టిలో పెట్టుకుని ఎదిగాను. సినిమా ఉపకరణం అయింది.. అదే జీవితం కాలేదు. మీరంతా గద్దర్ రాజకీయాల ద్వారా పరిచయం కాలేదు. గద్దర్ ఖుషి సినిమా చూసి, అన్నయ్య దగ్గరకి వచ్చిన మీ తమ్ముడి కలవాలని అన్నారు. గద్దరంటే చిన్నప్పటి నుంచి నాకు ఇష్టం. దేశం కోసం, సమాజం కోసం ఆలోచించేవాడివి. ఏ మేరా భరతమాతను సంకెళ్లలో బంధించి పెట్టావు కదా.. నీ భావం నాకు అర్థం అయిందన్నారు. ఆ రోజు నుంచి మా ఇద్దరికీ స్నేహం ఏర్పడింది. అన్నదమ్ముల బంధం అయింది.

**నన్ను ఆడపిల్లలా పెంచారు..** చిన్నప్పుడు నన్ను ఆడపిల్లలా పెంచారు. బయటకు వెళ్తే ఏమైపోతాడో.. సున్నితమైన వ్యక్తి అని ఇంట్లో నుంచి కదలనివ్వకుండా, ఎక్కడికీ వెళ్లనివ్వకుండా పెంచారు. సగటు మనిషిగా ఉండడమే నాకు ఇష్టం. తన కుటుంబం వరకూ జీవితా న్ని కుదించుకుని సగటు మధ్యతరగతి మనిషిలా బతకడమే నా కోరిక. మా నాన్న నన్ను ఎస్సై కావడానికి డిగ్రీ వరకూ చదవాలని అడిగేవారు. కానీ డిగ్రీ పూర్తి చేయలేకపోయా.

**భగవంతుడి మాయ..** పాలిటిక్స్ చేస్తానని, సినిమాల్లోకి వస్తానని ఎవరూ ఊహించలేదు. నేనూ ఊహించలేదు. తొలిప్రేమ సినిమా హిట్ తర్వాత ఒక రోజు నేను, ఆనంద్‌సాయి, మరో మిత్రుడితో కలిసి సెకండ్ షో సినిమాకి వెళ్లి.. ఇంటికి వచ్చేసరికి మా నాన్న ఇంటి బయట నా కోసం ఎదురుచూస్తున్నారు. ఆలస్యంగా వచ్చానని తిట్టారు. అప్పటికే మూడు సినిమాలు హిట్ అయ్యాయి.. తొలిప్రేమ విజయవంతంగా నడుస్తోంది.. ఇంకా నన్ను చిన్నపిల్లవాడిలా చూస్తే ఎలా అని అడిగాను. ఆ తర్వాత మరీ ఎక్కువగా తిట్టారు.

**ఆ ప్రొఫెసర్‌కు ధన్యవాదాలు** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీపతి రాముడికి ధన్యవాదాలు తెలియజేస్తున్నా. ఆయన జనసేన పార్టీ కాదు. బహుజన సిద్ధాంతాలు, అంబేద్కర్ ఆశయాలు, అణగారిన వర్గాల కోసం నిలబడిన వ్యక్తి. చాలామంది విద్యార్థులను పీహెచ్‌డీల కోసం తయారు చేసే వ్యక్తి. ఆయన ఎప్పుడూ నా వెంటనే ఉన్నారు.

**సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు..** 2024 ఎన్నికల్లో ఘన విజయం సాధించాం. కలిసి పోరాటం చేశాం. కష్టాలు ఉన్నప్పుడు చేయి అందించాం. అది గుర్తుపెట్టుకుని డిప్యూటీ సీఎంగా కలిసి ఒక వ్యక్తితో బలంగా ప్రయాణం చేస్తున్నాను. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న రాజకీయ నాయకుడు, హైటెక్ సిటీకి రూపకల్పన చేసిన దార్శనికుడు, క్లైమోర్ మైన్స్‌తో పేల్చేస్తే.. తర్వాతి రోజు చొక్కా దులుకుని వచ్చి డ్యూటీలో చేరిన బలమైన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు. ఆయనకు, లోకేశ్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు.

**సనాతన ధర్మంపై సర్టిఫికెట్ అక్కర్లేదు..** సనాతన ధర్మం నా రక్తంలో ఉంది. 14 ఏళ్ల నుంచి దీక్షలు చేస్తున్నాను. అయ్యప్పస్వామి దీక్షా చేశాను. సనాతన ధర్మంపై నాకు సర్టిఫికెట్లు ఇవ్వాల్సిన అవసరం లేదు. 219 దేవాలయాలను అపవిత్రం చేస్తే.. అంతర్వేది రథాన్ని కాల్చేస్తే.. రాముల వారి విగ్రహం నుంచి శిరసును వేరే చేస్తే ఎందుకు బయటకు రాలేదంటున్నారు. కానీ ఆ రోజే స్పందించాను. మా నాన్న 20 ఏళ్ల వయసులో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు.. తర్వాత రామభక్తుడు అయిపోయారు. మా ఇంట్లో నిత్యం రామనామం జపించేవారు. రాముడి విగ్రహం తల నరికేస్తే కోపం రాకూడదంటే ఎలా..? మహ్మద్ ప్రవక్తను దూషించి బతకగలరా..? ఏసుక్రీస్తు, మేరీమాతను అనగలరా..? పార్వతీదేవిని మాత్రం ఇష్టారాజ్యాంగా తిడతారు. నోరు మూసుకుని కూర్చోవాలా..? ఆ జనరేషన్ పోయింది. తప్పును తప్పుగానే చెబుతాను. 15 నిమిషాలు పోలీసులు కళ్లు మూసుకుంటే హిందువులకు తామంటే ఏమిటో చూపిస్తామంటూ ఓల్డ్ సిటీలో నాయకులు అంటే తప్పు పట్టకూడదా..? అల్లాను ద్వేషించమని సనాతన ధర్మం మాకు చెప్పలేదు. కుహనా సెక్యులర్‌వాదుల వల్ల ఇలా అవుతోంది. అన్ని మతాలకు శిక్ష ఒక్కటే ఉండాలి. గుజరాత్‌లో ముస్లింలు చనిపోతే.. దానికి దారి తీసిన పరిస్థితుల గురించి ఆలోచించాలి. గోద్రా మారణహెూమం ఎందుకు జరిగిందని ఆలోచిస్తే.. రామభజన చేసినందుకు రైలును తగులబెట్టారు. రెండూ తప్పే.

**అన్నీ దేశ భాషలే కదా!** ప్రస్తుతం భాష, సంస్కృతినీ తిడుతున్నారు. హిందీని రుద్దుతున్నారంటా హడావుడి చేస్తున్నారు. అన్నీ దేశ భాషలే కదా! తమిళనాడులో హిందీ వద్దని అంటున్నారు. అలాగైతే తమిళ సినిమాలను హిందీలోకి అనువదించకండి.. హిందీవాళ్ల డబ్బులు కావాలి. కానీ హిందీ భాష వద్దంటే ఎలా? భాషలను ద్వేషించాల్సిన అవసరం లేదు. దేశానికి తమిళం సహా బహుళ భాషలు కావాలి. బహుభాషలే దేశానికి మంచిది. నార్త్, సౌత్ విభజన, కుల గణన, డీలిమిటేషన్, త్రిభాషా ఫార్ములా గురించి చాలా మంది మాట్లాడుతున్నారు. ఆంధ్రాను విభజిస్తే దేశంలో ఉండమని చాలా మంది అప్పుడన్నారు. దేశాన్ని కట్ చేయడానికి ఇండియా కేకు ముక్కా? ఇండియా అంటే.. ఉత్తర భారతదేశం హిమాలయాల్లో పరమశివుడున్న కైలాసం దగ్గర నుంచి దక్షిణ భారతంలో మురుగన్ నివాసం వరకు. దేశాన్ని విడగొట్టే ధైర్యం, సాహసం ఎవరికైనా ఉందని నేను అనుకోను. రాజకీయ వైరుధ్యాలతో దేశాన్ని ముక్కలు చేయవద్దు. డీలిమిటేషన్‌పై చర్చ పెట్టండి. అంతేగానీ రూపీ సింబల్ మార్చేస్తాం. నా భాషలో పెడతానంటే! ఏ రాష్ట్రం వాళ్లు అలా అనుకుంటే ఎలా..? వివేకం, ఆలోచన ఉండాలి. విధ్వంసం చేయడం చాలా సులువు.. నిర్మాణం చాలా కష్టం. తమిళనాడులో చదువుతున్న సమయంలో నేనూ వివక్షకు గురయ్యాను. గోల్టి అని నన్ను పిలిచేవారు. గోల్టి అంటే తెలుగుకు రివర్స్ అని మా మాస్టర్ చెప్పారు.

**బలమైన నాయకత్వం అవసరం** అల్లరి చిల్లరిగా ఉండే వారు నాకు అవసరం లేదు. నిలకడగా ఉండే వారే నా సైన్యం. డిప్యూటీ సీఎం అయ్యాక.. పుస్తకాల బరువుతో వీపు వంగిపోతున్న పిల్ల వాడికి ఆ బరువు తగ్గిస్తే ధన్యుడిని అనుకునేవాడిని. చుక్క నీటి కోసం ఏడ్చే గిరిజనులకు ఒక్క బిందెడు మంచి నీరు ఇస్తే బాగుంటుందనుకునేవాడిని. డోలీ మోతలతో ఇబ్బందులు పడే కొండ ప్రాంతాల్లో ఒక రోడ్డు వేయించగలమా అని అనుకునేవాడిని. మీ అందరి దయ, పట్టుదలతో నాలుగు వేల పైచిలుకు కిలోమీటర్ల రోడ్లు వేయించగలిగాం. రూ.2,500 కోట్లకు పైగా ఖర్చు చేసి రోడ్లు వేశాం. అనుకుంటే ఎంతైనా చేయగలం. నాకు ఈజీగా, గోల చేసే వ్యక్తులు వద్దు.. దేశం కోసం నిలబడే, చీల్చి చెండాడే యువత కావాలి. పాకిస్థాన్ విభజన ఎందుకు ఆపలేపోయారంటే యువరక్తాన్ని తయారుచేయలేకపోయామని సర్దార్ పటేల్ చెప్పారు. నేను వికసిత్ భారత్ ను నిర్మించగలిగే యువత నాయకత్వాన్ని ఆలోచిస్తున్నాను. ఊరికి వంద మంది నేతలను జాతీయ స్థాయికి పంపించడమే నా లక్ష్యం.. 2047కి విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఉండాలి. దేశాన్ని, సమాజాన్ని నడిపే నేతలు మీలో నుంచి పుట్టాలి. ఏపీ, తెలంగాణ నుంచి దేశాన్ని ప్రభావితం చేసే వంద మంది యువ నాయకులను తయారుచేయాలి. దానికి పని చేద్దాం. సరైన నాయకుడు లేకపోతే చిల్లర, పనికిమాలిన వేషాలు వేస్తారు. వైసీపీ వాళ్లు మళ్లీ వచ్చారంటే తప్పు మనది. బలహీనత మనది అవుతుంది.

# పథకాల్లో వివక్ష ఉండదు

అన్నింటినీ నిశితంగా పరిశీలిస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా 21 ప్రధాన దేవాయాలకు చైర్మన్లను నియమిస్తాం. పదవులు తీసుకోవడమే కాకుండా జరిగే ప్రతి ఎన్నికల్లో ప్రభావం చూపించాలి. పదవులు చేపట్టినవారి వారి ప్రతిభ, పనితీరును పర్యవేక్షిస్తున్నాం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత జాగ్రత్తగా ఉన్నామో ఇప్పుడూ అంతే జాగ్రత్తగా.. హుందాగా వ్యవహరించాలి. ప్రజలకు ఆమోదయోగ్యమైన పరిపాలన అందించాలి.

**ఒక్కో నియోజకవర్గంలో 10 వేల రూఫ్‌టాపలు** సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించడం మన ప్రభుత్వ విధానం. పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రతి గ్రామంలో అమలు చేసేందుకు ఎమ్మెల్యేలు, నేతలు చొరవ తీసుకోవాలి. 2 కిలోవాట్ల రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకునే బీసీలకు రూ.20 వేల సబ్సిడీని రాష్ట్రప్రభుత్వం తరపున అదనంగా అందిస్తాం. కేంద్రం ఇచ్చే మొత్తంతో కలిపి బీసీలకు రూ.80 వేల వరకు రాయితీ వస్తుంది. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఏర్పాటు చేస్తాం. ఒక్కో నియోజకవర్గంలో కనీసం 10 వేల రూఫ్‌టాపల ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకోవాలి.

## మంగళగిరి శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి కల్యాణమహెూత్సవంలో పాల్గొన్న మంత్రి లోకేశ్



పుణ్యాహవాచనం రక్షాబంధనం, మధుపర్క నివేదన, స్వామివారి పాదప్రక్షాళన, విశేష అర్చన, మహా సంకల్పం, ముత్యపు తలంబ్రాలు, బ్రహ్మముడి, మంగళహారతి తదితర పూజలు నిర్వహించారు. మంత్రి లోకేశ్ దంపతుల రాకను పురస్కరించుకుని ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. అంతకుముందు నారా లోకేశ్ దంపతులకు ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# 15 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వ అప్పు 1,50,000

**తొలి ఏడాది పాలనలో తీసుకున్నది లక్షా 24 వేల కోట్లు**

**స్వయంగా శాసనమండలికి వెల్లడించిన ప్రభుత్వం**

**గత డిసెంబరులో తీసుకున్నది రూ.13,909 కోట్లు**

**ఈ ఏడాది 70 రోజుల్లో 14,800 కోట్ల రుణాలు**

**ఇవన్నీ కలిపితే లక్షన్నర కోట్లు దాటే అవకాశం**

**బీఆర్ఎస్ హయాంలో అప్పు రూ.6,71,757 కోట్లు**

**రెండూ కలిస్తే రుణభారం రూ.8.24 లక్షల కోట్లు**



**హైదరాబాద్, మార్చి 14** ప్రస్తుత శాసనసభ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం తెస్తున్న అప్పులపై వాడివేడిగా చర్చ జరిగే అవకాశం కనిపిస్తోంది. గత సమావేశాల్లో ఇదే అంశంపై ప్రభుత్వం మీద బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విరుచుకుపడగా, డిప్యూటీ సీఎం భట్టి అంతే ధాటిగా ఎదురుదాడి చేసి, ప్రభుత్వ వాదన వినిపించారు. ఈసారి కూడా అప్పులపైనే విపక్షాలు ప్రధానంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే గత బుధవారం సీఎల్పీ సమావేశంలో కూడా అప్పులపై శ్వేతపత్రం ఇద్దామా? అని అధికార పార్టీ నేతలు చర్చించారు. ఇలాంటి తరుణంలో తమ ఏడాది పాలనలో ఏకంగా లక్షా 24 వేల కోట్ల రూపాయల అప్పు చేశామని ప్రభుత్వం స్వయంగా అంగీకరించింది. ఈ మేరకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అడిగిన ప్రశ్నకు శాసనమండలిలో లిఖిత పూర్వక సమాధానం ఇచ్చింది. 1.24 లక్షల కోట్లు 2024 నవంబరు 30 వరకు చేసిన అప్పు. ఆ తర్వాత డిసెంబరులో 13,909 కోట్లు, 2025 సంవత్సరంలో జనవరి 1 నుంచి మార్చి 11 వరకు చేసిన మరో 14,800 కోట్ల అప్పు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నట్లు రిజర్వు బ్యాంకు గణాంకాలు చెబుతున్నాయి. అంటే, రాష్ట్ర ప్రభుత్వ మార్చి వరకు గత 15 నెలల్లో తీసుకున్న అప్పు లక్షా 52 వేల కోట్లు దాటినట్లే భావించాల్సి వస్తోంది. ఇందులో ఎఫ్ఆర్‌బీఎం పరిమితులకు లోబడి తెచ్చిన బడ్జెట్ అప్పులతో పాటు కార్పొరేషన్ల పేర గ్యారెంటీ అప్పులు, గ్యారెంటీలు లేకుండా తెచ్చిన అప్పులు ఉన్నాయి. గత శాసనసభ సమావేశాల్లో ఈ అంశం చర్చకు వచ్చినపుడు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1.27 లక్షల కోట్ల అప్పు తెచ్చిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. తెచ్చిన అప్పులను బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పాత అప్పుల కిస్తీలు, వడ్డీలకే చెల్లించాల్సి వస్తోందని, వాటికి తోడు కాంట్రాక్టర్ల పాత బిల్లులను చెల్లించాల్సి వస్తోందని ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క బదులిచ్చారు. 2023 డిసెంబరు 7న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే అంతకుముందు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులపై అసెంబ్లీలో శ్వేతపత్రాన్ని ప్రవేశపెట్టింది. అప్పటివరకు ఉన్న అప్పుల భారం రూ.6,71,757 కోట్లని తేల్చింది. వాటికితోడు ఉద్యోగులకు సంబంధించి వివిధ రకాల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని క్లియర్ చేయాలంటే మరో రూ.40,154 కోట్లు అవసరమని శ్వేతపత్రంలో వెల్లడించింది. ఇలా 2023 డిసెంబరు 20 నాటికి రాష్ట్ర ప్రభుత్వ అప్పులు, చెల్లించాల్సిన బిల్లుల మొత్తం కలిపి రూ.7,11,911 కోట్లుగా నిర్ధారించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా అప్పుల దూకుడు కొనసాగింది. మౌలిక సదుపాయాల కల్పనతోపాటు ప్రభుత్వ పథకాలు, ఉద్యోగుల జీత భత్యాల చెల్లింపులు, పాత అప్పుల వడ్డీల చెల్లింపుల కోసం అప్పులు తెస్తున్నారు. కార్పొరేషన్ల పేర బడ్జెట్ ఆవల తీసుకుంటున్న అప్పులు కూడా భారీగానే ఉన్నాయి. తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ(టీజీఐఐసీ) ద్వారా సేకరించిన అప్పు రూ.10 వేల కోట్లను మొత్తం ప్రభుత్వమే వినియోగించుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా పెడుతున్న ఖర్చు రూ.22,500 కోట్ల వరకు ఉంటే, వస్తున్న ఆదాయం, తెస్తున్న అప్పులు కలిపినా రూ.18 వేల కోట్లు దాటడం లేదు. ఈ విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రే పలు వేదికల మీద చెప్పారు. అంటే ప్రతి నెలా రూ.4,500 కోట్ల మేర ఆర్థిక లోటు ఏర్పడుతోంది. దీనిని పూడ్చుకొనే ప్రయత్నంలో భాగంగా భూములను తనఖా పెట్టి, కార్పొరేషన్లకు గ్యారెంటీలు ఇచ్చి అప్పులు తెస్తున్నారు. వాటికితోడు కేంద్ర ప్రభుత్వాన్ని అదనపు అప్పు కోసం అభ్యర్థిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు రుణాలను పునర్ వ్యవస్థీకరించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నారు. కవిత ప్రశ్నకు ప్రభుత్వం ఇచ్చిన సమాధానంలో 2023 డిసెంబరు 7 నుంచి 2024 నవంబరు 30 వరకు ఎఫ్ఆర్‌బీఎం పరిధిలో రూ.52,118 కోట్ల అప్పు తీసుకున్నామని వెల్లడించింది. కార్పొరేషన్లు తీసుకున్న అప్పులు మరో రూ.61,991 కోట్లు ఉన్నాయని, ఎలాంటి గ్యారెంటీలు లేకుండా మరో రూ.10 వేల కోట్లను కూడా కార్పొరేషన్లు తీసుకున్నాయని వివరించింది. అంటే, రూ.1.24 లక్షల కోట్లన్నమాట. అయితే, ఏఏ కార్పొరేషన్లు ఎంతెంత తీసుకున్నాయన్న వివరాలు మాత్రం వెల్లడించలేదు. పౌర సరఫరాల సంస్థ వంటి కార్పొరేషన్లు ఏటా ధాన్యం సేకరణకు అప్పు తీసుకోవడం, అమ్మిన తర్వాత తిరిగి చెల్లించడం సాధారణంగా జరిగేదే. ఆ అప్పులు సాధారణంగా ప్రభుత్వానికి భారం కావు. ఇలాంటి అప్పులు ఎన్ని ఉన్నాయన్నది మాత్రం ప్రభుత్వం వెల్లడించలేదు. గత మూడు నెలల్లో తీసుకున్న అప్పుల్లో టీజీఐఐసీ ద్వారా భూమిని తనఖా పెట్టి తీసుకున్న రూ.10 వేల కోట్లు, తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవల్‌పమెంట్ కార్పొరేషన్(టీయూఎఫఐడీసీ) తీసుకున్న రూ.1000 కోట్లు ఉన్నాయి. అన్ని అప్పులు కలిపి రూ.1,52,818 కోట్లకు చేరాయి. బీఆర్ఎస్ కాలం నాటి పాత అప్పు రూ.6,71,757 కోట్లతో కలుపుకొంటే ప్రస్తుతం రాష్ట్ర అప్పు రూ.8,24,575 కోట్లుగా తేలుతోంది.

# హెూలీ సంబరాల్లో టెన్షన్ టెన్షన్..





రాష్ట్ర వ్యాప్తంగా హెూలీ సంబరాలుఅంబరాన్నంటాయి. ఎక్కడ చూసినా రంగులమయంగా మారిపోయాయి రోడ్లన్నీ. ప్రతీ ఒక్కరూ కూడా హెూలీ సంబరాల్లో పాల్గొంటున్నారు. చిన్నా, పెద్దా అంతా కలిసి హెూలీ వేడుకల్లో మునిగితేలుతున్నారు. సాధారణంగా హెూలీ అంటే ఒకరికి ఒకరు రంగులు పూసుకోవడం, నీళ్లు చల్లుకోవడం వంటివి చేస్తుంటారు. కానీ తెలంగాణ రాష్ట్రంలోని ఓ ప్రాంతంలో మాత్రం వింతగా హెూలీ వేడుకలు జరుపుకుంటారు అక్కడి ప్రజలు. అలా జరపకపోతే గ్రామానికి మంచి జరగదని వారి నమ్మకం. ప్రతీ యేడు కూడా ఇలాగే ఆ గ్రామస్తులు హెూలీ వేడుకలు జరుపుకుంటారు. అయితే ఈ ఏడాది మాత్రం వారి ఆచారానికి బ్రేక్ పడినట్లైంది. దీంతో గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంతకీ ఆ గ్రామస్తుల ఆచారం ఏంటి.. ఆచారాన్ని ఎవరు అడ్డుకున్నారు.. ఏం జరిగిందో ఇప్పుడు చూద్దాం. నిజామాబాద్ జిల్లా సాలూరు మండలం హన్స గ్రామంలో హెూలీ వేళ ఉద్రిక్తత చోటు చేసుకుంది. హెూలీ పండుగ నాడు ఆ గ్రామంలో వింత ఆచారాన్ని పాటిస్తుంటారు. ఇది ఇప్పటిది కాదండోయ్.. దాదాపు వందేళ్ల నుంచే అదే ఆచారాన్ని కొనసాగిస్తున్నారు అక్కడి ప్రజలు. పిడుగుద్దులాటతో హెూలీ వేడుకలు జరపుకుంటారు గ్రామస్తులు. ప్రతీ సారీ కూడా అలాగే హెూలీ సంబరాలు చేసుకుంటారు. కానీ ఈఏడాది మాత్రం వారి ఆచారానికి పోలీసులు బ్రేక్ వేశారు. పిడుగుద్దులాట వద్దంటూ ఖాకీలు నోలీసులు జారీ చేశారు. ఇలా వేడుకలు జరుపుకుంటే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరికలు కూడా జారీ చేశారు. పోలీసుల ఆంక్షలపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పిడుగుద్దలాట నిర్వహించకపోతే గ్రామానికి అరిష్టమని గ్రామస్తుల ప్రగాఢ నమ్మకం. దీంతో ఆంక్షలు విధించినా ఆట ఆపేది లేదని గ్రామస్తులు స్పష్టం చేశారు. వందేళ్లుగా జరుగుతున్న ఆచారాన్ని ఎలా అడ్డుకుంటారని వారు ప్రశ్నిస్తున్నారు. పోలీసులు ఇలాంటి చర్యలు తీసుకోవడం సమంజసం కాదని వారు వాపోతున్నారు.



ఎట్టిపరిస్థితుల్లో అయినా తమ ఆచారాన్ని కొనసాగిస్తామని గ్రామస్తులు చెబుతున్నారు. ఇలాంటి ఆచారాన్ని తాము అంగీకరించేది లేదని మరోవైపు పోలీసులు కూడా స్పష్టం చేశారు. అంతేకాకుండా గ్రామంలో 144 సెక్షన్ అమలు చేస్తున్నారు కాప్స్. పోలీసుల తీరుపట్ల గ్రామాస్తులు తీవ్రంగా మండిపడుతున్నారు. అయితే పోలీసుల ఆంక్షలకు తలొగ్గి గ్రామస్తులు ఆటను విరమించుకుంటారా లేక.. ఆచారాన్ని కొనసాగిస్తారా అనేది ఉత్కంఠగా మారింది.



# పావన తుంగభద్ర నదిచరిత్ర

**-మంత్రాలయం సమీపంలో ప్రవహిస్తున్న తుంగభద్ర నది**

మంత్రాలయం మార్చి14 (పల్లె వెలుగు ప్రతినిధి) ఇదే పేరుతో ఉన్న ఇతర ప్రాంతాల కొరకు, తుంగభద్ర చూడండి. తుంగభద్ర నది హంపిలో తుంగభద్ర నది ప్రవాహాన్ని చూపించే మ్యాప్ స్థానం భారత దేశం కర్ణాటక రాష్ట్రం, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నగరాలు హరిహర్, హొస్ పేట, హంపి, కంప్లి, మంత్రాలయం, కర్నూలు, గంగవతి భౌతిక లక్షణాలు మూలంకూడ్లి (తుంగ, భద్ర నదుల సంగమ ప్రదేశం)స్థానం కూడ్లి, భద్రావతి, కర్ణాటక, భారత దేశం. అక్షాంశరేఖాంశాలు 14ి0ః30?ఎన్ 75ి40ః27?ఈ ఎత్తు 610 మీ. (2,000 అడుగులు.సముద్రాన్ని చేరే ప్రదేశంకృష్ణా నది స్థానం గుండిమల్ల, జోగులాంబ జిల్లా, తెలంగాణ, ప్రవాహం స్థానం కృష్ణానది పరీవాహక ప్రాంత లక్షణాలు ఉపనదులు ఎడమ తుంగ నది, కుముదవతి నది, వరదా నది కుడి భద్రానది, వేదవతి నది, హంద్రినది, తుంగభద్ర నది కృష్ణా నదికి ముఖ్యమైన ఉపనది. రామాయణ కాలంలో పంపానదిగా పిలువబడిన తుంగభద్ర నది కర్ణాటకలో పడమటి కనుమలలో జన్మించిన తుంగ, భద్ర అనే రెండు నదుల కలయిక వలన ఏర్పడినది. భౌగోళికంగానే కాకుండా చారిత్రకంగానూ ఈ నదికి ప్రాధాన్యత ఉంది. దక్షిణ భారతదేశ మధ్యయుగ చరిత్రలో వెలిసిన విజయనగర సామ్రాజ్యం ఈనది ఒడ్డునే వెలిసింది. హంపి, మంత్రాలయం లాంటి పుణ్యక్షేత్రాలు కొన్ని ఈనది ఒడ్డున వెలిశాయి. పెద్దలు తుంగభద్రను భారతదేశంలోని పంచగంగల్లో ఒకటిగా పేర్కొన్నారు.%--%కావేరీ తుంగభద్రాచ కృష్ణవేణీచ గౌతమీ భాగీరథీతి విఖ్యాతాః పంచగంగాః ప్రకీర్తితా" నదీ ప్రయాణం:- శివమొగ్గ జిల్లా కూడ్లి వద్ద తుంగ, భద్రల సంగమస్థలంలో ఉన్న చిన్న నంది ఆలయం తుంగభద్ర నది కర్ణాటక రాష్ట్రంలో పశ్చిమ కనుమలకు తూర్పు వాలులో ప్రవహించే కూడ్లి వద్ద తుంగా నది, భద్ర నది సంగమం ద్వారా ఏర్పడుతుంది. ఈరెండు నదులు కర్ణాటక చిక్కమగళూరు జిల్లా ముడిగిరి తాలూకాలో నేత్రావతి పడమటి వైపు ప్రవహించే నది, మంగళూరు సమీపంలో అరేబియా సముద్రంలో చేరుతుంది. నదితోపాటు పుడతాయి, తుంగ, భద్ర నదులు వరాహ పర్వతం పశ్చిమకనుమలలోని గంగమూల వద్ద 1198 మీటర్ల ఎత్తులో ప్రవహిస్తాయి (సామ్సే గ్రామం దగ్గర). హిందూ పురాణాల ప్రకారం, హిరణ్యాక్షుడు అనే రాక్షసుడిని చంపిన తర్వాత, వరాహ స్వామి (విష్ణువు యొక్క మూడవ అవతారం) బాగా అలసిపోతాడు. అతను ఇప్పుడు వరాహ పర్వతం అని పిలవబడే ప్రాంతంలో విశ్రాంతి తీసుకున్నాడు. అతను ఆ శిఖరంపై కూర్చున్నప్పుడు, అతని నెత్తి నుండి చెమట ప్రవహించడం ప్రారంభమైంది. అతని నెత్తికి ఎడమ వైపు నుండి ప్రవహించే చెమట తుంగ నదిగా మారింది, అతని కుడి వైపు నుండి ప్రవహించే చెమట భద్ర నదిగా మారింది. మూలం నుండి ఉద్భవించిన తరువాత, భద్ర నది కుద్రేముఖ పర్వత ప్రాంతం, తరికెరె తాలూకా, పారిశ్రామిక నగరమైన భద్రావతి గుండా ప్రవహిస్తుంది. తుంగా నది శృంగేరి తాలూకా, తీర్థహళ్లి తాలూకా, షిమోగా తాలూకాల గుండా ప్రవహిస్తుంది. 100 కంటే ఎక్కువ ఉపనదులు, ప్రవాహాలు, వాగులు, ఈ రెండు నదులలో చేరుతాయి. శివమొగ్గ నుండి సుమారు 15 %ని%మీ. (9.3 మై.) దూరంలో, హొలెహొనూరు సమీపంలోని కూడ్లీలో, సుమారు 610 మీ. ఎత్తులో, ఈ రెండు నదులు ఏకమౌతాయి. ఆ చోటు వరకు తుంగ, భద్రల ప్రయాణం, వరుసగా, 147 %ని%మీ. (91 మై.), 171 %ని%మీ. (106 మై.). తుంగ, భద్ర నదులు రెండూ ఒకే మూలం (గంగమూల) వద్ద ప్రారంభమైనప్పటికీ, అవి కొంత దూరం విడివిడిగా ప్రవహిస్తాయి, తరువాత అవి కూడలి గ్రామంలో ఒకదానితో ఒకటి కలిసిపోతాయి. అందువల్ల అక్కడ నుండి, మిశ్రమపేరుగా తుంగభద్ర వచ్చింది. అలా తుంగభద్రనది మైదానాల గుండా 531 కిలోమీటర్లు. (330 మై.) పయనిస్తుంది. సంగమం తరువాత, శక్తివంతమైన



తుంగభద్ర నది దావనగేరి జిల్లాలోని హొన్నాలి, హరిహర తాలూకాల గుండా ప్రవహిస్తుంది. తర్వాత బళ్లారి జిల్లాలోని హరపనహళ్లి, హూవిన హడగాలి, హగరిబొమ్మనహళ్లి, హొస్పేట్, సిరుగుప్ప తాలూకాల గుండా ప్రవహిస్తుంది. బళ్లారి జిల్లాలోని సిరుగుప్ప తాలూకాలో దాని ఉపనదైన వేదవతి నదిని అందు కుంటుంది. ఈనది బళ్లారి, కొప్పల్ జిల్లాల మధ్య తరువాత బళ్లారి, రాయచూర్ జిల్లాల మధ్య సహజ సరిహద్దును ఏర్పరుస్తుంది. కర్నూలు జిల్లా కౌతాళం మండలం వద్ద ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించిన తరువాత, అది మంత్రాలయం గుండా తరువాత కర్నూలు గుండా ప్రవహిస్తుంది. ఇది కర్నూలు సమీపంలో దాని ఉపనది హంద్రీ నదిని అందుకుంటుంది. తెలంగాణ రాష్ట్రం,జోగులాంబ గద్వాల జిల్లాలోని గుండిమల్ల గ్రామ సమీపంలో తుంగభద్ర కృష్ణలో కలిసి పోతుంది. తుంగభద్ర, కృష్ణ నదుల సంగమం ఒక పవిత్ర పుణ్యక్షేత్రం. సంగమేశ్వరం దేవాలయం. శివమొగ్గ, ఉత్తర కన్నడ, హవేరి జిల్లాల గుండా ప్రవహించే వరదా నది, కర్ణాటకలోని చిక్కమగళూరు, చిత్రదుర్గ, బళ్లారి జిల్లాలలో ప్రవహించే వేదవతి, ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో ప్రవహించే హంద్రైల్ తుంగభద్రకు ప్రధాన ఉపనదులు. అనేక ఉపనదులు, ప్రవాహాలు ఈ ఉపనదులలో చేరతాయి. కన్నడలో తుంగ పాన గంగా స్నాన" అనే ప్రసిద్ధ సామెత ఉంది, అంటే "రుచికరంగా, తీపిగా ఉండే తుంగ నీటిని త్రాగండి, పవిత్రమైన గంగా నదిలో స్నానం చేయండి" అని అర్థం. తుంగభద్ర నది తూర్పుకు ప్రవహిస్తుంది, తెలంగాణలో కృష్ణానదిలో కలుస్తుంది. ఇక్కడ నుండి కృష్ణ తూర్పుకు కొనసాగి బంగాళాఖాతంలో కలుస్తింది. తుంగభద్ర, కృష్ణ మధ్య తుంగభద్ర నదికి ఉత్తరాన ఉన్న భూభాగాన్ని రాయచూర్ దోబ్ అని పిలుస్తారు.

# రమణమహర్షి విశిష్టత



మంత్రాలయం మార్చి14 పల్లె వెలుగు (ప్రతినిధి) శ్రీ భూమినాథేశ్వరుని ఆలయానికి ఈశాన్యంలో గల ఒక యింటిలో శ్రీసుందర మయ్యరను అతని భార్య అలగమ్మ ఉదయం నుండి పురిటి నొప్పులతో బాధపడుచుండెను. ఆరోజు హిందువులకు పర్వదినమైన ఆర్ద్రా దర్శనోత్సవం, ఆమెకు సహాయంగా సుందర ముయ్యరు తల్లీ, పొరుగింటిలో ఉన్న లక్ష్మీ అమ్మాళను ఒక గుడ్డి అవ్వ, ఇంకొంత మంది స్త్రీలు ఉన్నారు. అది 1879 డిసెంబరు, 29వ తేది, అర్ధరాత్రి దాటింది. ఇంగ్లీషు కాలెండరు ప్రకారం 30వ తేది వచ్చింది. ఒంటి గంట సమయం, పునర్వసు నక్షత్రంతో కూడి చంద్రుడు ప్రకాశిస్తున్న వేళ, ఆలయం నుండి ఊరేగింపుగా బయలుదేరిన భూమి నాథేశ్వరుడు గ్రామంలో తీరిగి, ఆలయానికి చేరబోతూ ఒక క్షణ కాలం ఆగాడు. సరిగ్గా ఆక్షణంలోనే అలగమ్మకు మగబిడ్డ పుట్టాడు.మనుమడు పుట్టినందుకు సంతోషంతో పొంగిపోవలసిన సుందరమయ్యరు తల్లి ఏడవడం మొదలు పెట్టింది. ఆమె ఎందుకు ఏడుస్తోందో అర్థంకాక ప్రక్కనే వున్న గ్రుడ్డి అవ్వ ఎందుకేడుస్తున్నావమ్మా అని అడిగింది. దానికి బదులుగా ఆమె నాకూతురు లక్ష్మి కాలం చేసింది కదా దాని బిడ్డ రామస్వామి ఇక్కడే పెరుగుతున్నాడు. అలగమ్మ మొదటి కాన్పు ఆడబిడ్డ చనిపోయింది. రెండవ కాన్పు నాగస్వామి. ఇప్పుడైనా ఆడపిల్ల పుడితే రామస్వామికి ఇచ్చి పెళ్ళిచేద్దామని అనుకున్నాడు. కాని సంబంధం నిలుపుకునే అదృష్టం నాకేదీ అని వాపోయింది. ఊరుకోమ్మా మగబిడ్డ! బంగారు బొమ్మలా వెలిగిపోతున్నాడు. మా నాయన అవతారమూర్తిలా ఉన్నాడు, చూసి కూడ ఏడుస్తావా?" అని ఆ గుడ్డి అవ్వ ఆమెనుఓదార్చసాగింది. గుడ్డిదైన ఆలక్ష్మీ అమ్మాళీకి ఆ బాలుని రూపు రేఖలు ఎట్లా కనపడ్డాయి. ఆసమయమున ఏదో గొప్ప తేజస్సు ఉదయించి నందువల్లనే ఆమె బాలుని చూడగలిగింది. ఆ సంఘటనకు తగినట్లుగా అతడే భావికాలంలో భగవాన్ శ్రీరమణమహర్షి అనే కళ్యాణ నామంతో ప్రపంచప్రఖ్యాతి పొందాడు. కలియుగానికి అధికారిక గురువయిన శ్రీకుమారస్వామి అవతారంగా ఆరాధించ బడ్డాడు.

## ఎస్కేయూలో వి సి పని చేసిన రామకృష్ణ పై ఎంక్వయిరీ చేయాలి

**జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయప్ప**



అనంతపురం ఎస్కేయూ (అర్బన్ ) మార్చి 14 పల్లె వెలుగు ఎస్కే యూనివర్సిటీలో ఈజీగా పనిచేసిన రామకృష్ణారెడ్డి పై విజిలెన్స్ కమిటీతో ఎంక్వైరీ చెయ్యాలని %రూాఖీ% జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయప్ప డిమాండ్ చేశారు. నీలం సంజీవరెడ్డి భవన్ ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీని రాజకీయ కాలని కార్యాలయంగా మార్చివేసి రాజకీయ నాయకులు విగ్రహాలను పెట్టారని ఉన్నారు. మూడు సంవత్సరాల కాలంలో యూనివర్సిటీలో కోట్ల రూపాయల దోపిడీ జరిగిందని ఆరోపించారు.

# జూన్‌లోపు జిటియస్ ప్లాంట్ పూర్తి చేయాలి

## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్రబాబు ఆదేశం

కర్నూలు పల్లె వెలుగు .. జోహరాపురం డంపు యార్డులో నిర్మిస్తున్న చెత్త రవాణా వ్యవస్థ (జిటియస్) ప్లాంట్‌ను వచ్చే జూన్ ఆఖరికి పూర్తిచేయాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం జోహరాపురం డంప్ యార్డులో జిటియస్ నిర్మాణ పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరంలో ప్రతిరోజు నివాస గృహాలు, వాణిజ్య దుకాణాల నుండి వాహనాల ద్వారా టన్నుల కొద్దీ వ్యర్థాలను సేకరించి, సుమారు 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న గార్గేయపురం డంప్‌యార్డుకు తరలించడం జరుగుతుందన్నారు. అంతటి దూరం కారణంగా వాహనాలకు ఇంధనం, సిబ్బంది సమయం వృథా అవుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకుని గార్గేయపురం డంప్‌యార్డులో జిటియస్ ప్లాంట్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇది పూర్తైతే నగరపాలక చెత్త సేకరణ వాహనాలు జిటియస్ ప్లాంట్‌లో డంప్ చేస్తాయన్నారు. అక్కడి నుండి ప్రత్యేక భారీ చెత్త కుదించు (కంప్రెస్) వాహనాలు గార్గేయపురం డంప్ యార్డుకు చెత్తను తీసుకెళ్తాయని, ఫలితంగా 60 కి పైగా వాహనాల ఇంధన ఖర్చు మిగిలి ప్రజాధనం ఆదా అవుతుందన్నారు. దాదాపు 300 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో, మొత్తం రూ.5 కోట్ల వ్యయంతో ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుందని, వచ్చే జూన్ ఆఖరికి పనులు పూర్తి అవుతాయన్నారు. కాగా అంతకన్నా ముందు కొత్త బస్టాండ్, బళ్ళారి చౌరస్తా, ఏ.క్యాంపు, బిర్లా కాంపౌండ్ ప్రాంతాల్లో



పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కే.విశ్వేశ్వర్ రెడ్డి, డి.ఈఈ గంగాధర్, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తనిఖీదారులు మల్లికార్జున, ఆంజనేయులు గౌడ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యాన్ని హోలీ జరుపుకోవాలి జరుపుకోవాలని : అనంత జిల్లా ఎస్పీ జగదీష్




అనంతపురం అర్బన్ మార్చి 14 పల్లె వెలుగు మత సమావేశాన్ని పాటిస్తూ సంతోషకర వాతావరణంలో హోలీ పండగ జరుపుకోవాలని అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ గురువారం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎదుటివారి మనో భావాలు దెబ్బతినే ల వేవహరించడం ఇబ్బందులు కల్గించడం వంటివి చేయరాదని ద న్నారు. కీలక, ప్రదేశాలకూలనీలు, రహదారులపై సీసీ కెమెరా లో వస్ బాగుండడం తో పాటు డ్రోన్ ల తో నిఘా పెట్టమన్నారు. రెచ్చగొట్టే మాటలు, కుట్రలు చేస్తే చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు.

# మునిసిపల్ కార్మికులు ఏ. ఐ. టీ. యు. సి. లోకి చేరిక



కర్నూలు పల్లె వెలుగు... కర్నూలు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్దపాడు గ్రామంలోని 15.వ. డివిజన్ కార్మికులు శుక్రవారం, నిముషములకు స్థానిక ఏ. ఐ. టీ. యు. సి. కార్యాలయం లో 15 మంది కార్మికులు ఏ. పి. మునిసిపల్ వర్కర్స్ యూనియన్ ఏ. ఐ. టీ. యు. సి. జిల్లా కార్యదర్శి పులగం మద్దిలేటి, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు మాణిక్యం, కుమార్, ఏ. ఐ. టీ. యు. సి. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మునెప్ప, నగర కార్యదర్శి జి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏ. ఐ. టీ. యు. సి. లోకి చేరడం జరిగినది. ఈ సందర్భంగా కార్మికులు వాసుదేవరావు, అనిల్, రాజు, పరుశరాముడు మాట్లాడుతూ కర్నూలు మునిసిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ఏ. ఐ. టీ. యు. సి. చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులము అయినామని, రాష్ట్రప్రభుత్వం మునిసిపల్ కార్మికుల సమస్యలపై అనుసరిస్తున్న విధానాలపై నిరంతరం పోరాటాలు చేపటతన్నాలు అవుట్సోర్సింగ్ కార్మికులకు కనీసవే తనం 36 వేలు ఇవ్వాలని, ఉద్యోగభద్రత, కల్పించాలని, కార్మికుల పై పని భారాన్ని తగ్గించాలని, అనేక పోరాటాలు చేస్తున్నదని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ. ఐ. టీ. యు. సి. నగర అధ్యక్షులు బి. వెంకటేష్, నగర ఉప ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, ఆటో సంఘం నాయకులు ఈశ్వర్, కృష్ణారెడ్డి, భవననిర్మాణ సంఘం నాయకులు నల్లన్న,కృష్ణ, బతకన్నలు పాల్గొన్నారు.

## పౌర్ణమి పురస్కరించుకొని శ్రీ అవధూత సమర్థ సద్గురు కాశిరెడ్డి నాయన ఆశ్రమం



రాజుపాలెం మండలం పల్లె వెలుగు మార్చి 14 శ్రీ అవధూత సమర్థ సద్గురు కాశిరెడ్డి నాయన ఆశ్రమం నందు పౌర్ణమి శుభ సందర్భముగా భక్తజనులకు అన్నదాన కార్యక్రమం భజన కార్యక్రమంలో భక్తజనులతో జరిపించడం జరిగినది పల్లెలు గ్రామాల నుండి శ్రీ కాశిరెడ్డి నాయన దర్శనం చేసుకొని అన్నప్రసాదములు స్వీకరించడం జరిగినది గోపల్లె గ్రామ ప్రజలు ఇతర పల్లెల నుండి వచ్చిన ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజ కార్యక్రమాలు జరిపారు అలాగే ఆశ్రమం పెద్దలు ఎర్రబండి రామ సుబ్బారెడ్డి గారు ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిపించారు గోపల్లె గ్రామ ప్రజల ఆధ్వర్యంలో

# సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి...



**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ . జిల్లా ఎస్పీ ఆదేశాలతో " నేను సైబర్ స్మార్ట్ కార్యక్రమం" పై ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు.**

కర్నూలు పల్లె వెలుగు....జిల్లా ఎస్పీ నూతనంగా శ్రీకారం చుట్టిన " నేను సైబర్ స్మార్ట్ " కార్యక్రమం పై 485 వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలలో పోలీసు అధికారులు జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యా సంస్థలు, పాఠశాలలు, కళాశాలలో, పట్టణాలు, గ్రామాలలో అవగాహన కల్పిస్తున్నారని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ శుక్ర వారం తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకూడదని కరపత్రాలు, లఘు చిత్రాలతో వివిధ కళాశాలలు, పాఠశాలలు , పట్టణాలు, గ్రామాలలో ప్రజలకు, విద్యార్థులకు పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. డిజిటల్ అరెస్ట్, జాబ్ ఫ్రాడ్స్ , కెవైసి మరియు ఓటిపి మోసాలు, పెట్టుబడి మోసాలు , కోరియర్ ఫ్రాడ్స్, ఆధార్ కార్డు, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు బ్లాక్ అయిందని, లింకు పస్తుంది క్లిక్ చేయాలని, ఇన్వెస్ట్ మెంట్ ఫ్రాడ్స్ , తెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దని , తెలియని లింకుల పై క్లిక్ చేయరాదని తెలియజేస్తున్నారు.కర్నూలు , ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ ల పరిధులలోని జిల్లా వ్యాప్తంగా ఉన్న 38 పోలీస్ స్టేషన్ పరిధులలో ఇప్పటివరకు 485 " నేను సైబర్ స్మార్ట్ " అవగాహన కార్యక్రమాలు



నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమాలలో 48,600 మంది కి సైబర్ నేరాల బారిన పడకూడదని అవగాహన కల్పించారు.సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే గంటలోపే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేస్తే తప్పక న్యాయం జరుగుతుందన్నారు. సైబర్ క్రైమ్ పోర్టల్ %ఎఎఎలీ.ఔఱఎవ.స్త్రశీఙ.ఱఅ% లో బాధితుల వివరాలు నమోదు చేయాలన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ పోలీసు అధికారులను సంప్రదించి సైబర్ నేరం జరిగిన వివరాలను తెలియజేయాలని అవగాహన కల్పిస్తున్నారు.

## సర్వేజనా ఆస్పత్రిని చేయూతనివ్వాలలి. రిజర్వేషన్ పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు పోతుల నాగరాజు



అనంతపురంలోని సర్వేజనా ఆస్పత్రిని ఆదుకోవాలని పోతుల నాగరాజు ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం అనంతపురంలో మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి కేవలం 750 పడకలకు అప్గ్రేడ్ చేసిన నిధులు లేవని, సిబ్బంది కూడ లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## పాడి పరిశ్రమ అభివృద్ధికి చర్యలు




చిత్తూరు జిల్లా బ్యూరో కుప్పం పల్లె వెలుగు (మార్చి 14) : చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలోని పాడి పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు చేపట్టారని కడ పీడి వికాస్ మర్మత్ పేర్కొన్నారు. కుప్పం మండలంలోని దాసేగా నూరులో పశు సంవర్ధక శాఖ ద్వారా రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో ఆవులకు ఉచిత కృత్రిమ గర్భధారణ సీరం ఇంజక్షన్ల కార్యక్రమాన్ని నిర్వహించారు. రూ.1300 విలువచేసే లింగ నిర్ధారిత కృత్రిమ గర్భధారణ సీరం ఇంజక్షన్లను పాడి ఆవులకు ప్రభుత్వం తరఫున ఉచితంగా వేస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు.

# హలో మాల చలో తిరుపతి.

బేతంచెర్ల మార్చి 14 పల్లె వెలుగు. ఈనెల23వ తేదీన ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా, తిరుపతిలో జరగబోయే, రాయలసీమ మాలల సింహగర్జనను జయప్రదం చేయాలని స్థానిక బేతంచెర్ల పట్టణం లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ దస్తగిరి, రాయలసీమ అధ్యక్షులు బొల్లి మదిలేటి, పబ్బతి రామసుబ్బయ్య పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు సంబంధించి కరపత్రములను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు రాజ్యాంగ వ్యతిరేకంగా, భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 341 ని విరుద్ధమని ఆరోపించారు. కేంద్రంలో ఉన్న మనువాద బిజెపి పార్టీ,దళితులను విడదీయాలన్న కుట్రలో భాగమని అంతం అని వారు ఆరోపించారు. రిజర్వేషన్ అంటరాని తనాన్ని ఆధారంగా ఇచ్చారు కానీ, ఆర్థికపరంగా కాదని వారన్నారు.కావునమాలో మాల ఛలో తిరుపతి



కార్యక్రమం నకు అధిక సంఖ్యలో మాల మహానాడు నాయకులు,కార్యకర్తలు మరియు మహిళా సంఘాలు,మాల ఉద్యోగ సంఘాలు కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ మునిస్వామి,ఎద్దుల సుధాకర్, వెంకటేష్,గల్లా రవికుమార్,బెల్లం తిరుమల రామనాథం,శివుడు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్ లో నేటి నుండి ఒంటిపూట బడులు..

**గడివేముల పల్లె వెలుగు** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎండల తీవ్రత నేపథ్యంలో రాష్ట్రంలో సర్కార్ బడులను ఒంటిపూట నడపాలని విద్యశాఖ నిర్ణయం తీసుకుంది, విద్యా సంవత్సరం ముగిసే వరకు ఒక్క పూట బడులు కొనసాగనున్నట్లు విద్యా శాఖ తెలిపింది. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు స్కూల్స్ పని చేయనున్నా యి. ఇక, 10వ తరగతి పరీక్ష కేంద్రాల్లో ఒంటి గంట నుంచి సాయంత్రం 5 వరకు క్లాసులు జరగనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. అయితే, ఏపీ రాష్ట్రంలో క్రమంగా ఎండ లు మండిపోతున్నాయి. రాబోయే రోజుల్లో ఎండల తీవ్రత మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉండటం తో. ఈ పరిస్థితులను దృష్టి లో పెట్టుకుని విద్యాశాఖ ఒంటి పూట బడులు నిర్వహించడానికి అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. 2025 మార్చి 15వ తేదీ నుంచి ఈ ఒక్క పూట బడులు కొనసాగనున్నట్లు తెలిపారు. ఉదయం 12:30 మధ్యాహ్న భోజనం నిర్వ హించనున్నారు. ఇక, లాస్ట్ వర్కింగ్ డే ఏప్రిల్ 23వ తేదీ వరకూ ఒంటి పూట బడులు కొనసాగనున్నాయి ఈ విషయము జిల్లా విద్యాశాఖ అధికారి సి జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు,మండల విద్యాశాఖ కె.మేరీ సునీత పత్రిక ప్రకటన ద్వారా విడుదల చేశారు.



## రజకుల అభివృద్ధి కి కృషి

### -ఏపీ రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి




**నంద్యాల ప్రతినిధి. మార్చి 14 .పల్లె వెలుగు** నంద్యాల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో నంద్యాల జిల్లా రజక ఐక్యవేదిక ఆధ్వర్యంలో పలు రజక సంఘాల నాయకులు కలిసికట్టుగా రజకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.రెండు వేల మంది రజకులతో సంజీవనగర్ నుంచి రామకృష్ణ డిగ్రీ కళాశాల ఆడిటోరియం వరకు భారీ ర్యాలీ నీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రజక మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు బీసీ కార్పొరేషన్ ద్వారా కుట్టుమిషన్లను ఏర్పాటున్చేసి శిక్షణ ఇచ్చి వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.గత ప్రభుత్వం దోబిగాట్లకు ఐదు లక్షల మాత్రమే ఇచ్చేదని కానీ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో పది లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు.నంద్యాలలో మాడ్రన్ దోబిగాట్ల ను ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. మున్సిపాలిటీల లోని షాపింగ్ కాంప్లెక్స్ లలో దోబిల కోసం స్టీమ్ ఐరన్ చేసుకునేందుకు ప్రస్తుతం 150 యూనిట్లు మాత్రమే ఉచితంగా ఇచ్చేవారని కానీ కూటమి ప్రభుత్వంలో 250యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తును ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు.రజకుల అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని కూటమి ప్రభుత్వం లో రజకవృత్తిదారుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. రజకులు ఐక్యమత్యంగా ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. రజక కుటుంబాలకు దోబి ఘాట్లు ఏర్పాటు చేసేందుకు అధికారులతో చర్చిస్తున్నారు.



రజకులకు రక్షణ చట్టం అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని పోతామన్నారు. నంద్యాల జిల్లా రజక ఐక్యవేదిక అధ్యక్షులుగా సురేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ రజకుల అభివృద్ధికి కృషి చేస్తానని, రజకుల వృత్తిదారుల సమస్యలను పరిష్కారానికి ఐకమత్యంగా ఉండి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శ్రీరాములు ,నందవరం శ్రీనివాసులు, వెల్ఫేర్ కమిటీ మెంబర్స్ నాగరాజు , ట్రెజరర్ లు రామకృష్ణ ,సిమెంట్ మద్దిలేటి , సీడ్స్ మద్దిలేటి పాల్గొన్నారు.

## కబ్జాకు గురైన స్మశాన వాటికను కాపాడండి: ఇమ్రాన్ అలీ ఖాన్

**బ్రహ్మసముద్రం (అనంతపురం జిల్లా ) పల్లె వెలుగు** అనంతపురం జిల్లా కనేకల్ మండలం బ్రహ్మసముద్ర లోని ముస్లిం స్మశాన వాటికలో 2.26 ఎకరాల స్థలం కబ్జాకు గురైందని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి ఇమ్రాన్ అలీ ఖాన్ కళ్యాణ్ దుర్గం లో అన్నారు. దీనిపై రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి కి మరియు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇందుకు కారుకులైన ప్రభుత్వ అధికారులు,రాజకీయ నాయకుల పై న్యాయపరమైన వారు చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చినట్లు వివరించారు.



## పామిడి లో హెూలీ పండుగ

**పామిడి అనంతపురం జిల్లా మార్చి 14 పల్లె వెలుగు** పామిడి పట్టణంలో కేరింతల కొడుతూ ముందు ఉత్సవాలతో హెూలీ పండుగను జరుపుకుంటున్నారు.భావరస క్షత్రియ సమాజ్ రెండు వర్గాలవారు వారు ప్రత్యేకంగా రంగు నీటిని ఎద్దుల బండలో యువతకు అందించారు. రంగు చల్లుకుంటూ, భజంత్రి మధ్య పురవీధుల్లో ఊరేగింపుగా వెళ్లారు. రంజాన్ మాసము శుక్రవారం, హెూలీ పండుగ కేసరి రావడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తును పోలీసులు ఏర్పాటు చేశారు.



## ఘనంగా నీలకంఠాపురం దేవస్థానములలో కదిరి పౌర్ణమి వేడుకలు



**మడకశిర/అమరాపురం పల్లె వెలుగు మార్చి 14**:నీలకంఠాపురం దేవస్థానము లలో కదిరి పౌర్ణమి సందర్భంగా ఉదయం 8 గంటలకు నిత్య పూజ మరియు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారికి పంచామృతాభిషేకం మరియు అలంకార తిరుమంజనం మరియు పౌర్ణమి సందర్భంగా శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయంలో సత్యనారాయణ వ్రతం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అర్చకులు. అలాగే నీలకంఠాపురం కాలనీ నుండి శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి ఉత్సవ మూర్తి ని గ్రామస్తులు మేళతాళాలతో ఊరేగింపుగా నీలకంఠాపురం దేవాలయం చేరుకొని అక్కడ ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఉత్సవ మూర్తి తో పాటు ఆలయ మాడవీధుల్లో ప్రకారోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం అర్చకులు మహామంగళహారతి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ రఘువీరా దంపతులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఒంటిపూట బడులు

**అమరాపురం పల్లె వెలుగు మార్చి 14:** విద్యార్థులకు ఎండ తీవ్రత నుండి కాపాడేందుకే ఒంటి పూట బడులు కాలం రానే వచ్చింది. నేటి నుండి విద్యార్థులకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యార్థులకు పాఠశాల చదువు కొనసాగింపు జరుగుతుందని సమాచారం. విద్యార్థులు ఎప్పటికప్పుడు మంచినీళ్లు అందుబాటులో పెట్టుకొని, చెట్టు కింద గాని నీడల్లో సేద తీరాలని, అనవసరంగా ఎండల్లో తిరిగి అనర్థాలకు దారి తీయకుండా జాగ్రత్త పడాలని ఆయన తెలియజేశారు.

## అదిగదిగో సంగమేశ్వరం





**కొత్తపల్లి:(.పల్లె వెలుగు )** శ్రీశైలం జలాశయంలో నీటిమట్టం క్రమేపీ తగ్గుముఖం పడుతూ 885 అడుగుల నుంచి 844 అడుగులకు చేరుకుంది. దీంతో శుక్రవారం మండలంలోని సప్తనదీ సంగమ ప్రాంతంలోని కృష్ణాజాలల జాలాధివాసం నుంచి ప్రాచీన సంగమేశ్వరాలయం బయల్పడబోతుంది. దీంతో భక్తులు అదిగదిగో సంగమేశ్వరాలయం చూద్దాం రా రండీ అంటూ సంగమేశ్వరం వస్తున్నారు. దూరం నుంచే కృష్ణాజలాలనుంచి బయటపడుతున్న ప్రాచీన సంగమేశ్వరాలయాన్ని చూసి భక్తితో స్మరించుకొంటూ కృష్ణాజలాలో పుణ్యస్నాణాలు ఆచరిస్తున్నారు. అదేవిధంగా కృష్ణానది ఎగువన ఉన్న ఉమామహేశ్వరాలయంలో శివలింగానికి, లలితాదేవి అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు, మంగళహారతులు వంటి విశేషపూజా కార్యక్రమాలు నిర్వహించుకున్నారు

## నెరవాటి మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ప్రారంభం





**నంద్యాల ప్రతినిధి. మార్చి 14 . పల్లె వెలుగు :**నెరవాటి మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లా కావడంతో మెట్రో నగరాలకు పరిమితమైన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు నంద్యాలలో ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయం అన్నారు.నంద్యాల పట్టణంలో ప్రజలు వైద్య పరంగా కొన్ని సేవలు అందుబాటులో లేకపోవడంతో హైదరాబాద్ ,చెన్నై,బెంగళూరు ప్రాంతాల్లో వైద్య చికిత్సలు చేయించుకునేవారు.అత్యాధునిక వైద్య సదుపాయాలు కల్పించడంలో నంద్యాల వైద్యులు ముందుకు వస్తున్నారు.కార్పొరేట్ వైద్యాన్ని నంద్యాల ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నారన్నారు.డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్,డాక్టర్ నెరవాటి అరుణ కుమారి లు మాట్లాడుతూ ఈ ఆసుపత్రిలో చెవి,ముక్కు,గొంతు,ప్రసూతి వైద్య సేవలతో పేస్టు ఆర్థోపెడిక్ సేవలను అందుబాటులో ఉన్నాయన్నారు.చెవి,ముక్కు,గొంతు,ప్రసూతి వైద్య సేవలు ,టెస్ట్ ట్యూబ్ బేబి సెంటర్లు ఉండేవని ఇప్పుడు ఆర్థోపెడిక్ వైద్యసేవలు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు.డాక్టర్లు సుమన్,ఫతిమాలు వైద్య సేవలు అందిస్తారని అన్నారు.ఆక్సిడెంట్ కేసులు,జాయింట్ రీ ప్లేస్ మెంట్ సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.డాక్టర్లు సుమన్,ఫతిమాలు వైద్య సేవలు అందిస్తారని అన్నారు.ఆక్సిడెంట్ కేసులు,జాయింట్ రీ ప్లేస్ మెంట్ సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.డాక్టర్ అరుణ కుమారి మాట్లాడుతూ సాదారణ కాన్పులు,డెలివరీ సమయంలో మహిళలు ఇబ్బందులు పడకుండా కాస్మోటిక్ గైనకాలజీ వింగ్ ను ఏర్పాటుచేశామన్నారు.డెలివరీ సమయంలో కుట్లు పడడం,గర్భసంచి జారిపోవడం,యోని లూజు కావడం,కొందరికి మూత్రం పడిపోవడం జరుగుతుందని అన్నారు.ఈ సమస్యలకు ఆపరేషన్ లేకుండా వైద్య సేవలు( కాస్మొటిక్ గైనకాలజి ట్రీట్మెంట్)అందుబాటులోకి తీసుకొచ్చాం అన్నారు.గర్భసంచి సమస్యలకు పొట్టమీద కుట్లులేకుండా లాప్రోసిక్ సర్జరీ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు.సంతానం లేనివారు ఎందరో మా ఆసుపత్రిలో వైద్య సేవలు తీసుకున్నారని అన్నారు.ప్రముఖ వ్యాపారవేత్త,ఆర్యవైశ్య ప్రముఖులు నెరవాటి సత్యనారాయణ మాట్లాడుతూ నంద్యాల ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే ఆశయం ఉండేదన్నారు.మెట్రో నగరాల్లో వైద్య సేవలు ఖర్చుతో కూడుకున్నవి అన్నారు.హైదరాబాద్ కు ధీటుగా నంద్యాలలో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి నిర్మించాలనే నా చిరకాల కోరికను కొడుకు,కోడలు తీర్చడం సంతోషంగా ఉందన్నారు.కృషి,పట్టుదలతో ప్రజలకు మంచి వైద్య సేవలు చేసి మంచిపేరు తెచ్చుకున్నారని ఒక తండ్రిగా,మామగా ఇంతకన్నా నాకు ఏమి కావాలన్నారు.హైదారాబాద్ ఆసుపత్రులకు దీటుగా వైద్యసేవలు అందిస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ గగన్,ప్రముఖ వ్యాపారవేత్త నెరవాటి రవి కుమార్ పాల్గొన్నారు.



## పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం. ఎంఈఓ చిన్న మద్దిలేటి



**జూపాడుబంగ్లా మార్చి 14 పల్లె వెలుగు** ఈనెల 17 నుంచి జరగబోవు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు ఎంఈఓ చిన్న మద్దిలేటి అన్నారు. ఈ సందర్భంగా వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో మొత్తం విద్యార్థులు 430 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాస్తారన్నారు. మండలంలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రంలో 220 మంది విద్యార్థులు, గవర్నమెంట్ స్కూల్ లో 210 విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. ఈనెల 17 వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పరీక్షలు 31వ తేదీ వరకు కొనసాగనున్నాయి. 31 న రంజాన్ సెలవు ఉంటే ఏప్రిల్ ఒకటవ తేదీన చివరి పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్షలకు ప్రభుత్వం సూచించిన మేరకు అవసరమైన కనీస వసతులు కల్పించి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జూపాడుబంగ్లా ఎంఈఓ చిన్న మదిలేటి తెలిపారు.

## గ్రూప్-3 టాపర్లూ పురుషులే..



**హైదరాబాద్, మార్చి 14** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) పోటీ పరీక్షల ఫలితాల్లో పురుషుల హవా కొనసాగుతోంది. గ్రూప్-3 పరీక్ష ఫలితాల్లోనూ వారే టాపర్లుగా నిలిచారు. గతేడాది నవంబరు 17, 18వ తేదీల్లో నిర్వహించిన గ్రూప్-3 ఫలితాలను టీజీపీఎస్సీ శుక్రవారం ప్రకటించింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో మొత్తం 1388 పోస్టుల భర్తీకి సంబంధించి నిర్వహించిన ఈ పరీక్షకు మొత్తం 5,36,400 మంది దరఖాస్తు చేసుకోగా 2,67,921 మంది అన్ని (3) పేపర్లకు హాజరయ్యారు. వీరిలో 18,364 మందిని ఇన్వ్యాలీడ్‌గా ప్రకటించారు. మిగతా 2,49,557 మంది జనరల్ ర్యాంకింగ్ వివరాలను కమిషన్ విడుదల చేసింది. అలాగే టాప్-10 జనరల్ ర్యాంకులు, టాప్-10 మహిళా ర్యాంకులను విడుదల చేశారు.

## మాలల పంతం.. కూటమి ప్రభుత్వం అంతం..

### ప్రాణాలైనా అర్పిస్తాం.. కానీ ఎస్సీ వర్గీకరణను జరగనివ్వం.. హలో మాల.. చలో తిరుపతి కార్యక్రమం ను విజయవంతం చేయండి..

### మాల మహానాడు రాష్ట ప్రధాన కార్యదర్శి బెల్లం రాజకుమార్..

**నంద్యాల మార్చి 14 పల్లె వెలుగు** రాష్ట్రంలోని మాలల పంతం కూటమి ప్రభుత్వం అంతమే ప్రధాన లక్ష్యమని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లం రాజకుమార్ అన్నారు. స్థానిక మాల మహానాడు కార్యాలయంలో ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా బెల్లం రాజకుమార్ మాట్లాడుతూ ఈనెల23వ తేదీన ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా, తిరుపతిలో జరగబోయే, రాయలసీమ మాలల సింహగర్జనను జయప్రదం చేయాలన్నారు. ఎస్సీ వర్గీకరణకు రాజ్యాంగ వ్యతిరేకంగా, భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 341 సి విరుద్ధమని ఆరోపించారు. కేంద్రంలో ఉన్న మనువాద బిజెపి పార్టీ, దళితులను విడదీయాలన్న కుట్రలో భాగమే అంశం అని వారు ఆరోపించారు. రిజర్వేషన్ అంటరాని తనాన్ని ఆధారంగా ఇచ్చారు కానీ, ఆర్థికపరంగా కాదని వారన్నారు. కావున హలో మాల ఛలో తిరుపతి కార్యక్రమం నకు అధిక సంఖ్యలో మాల మహానాడు నాయకులు,కార్యకర్తలు మరియు మహిళా సంఘాలు,మాల ఉద్యోగ సంఘాలు కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.



## 'ట్రేడ్' బకాయిలపై కొనసాగుతున్న కొరడా




**కర్నూలు పల్లె వెలుగు** ..నగరంలో ట్రేడ్ లైసెన్స్‌లను పునరుద్ధరణ చేసుకొని వాణిజ్య దుకాణాలపై నగరపాలక అధికారుల కొరడా కొనసాగుతుంది. శుక్రవారం పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు ఆధ్వర్యంలో సిబ్బంది కొత్త బస్టాండ్ సమీపంలో ట్రేడ్ లైసెన్స్ లేని దుకాణాలను సీజ్ చేశారు. మొండి బకాయి దుకాణాల వద్ద శాంతియుత నిరసన తెలిపారు. పునరుద్ధరణ చేసుకొని దుకాణదారులకు పువ్వులు అందజేసి, వెంటనే పునరుద్దించుకోవలసింగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. వాణిజ దుకాణదారులకు నగరపాలక ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి అని, ఇందులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యాపారస్తులు నగరపాలకకు సహకరించాలని, తమ ట్రేడ్ లైసెన్స్‌ను పునరుద్ధరణ చేసుకొని దుకాణదారులు వెంటనే చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య తనిఖీదారుడు యువరాజు పాల్గొన్నారు.

## హెూలీ సందర్భంగా మసీదు ల వద్ద పోలీస్ బందోబస్తు!

**అనంతపురం (అర్బన్ )మార్చ్ 14 పల్లె వెలుగు** అనంతపురం జిల్లా లో ఎ లాంటి అవంచినియాసంఘటనలు జరగకుండా జిల్లా %ంజూ% ఆదేశాల మేరకు దాదాపు అన్ని మసీదు వద్ద పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది.



## కనుల పండువగా శ్రీలక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం



సిరివెళ్ల(పల్లె వెలుగు ) వేదపండితుల మంత్రోచ్చరణలు భక్తుల గోవింద నామాల మధ్య శిరివెళ్ల మండల కేంద్రంలో వెలసిన శ్రీదేవి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి కళ్యాణం కనుల పండుగ ల జరిగింది. అర్చకులు పవన్ శాస్త్రి గారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగిన స్వామివారి కళ్యాణ మహోత్సవం తిలకించేందుకు వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణంలో నిండిపోయింది. వెంకటాపురం గ్రామానికి చెందిన కొనుగోటి వెంకటరెడ్డి రాజేశ్వరి దంపతులు మరియు శిరివెళ్ళ :-గ్రామానికి చెందిన- శ్రీధర్ దంపతులు ఇరువురు స్వామి వారి కళ్యాణం నిర్వహించారు.అధిక సంఖ్యలో హాజరైన భక్తులతో పాటు దాదిరెడ్డి కుటుంబ సభ్యులు కళ్యాణ మహోత్సవంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. నమో నరసింహ గోవిందాయ నమః అంటూ భక్తులు ఆధ్యాత్మిక వైభవంతో పరవశించిపోయారు.

## లోకహితమే మతం కావాలి.

### డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే .

### ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు.



రుద్రవరం ప్రతినిధి మార్చి 14 పల్లె వెలుగు లోకహితమే మతం కావాలని, లోక హితాన్ని కాంక్షించని ఏ మతం కూడా సమాజానికి ఎటువంటి ఉపయోగం ఉండదని, అందుకే సనాతన ధర్మం ఏ కార్యక్రమం మొదలు పెట్టినా లోకా సమస్తా సుఖినోభవంతు అనే ద్యేయ వాక్యంతో పనిచేస్తుందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, రుద్రవరం మండలం, చిన్నకంబలూరు గ్రామంలోని శ్రీ రామాలయం లో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు ప్రసంగించారు. వాసాపురం వేంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రధానార్చకులు వారణాసి గోపి శర్మ, మహిళలకు ఆచారాలు వ్యవహారాలు గురించి విపులీకరించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు పెనమడి వెంకట కృష్ణా రెడ్డి, హెచ్.వి. రమణారెడ్డి, దుత్తల శివారెడ్డి, గాజులపల్లి శ్రీనివాసులు, పాణ్యం కేశవరెడ్డి, మునగాల పుల్లారెడ్డి, జంగా భాస్కర రెడ్డి, ఎడవల్లి నాగేశ్వరరావు, నాగేశ్, తలారి వెంకట రమణ, చాకలి నాగయ్యతో టీచర్ నరసింహయ్య, అధ్యాపకులు గాయిత్రి, వై. ప్రసాద్, తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ



శ్రీశైలం మార్చి 14 పల్లె వెలుగు )చైత్రమాసంలో పౌర్ణమి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారం రోజున (ఏ రోజుముందుగా వస్తే ఆ రోజు) శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవారికి కుంభోత్సవం జరపడం సంప్రదాయం. ఈ సంవత్సరం ఏప్రిల్ 15న ఈ కుంభోత్సవం నిర్వహించబడుతుంది. అమ్మవారికి సాత్వికబలి నిర్వహించేందుకు ( కొబ్బరికాయలు, గుమ్మడికాయలు, నిమ్మకాయలు, మొదలగునవి సమర్పించడం) ఈ కుంభోత్సవం జరిపించడం ఆనవాయితీ. కుంభోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం. కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది. ఇందులో భాగంగా శుక్రవారం అనగా (14.03.2025) అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు,కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది. తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.



# మోసం చెయ్యడమే జగన్ లక్ష్యం



**- యువతను నట్టేట ముంచిన ఘనత ఆయనదే**

**- యువత, నిరుద్యోగులకు మేలు చేసేది మా ప్రభుత్వం మాత్రమే**

**- ఎంఎల్ఏ కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి**

డోన్, పల్లె వెలుగు మార్చి 14 : ప్రజలను మోసం చెయ్యడంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆరితేరిపోయారని డోన్ శాశన సభ సభ్యులు కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి ఆరోపించారు. ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆయన అయిదేళ్ల పాలనలో యువతను నట్టేట ముంచారని మంది పడ్డారు. యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించాల్సింది పోయి వారికి గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు సులభంగా లభించేలా చేశారని విమర్శించారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు రాకపోగా జగన్ ధన దాహానికి, కమీషన్ల కక్కుర్తి ఉన్న పరిశ్రమలు కూడా పక్క రాష్ట్రానికి తరలి పోయాయని గుర్తు చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు ఉపాధి పథకాలు దూరం చేసి ఆ నిధులు మొత్తం పక్కదారి పట్టించారన్న విషయం అందరికీ తెలుసన్నారు. ఆయన పరిపాలనలో నిరుద్యోగం 24శాతం పెరిగి దేశంలో మన రాష్ట్రం మొదటి స్థానానికి చేరిందన్నారు. ఆయన అధికారంలోకి రావడానికి తప్పుడు హామీలు ఇచ్చి మోసం చేశారని భగ్గుమన్నారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తామని చెప్పి ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని ఆయన తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న 2014-2019లో 16లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ ఇచ్చారని అదే జగన్ అయిదేళ్ల పాలనలో కేవలం 9 లక్షల మందికి మాత్రమే ఇచ్చిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అందులో కూడా రూ.4271కోట్ల మేర ఆయన బకాయి పెట్టి పదవి నుంచి దిగిపోయారని పేర్కొన్నారు. ఆయన అయిదేళ్ల పాలనా కాలంలో 2100 మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారని మండిపడ్డారు. రాష్ట్ర విభజన అయిన 2014 నాటికి రాష్ట్రంలో కేవలం 5వేల ఐటీ ఉద్యోగ అవకాశాలు ఉంటే వాటిని 2019 నాటికి 35 వేలకు పెంచిన ఘనత నాటి ఐటీ మంత్రిగా పని చేసిన నారా లోకేష్ కు దక్కుతుందని కోట్ల అన్నారు. గత 9 నెలల కాలంలో రూ.6.50లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించారని వాటి ఫలితాలు త్వరలోనే ప్రజలకు అందుతాయన్నారు. రాష్ట్ర యువతకు ఇన్ఫోసిస్ ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంఎల్ఏ తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి రాష్ట్రంలో 16వేల ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయడానికి డీఎస్సీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర భవిష్యత్తును మార్చగలిగే శక్తి ఒక్క చంద్రబాబుకు మాత్రమే ఉందని కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు.

## అహోబిలంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన భూమా..



ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 14 పల్లె వెలుగు ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఆళ్లగడ్డ తాలూకా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా విఖ్యాత్ రెడ్డి మాట్లాడుతూ అహోబిలం క్షేత్రంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన గ్రామీణ వైద్యులను, రెడ్ క్రాస్ సొసైటీ సంస్థ ప్రతినిధులను భూమా అభినందించారు. ప్రతి ఏటా ఇక్కడ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి రోగులకు సేవలు అందిస్తున్నారని కొనియాడారు. రథోత్సవం సందర్భంగా ఊరంతా పండగ వాతావరణం నెలకొందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్ బాబుకు, టీడీపీ నాయకులకు, ఈరోజు ప్రజలు అంతా సుఖశాంతులతో జీవించాలని భూమా ఆకాంక్షించారు. వైద్య శిబిరం ఏర్పాటు చేసిన గ్రామీణ వైద్యులకు తమ సహాయ సహకారాలు కోరితే తప్పకుండా అందిస్తామని భూమా విఖ్యాత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పద్ద దస్తగిరి, రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు వెంకటేశ్వర్లు, విజయ కాంత్ రెడ్డి తిరుపాల్ ఈశ్వర్ వీరేష్ గురప్ప శ్రీనివాసులు మద్దిలేటి యోగి, నంద్యాల రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు నాగేశ్వర్ రెడ్డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో చనిపోయిన వ్యక్తి మృతికి మాజీ ఎమ్మెల్యే సంతాపం







పాములపాడు మార్చి 14 పల్లె వెలుగు :-పాములపాడు మండలంలోని, కృష్ణానగర్ గ్రామానికి చెందిన నాయకుడు గ్రంధి.కామేశ్వరరావు విద్యుత్ షాక్ తో మృతి చెందడం పట్ల నందికొట్కూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ సంతాపం తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని కృష్ణ నగర్ గ్రామంలో నిన్న జొన్న పంటను కోసి హార్వెస్టర్ మిషన్ ఇంటికి తీసుకొని వస్తుండగా విద్యుత్ షాక్ తో చనిపోయిన గ్రంధి.కామేశ్వరరావు(45) స్వగృహం నందు మాజీ ఎమ్మెల్యే తొగురు. ఆర్థర్ ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కామేశ్వరరావుకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. గ్రామంలో మంచి వ్యక్తిగా, అందరితో సఖ్యతతో మెలిగారని అన్నారు. కామేశ్వరరావు మృతి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే తొగురు.ఆర్థర్, అలాగే ఏపీ వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఒర్సు. రామసుబ్బయ్య, మాజీ సైనికుడు %లు మండల నాయకులు ముడియాల.వెంకట రమణారెడ్డి, రామలింగారెడ్డి, ఎంపీటీసీ బషీర్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.షేక్షావలి, కాంగ్రెస్ పార్టీ మండలం ఉపాధ్యక్షుడు తిరుపతయ్య, రాజన్న, సుబ్బారెడ్డి, చాంద్ బాషా తదితరులు గ్రంధి.కామేశ్వరరావు మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వెలిబుచ్చారు. గ్రామ నాయకుడు గ్రంధి.వీరయ్యను, కామేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి,మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నియోజవర్గంలో ప్రతి కార్యకర్తకు ఆపద సమయంలో అండగా నిలబడతానని స్పష్టం చేశారు. నిన్న విద్యుత్ షాక్ తో మరణించిన కామేశ్వరరావు సంఘటనపై ఎస్సై- కే.సురేష్ బాబు కేసు నమోదు చేసుకొని, డెడ్ బాడీని రైటర్ ఎం వి.రమణ, కానిస్టేబుల్ రసూల్ లతో కలిసి ఆత్మకూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో పోస్టుమార్టర్ చేయించి, కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది.

## పోలీసు టీచర్ సైన్యం ఉద్యోగాలు మినహా ప్రభుత్వ ఉద్యోగాలు లేవు.

**మోడీ మేకింగ్ ఇన్ ఇండియా 2017 అమలు శూన్యం.**

**వ్యవసాయ అభివృద్ధి, ప్రభుత్వ ఉద్యోగాలు లేకుండా దేశాభివృద్ధి అసాధ్యం.**

**సెల్లు, సినిమాలు పై నియంత్రణ లేకపోతే యువతను తప్పుదోవ పట్టిస్తున్నాయి.**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ రాంభూపాల్.**



పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 14 2025 మార్చి 14వ తేదీ ఉదయం 10 గంటలకు, కడప స్థానిక యు.టి.ఎఫ్ మీటింగ్ హాల్ నందు ఏ.రామ్మోహన్ అధ్యక్షతన "నిరుద్యోగ వ్యతిరేక సదస్సు" జరిగింది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాంభూపాల్ , సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు బి.ఎన్.సుబ్బమ్మ, జిల్లా కమిటీ సభ్యులు కె.శ్రీనివాసులు రెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.చిన్ని, వి.శివకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వై.రాహుల్, రవి సిపిఎం ఒంటిమిట్ట మండల కార్యదర్శి నరసయ్య, సిద్ధవటం మండల కార్యదర్శి సురేష్ బాబు తదితరులు మాట్లాడారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాంభూపాల్ గారు మాట్లాడుతూ... నేడు భారతదేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోలీసు, టీచర్, సైన్యం ఉద్యోగాలు మినహా మిగతా అన్ని ప్రభుత్వ శాఖలలో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్, డైలీ వేజ్ ఉద్యోగాలు మాత్రమే ఇస్తున్నారని, పర్మినెంట్ ఉద్యోగాలు కనుమరుగు చేశారని వారు విమర్శించారు. 2017 నుండి "మేక్ ఇన్ ఇండియా నినాదం" నరేంద్ర మోడీ అమలు చేస్తానని, 2014 ఎన్నికల ముందు దేశవ్యాప్తంగా జరిగిన బహిరంగ సభల్లో దేశ ప్రజలకు నరేంద్ర మోడీ బిజెపి హామీ ఇచ్చారని, ఆ హామీ ఏమైందని వారు ప్రశ్నించారు. 2019 ఎన్నికల మేక్ ఇన్ ఇండియా నినాదం ఇచ్చి మరొకసారి దేశ యువతను మళ్ళీ పెట్టారని ఆచరణలో అది బూటకమని తేలింది అన్నారు. 2024 ఎన్నికల్లో నరేంద్ర మోడీ పూర్వకపు మాటలు నీటి మూటలని తెలుసుకున్న యువత బిజెపికి నరేంద్ర మోడీకి ఉన్న 303 ఎంపీ సీట్ల నుండి 240 సీట్లకు తగ్గించారని వారు తెలియజేశారు. దేశ ప్రజలు యువత వాస్తవ పరిస్థితుల నుండి నిర్ణయాలు తీసుకుంటారు తప్ప భ్రమలు దీర్ఘకాలం ప్రజలను ప్రభావితం చేయలేవని వారు తెలిపారు. వ్యవసాయ అభివృద్ధి జరగకుండా, ప్రభుత్వ ఉద్యోగాలు పెరగకుండా దేశాభివృద్ధి సాధ్యపడదని వారు గుర్తు చేశారు. నేడు సెల్ ఫోన్లు ప్రతిరోజు ప్రతి యువకుడు యువతి 2018 సార్లు టచ్ చేస్తున్నారని ఒక సర్వేలో తేలిందని ఇది యువత మానసిక శక్తిని బలహీన పరుస్తూ ఆందోళన గురి చేస్తోందని మానసిక శాస్త్రవేత్తలు తెలియజేస్తున్న నేటి యువతలో అవగాహన కలిగించడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయి అన్నారు. సినిమాలు అశ్లీల ఇంటర్నెట్ యువతను తప్పుదారి పట్టిస్తున్నాయని సందేశాత్మకమైన సినిమాలు సెన్సార్ బోర్డు విస్మరించిందని ప్రభుత్వాలు పాలకులు కూడా ఇలాంటి విష సంస్కృతిని అడ్డుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని వారు గుర్తు చేశారు. ఈ సదస్సులో సిపిఎం కార్యకర్తలు ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఐద్వా కార్యకర్తలు పాల్గొన్నారు. **జి.చంద్రశేఖర్ సిపిఎం జిల్లా కార్యదర్శి, సిపిఎం జిల్లా కమిటీ.**

## రజక ఐక్యవేదిక ఆధ్వర్యంలో రజకుల సమావేశం.

**సమావేశం కు ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి.**

**భారీగా హాజరైన రజకులు.**

నంద్యాల ప్రతినిధి :-మార్చి 14పల్లె వెలుగు నంద్యాల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో నంద్యాల జిల్లా రజక ఐక్యవేదిక ఆధ్వర్యంలో పలు రజక సంఘాల నాయకులు కలిసికట్టుగా రజకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.రెండు వేల మంది రజకులతో సంజీవనగర్ నుంచి రామకృష్ణ డిగ్రీ కళాశాల ఆడిటోరియం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రజక మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు బీసీ కార్పొరేషన్ ద్వారా కుట్టుమిషన్లను ఏర్పాటున్నేసి శిక్షణ ఇచ్చి వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.గత ప్రభుత్వం దోబీగాట్లకు ఐదు లక్షల మాత్రమే ఇచ్చేదని కానీ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో పది లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు. నంద్యాలలో మోడ్రన్ దోబీగాట్ల ను ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. మున్సిపాలిటీల లోని షాపింగ్ కాంప్లెక్స్ లలో దోబీల కోసం స్టీమ్ ఐరన్ చేసుకునేందుకు ప్రస్తుతం 150 యూనిట్లు మాత్రమే ఉచితంగా ఇచ్చేవారని కానీ కూటమి ప్రభుత్వంలో 250యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తును ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు.రజకుల అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని కూటమి ప్రభుత్వం లో రజకవృత్తిదారుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. రజకులు ఐక్యమత్యంగా ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. రజక కుటుంబాలకు దోబీ ఘాట్లు ఏర్పాటు చేసేందుకు అధికారులతో చర్చిస్తున్నారు. రజకులకు రక్షణ చట్టం అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని పోతామన్నారు. నంద్యాల జిల్లా రజక ఐక్యవేదిక అధ్యక్షులుగా సురేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ, రజకుల అభివృద్ధికి కృషి చేస్తానని, రజకుల వృత్తిదారుల సమస్యలను పరిష్కారానికి ఐకమత్యంగా ఉండి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శ్రీరాములు ,నందవరం శ్రీనివాసులు, వెల్ఫేర్ కమిటీ మెంబర్ నాగరాజు , ట్రెజరర్ లు రామకృష్ణ ,సిమెంట్ మద్దిలేటి , సీడ్స్ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తితిదే ధార్మిక కార్యక్రమాలు

## -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే

రుద్రవరం. మార్చి 14 . పల్లె వెలుగు లోకహితమే మతం కావాలని, లోక హితాన్ని కాంక్షించని ఏ మతం కూడా సమాజానికి ఎటువంటి ఉపయోగం ఉండదని, అందుకే సనాతన ధర్మం ఏ కార్యక్రమం మొదలు పెట్టినా లోకా సమస్తా సుఖినోభవంతు అనే ధ్యేయ వాక్యంతో పనిచేస్తుందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, రుద్రవరం మండలం, చిన్నకంబలూరు గ్రామంలోని శ్రీ రామాలయం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు ప్రసంగించారు. వాసాపురం వేంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రధానార్చకులు వారణాసి గోపి శర్మ, మహిళలకు ఆచారాలు వ్యవహారాలు గురించి విపులీకరించారు.



ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు పెనమడి వెంకట కృష్ణా రెడ్డి, హెచ్.వి. రమణారెడ్డి, దుత్తల శివారెడ్డి, గాజులపల్లి శ్రీనివాసులు, పాణ్యం కేశవరెడ్డి, మునగాల పుల్లారెడ్డి, జంగా భాస్కర రెడ్డి, ఎడవల్లి నాగేశ్వరరావు, నాగేశ్, తలారి వెంకట రమణ, చాకలి నాగయ్యతో టీచర్ నరసింహయ్య, అధ్యాపకులు గాయిత్రి, వై. ప్రసాద్, తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ని సేయిల్ లో విలీనం చేయాలి




## - సిఐటియు డిమాండ్

నంద్యాల ప్రతినిధి. మార్చి 14 .పల్లె వెలుగు ):ప్రైవేటీకరణ చేయబోమని స్పష్టం గా ప్రకటన చేయాలని సేయిల్ లో విలీనం చేసి ప్రభుత్వమే గనులను కేటాయించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో గంజి చౌక్ లో నిరసన తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్ కే మహమ్మద్ గౌస్ లతోపాటు సీటు నాయకులు సుబ్బారావు ఆంజనేయులు రానా నరసింహ లతోపాటు 40 మంది కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, కె మహమ్మద్ గౌస్ లు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ని లక్ష్మీ మిట్టల్ అనే వ్యాపారవేత్తకు కట్ట పెట్టాలని చూస్తుందని, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదం తో 32 మంది యువకుల పోరాటంతో ప్రాణాలు కోల్పోయి ఏర్పాటు చేసుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ పైన గత 11 సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ పైన ఆధారపడి ఉన్న కార్మికుల, ప్రజల జీవితాలతో చెలగాటమడుతూ రోజుకో మాట మారుస్తూ ప్రజలను మభ్యపెడుతుందని,బడ్జెట్లో ఏమాత్రం నిధులు కేటాయించకపోవడం అంత ముందు ప్రకటనలో 9000 కోట్లు కేటాయిస్తున్నామని చెప్పి కన్నీళ్లు తుడుస్తున్నామని చెప్పడం దుర్మార్గమని, అక్కడ పనిచేసే కార్మికుల జీతభత్యాలకు ఏమాత్రం సరిపోవని అన్నారు. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి, మన రాష్ట్రానికి వచ్చిన సందర్భంలో సరైన ప్రకటన చేయకుండా వెళ్లడం సమంజసం కాదని, సహాయ శాఖ మంత్రి శ్రీనివాస వర్మ రాష్ట్రంలో ఉన్న ఏమాత్రం ఉపయోగం లేదని స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయబం అనే ప్రకటన పైన స్పష్టమైన వైఖరి తెలపడం లేదని అన్నారు. ఇప్పటికే తొలగించిన కార్మికులందరినీ విధుల్లోకి తీసుకోవాలని, సొంతగనులను కేటాయించి సేయిల్ లో విలీనం చేసి, విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని, అదేవిధంగా ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం స్టీల్ ప్లాంటును ప్రైవేటుకరించబోమని, అడ్డుకుంటామని చెప్పి నేటి వరకు స్పష్టమైన ప్రకటన చేయకుండా ఆంధ్ర రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతుందని గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో కార్మికులు సుదీర్ఘ పోరాటం నిర్వహిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చలించకపోవడం దుర్మార్గమని వారి పోరాటానికి సిఐటియుగా రాష్ట్రవ్యాప్తంగా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తామని, రాబోయే కాలంలో రాష్ట్ర కార్మిక వర్గాన్ని, ప్రజలను ఐక్యం చేసి మరింత పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# కాలువలను శుభ్రం చేసి, ఫాగింగ్ చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడండి






## - రెండో రోజు సిపిఎం ప్రజా చైతన్య యాత్రలో సమస్యలు వెల్లువ

నంద్యాల . మార్చి 14 .పల్లె వెలుగు:నంద్యాల పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా చైతన్య యాత్ర రెండవ రోజు పాదయాత్రలో గాంధీ చౌక్, నభి నగర్,నివర్తి నగర్, జగజ్జనని నగర్, ఫరూక్ నగర్, గుడిపాడిగడ్డ, బాల్కొండ హాల్, ఉప్పరపేట, ఆత్మకూర్ బస్టాండ్ ప్రాంతాలలోని విధుల్లో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ పాదయాత్ర లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వారి ద్వారా తెలుసుకుంటూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే ప్రధాన ఉద్దేశమని ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి నరసింహ, కే మహమ్మద్ గౌస్, పార్టీ సీనియర్ నాయకులు తోట మద్దులు,వీరితో పాటు పార్టీ నాయకులు రామరాజు, వీరసేన, సిపిఎం కార్యకర్తలు బుజ్జి, శివ, ఆంజనేయులు, రానా, సందీప్,హరి, శ్రీనివాసులు, లతోపాటు మరో 30 మంది పాల్గొనడం జరిగింది.అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి నరసింహులు, సిపిఎం సీనియర్ నాయకులు తోటమద్దులు మాట్లాడుతూ పట్టణంలోని నడిగడ్డ, నబి నగర్ ప్రాంతాలలో కాలువలను సరిగా శుభ్రం చేయడం లేదని రెండు రోజులకు ఒకసారి తీసుకొచ్చిన చెత్తను రోడ్డుపైనే విచ్చలవిడిగా వేయడం వలన పందులు మేకలు, కుక్కలు తింటూ చెల్లాచెదురుగా చేస్తున్నాయని వాటిపైన నిలబడిన దోమలు ఇళ్లలోకి చేరి రోగాలు వచ్చేలాగా ఉన్నాయని రోడ్డుపైనే ట్రాన్స్ఫారం ఉన్న ఎలాంటి కంచె ఏర్పాటు చేయకపోవడం వలన పశువులు మనుషులు భయాందోళనకు గురవుతున్నారని వెంటనే ఇనుపకంచే ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులు పట్టించుకోవడం లేదని, ప్రజా ప్రతినిధులు ఎవరు కన్నెత్తి చూడడం లేదని ఎన్నికల సమయంలో గుర్తు వస్తాము తర్వాత పూర్తిగా మమ్మల్ని మర్చిపోయి మా జీవితాలతో చెలగాటమాడుతున్నారని, దోమలపై దండయాత్ర అంటూనే ఫాగింగ్ ఇంతవరకు ఒక్కసారి కూడా చేయలేదని విన్నవించారని అన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మహిళలందరికీ ఇంట్లో ఎంత మంది ఉంటే అంతమందికి నెలకు 1500 ఇస్తామన్న హామీని,ఉచిత బస్సు ప్రయాణ హామీని నెరవేర్చాలని ఇంట్లో ఎంతమంది చిన్నపిల్లలు ఉంటే వారందరికీ తల్లికి వందనం అమలు చేయాలని, ఒక సంవత్సరం అందర్నీ మభ్యపెట్టే ప్రయత్నం చేశారని అన్నారు. ఎండాకాలం లో ఇంట్లో ఫ్యాన్ వేసుకోవాలంటే కరెంటు చార్జీలు పెరగడం వలన భయాందోళనకు గురవుతున్నామని, గతంలో 200/- వస్తే 500/- రూపాయలు బిల్లు వచ్చేలా పెరగడం వలన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక పోయిందని అన్నారు.ప్రజల్లో తిరుగుబాటు సంవత్సరం కాకముందే మొదలైందని కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఇప్పుడు నెరవేరుస్తాం అప్పుడు నెరవేరుస్తామని కాలం వెళ్లబుచ్చుతుందని, ఇప్పటికైనా కళ్ళు తెరుచుకోకపోతే ప్రజల తిరుగుబాటుతో కూటమి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

# జ్యోతి క్షేత్రం కాపాడుకునే బాధ్యత అందరిదీ

## -విశ్వ హిందూ పరిషత్

నంద్యాల ప్రతినిధి. మార్చి 14 . .పల్లె వెలుగు: ):ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా కుల మత బేధాలు లేకుండా దశాబ్దాల తరబడి ప్రతిరోజు వేల మందికి అన్న ప్రసాద వితరణ చేస్తూ ఆకలి తీరుస్తున్న అవధూత శ్రీ శ్రీ శ్రీ కాశి నాయన జ్యోతి క్షేత్రం యొక్క అనుమతుల విషయంలో గత కొన్ని సంవత్సరాలుగా కాశినాయన భక్తులకు అటవీ శాఖ అధికారులకు మధ్య నెలకొన్న గందరగోళ పరిస్థితి అందరికీ తెలిసినదే.విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బుగ్గన చంద్రమౌళీశ్వర రెడ్డి ఒక ప్రకటనలో మాట్లాడుతూ మార్చి 7వ తారీకున జ్యోతి క్షేత్రం లో ప్రభుత్వ నిధులతో నిర్మాణం చేసిన శౌచాలయాలను అటవీ శాఖ అధికారులు కూల్చివేయడం జరిగినదని, ఈ సందర్భముగా నెలకొన్న ఆందోళనకర పరిస్థితులకు క్షమాపణ కోరుతూ గౌరవ మానవ వనరుల అభివృద్ధి శాఖా మాత్యులు నారా లోకేష్ ఆ నిర్మాణాలను సొంత నిధులతో పునర్నిర్మిస్తామని ట్విట్టర్ ద్వారా పంచుకోవడాన్ని విశ్వ హిందూ పరిషత్ స్వాగతిస్తుందని అన్నారు.13 మార్చి నాడు విశ్వ హిందూ పరిషత్ కేంద్రీయ మార్గ దర్శక మండలి సభ్యులైన పూజ్య శ్రీ శ్రీ శ్రీ విరజానంద స్వామి వారి ఆశీస్సులతో ఢిల్లీకి బయలుదేరిన ప్రతినిధి బృందం కేంద్ర అటవీ శాఖా మాత్యులైన భూపేంద్ర యాదవ్ ని కలసి జ్యోతి క్షేత్రం యొక్క విశిష్టతను వారి ముందుంచగా , వారు సానుకూలంగా స్పందించి 5 హెక్టార్ల భూమిని జ్యోతి




క్షేత్రానికి కేటాయిస్తూ సంబంధిత అధికారులకు ఆదేశాలిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యర్రం విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర మంత్రి వర్యులతో జ్యోతి క్షేత్ర ప్రతినిధి బృందం

కలవడానికి విశేష కృషి చేసినటువంటి భాజపా రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురంధేశ్వరికి జమ్మలమడుగు శాసన సభ్యులు ఆదినారాయణ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.జ్యోతి క్షేత్ర ప్రతినిధి బృందంలో బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ పోలేపల్లి సందీప్ , బద్వేలు తెదేపా ఇంచార్జ్ రితీష్ రెడ్డి , శశి భూషణ్ రెడ్డి , సింగారెడ్డి రామచంద్ర , కడప పార్లమెంట్ కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు , ఉమాకాంత రెడ్డి , మద్దూరు నాగరాజు , బూసిరెడ్డి నాగేశ్వర రెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు.

# మైదుకూరు మండలం కేశలింగయ పల్లె వద్ద ఆగి ఉన్న స్కూటర్ను ఢీకొన్న లారీ..





మైదుకూరు పల్లె వెలుగు పత్రిక ప్రతినిధి మార్చి 14 మైదుకూరు పట్టణంలో నివాసం ఉంటున్న చలమయ్య లక్ష్మీదేవి అక్కడికక్కడే మృతి.. మరొకరికి గాయాలు పొలం పనులు చూసుకొని తిరిగి వస్తుండగా చోటు చేసుకున్న ఘటన.. ద్విచక్ర వాహనంలో ముగ్గురు వస్తుండగా వెనక నుండి ఢీకొన్న లారీ.. రెండు లారీల మధ్య ఇరుక్కున్న ద్విచక్ర వాహనం.. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రాయితీపై వ్యవసాయ యాంత్రికరణ పనిముట్లు...

## వ్యవసాయ పరికరాల కొరకు దరఖాస్తు చేసుకోండి...

## ఏఓ పవన్ కుమార్...



పల్లె వెలుగు వెలుగోడు: వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా రైతులకు ఆధునిక వ్యవసాయ పరికరాల కోసం రైతు సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకుని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వెలుగోడు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు.ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ బ్యాటరీ స్ప్రేయర్లు, ఫుట్ స్ప్రేయర్లు, తైవాన్ స్ప్రేయర్లు, ట్రాక్టర్ దుక్కు, దమ్ము సెట్లు, రోటోవేటర్లు, పవర్ వీడర్లు, పవర్ టిల్లర్లను 50 శాతం సబ్సిడీతో అందించనున్నట్లు చెప్పారు.2024-25 సంవత్సరానికి గాను రైతులకు 50శాతం సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను సరఫరా చేసేందుకు నిధులు మంజూరైనట్లు, జిల్లా నుండి రైతు సేవ కేంద్రాల వరకు వ్యవసాయ పనిముట్లు టార్గెట్ ఇవ్వడమైనదని తెలిపారు. గత ఐదేళ్లుగా వ్యవసాయశాఖ నుంచి సబ్సిడీ ద్వారా పరికరాలు పొందని సన్న, చిన్నకారు రైతులు అర్హులన్నారు.ఏపీ అగ్రోస్ ద్వారా వివిధ కంపెనీల నుండి వ్యవసాయ యంత్రాలు పనిముట్లు రైతులకు సప్లై చేస్తున్నారు, ఆసక్తిగల రైతులు వినియోగించుకోవాలని ఏఓ కోరారు. మరింత సమాచారం కొరకు స్థానిక రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించ వలసిందిగా రైతులను ఏఓ కోరారు.

# ఎంజి బ్రదర్స్ కియా సిరోస్ డీజిల్ అండ్ పెట్రోల్ కార్ ను లంచ్ చేసిన ఆర్డిఓ విశ్వనాథ్..




నంద్యాల ప్రతినిధి :-మార్చి 14 పల్లె వెలుగు నంద్యాల పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణంలో ఎంజి బ్రదర్స్ కియా శిరోస్ డీజిల్ అండ్ పెట్రోల్ కార్లు నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్ లంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో విశ్వనాథ్ మాట్లాడుతూ, ఎంజి బ్రదర్స్ కియా సిరోస్ డీజిల్ అండ్ పెట్రోల్ కారు, సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు కూడా సరికొత్త ఫీచర్స్, మంచి మైలేజ్ తో అందరికీ అందుబాటు ధరల్లో లభించడం విశేషం అని తెలిపారు. అనంతరం ఈ సందర్భంగా సేల్స్ మేనేజర్ రామాంజనేయులు మాట్లాడుతూ, మొట్టమొదటిసారిగా నంద్యాల జిల్లా పరిధిలోని దీబగుంట్ల ఎన్.హెచ్ రోడ్డు పెట్రోల్ బంక్ వెనక ప్రాంతంలో, ఎంజి బ్రదర్స్ కియా సిరోస్ కార్ అతి పెద్ద షోరూం మూడు నెలల వ్యవధి కాలంలోనే అతి త్వరలో గొప్ప ప్రారంభం ప్రారంభం కానుందని, తెలిపారు. ఈ కార్యక్రమంలోసేల్స్ మేనేజర్ రామాంజనేయులు టీం లీడర్ నవీన్ కుమార్ ఎగ్జిక్యూటివ్ సురేంద్ర షో రూమ్ వారి బృందం పాల్గొనడం జరిగింది.



# గ్యాస్ సిలిండర్ పేలి షోరూం కోల్పోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం

నంద్యాల ప్రతినిధి :-మార్చి 14 పల్లె వెలుగు నంద్యాల పార్లమెంటు సభ్యురాలు పార్లమెంటు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ శ్రీమతి డాక్టర్ బైరెడ్డి శబరి ఆదేశాల మేరకు చాపిరేవుల గ్యాస్ సిలిండరు పేలి సర్వం కోల్పోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు నరహరి విశ్వనాథ రెడ్డి పాల్గొనడం జరిగింది.



# అసెంబ్లీలో అవధూత శ్రీ కాశిరెడ్డి నాయన.

**జ్యోతి క్షేత్రంలో కూల్చివేతలపై మంత్రి నారా లోకేష్ స్పందనకు హ్యాట్సాఫ్.**

**అటవీ అధికారులు కూల్చిన చోటే మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో నేటి నుంచి పనులు మొదలు.**

**అసెంబ్లీ వేదికగా దేవాధాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తదితరుల స్పందనకు ప్రశంసలు**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర అటవీశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పందన కరువు.**

నంద్యాల ప్రతినిధి. మార్చి 14 .పల్లె వెలుగు :రాష్ట్ర అత్యున్నత, గౌరవమైన, ప్రజల సమస్యల పరిష్కార వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ. ఈ అసెంబ్లీ వేదిక నుంచి అధికార, ప్రతిపక్ష పార్టీల వాదనలు, సలహాలు, సూచనలు తీసుకొని ప్రభుత్వం ద్వారా ప్రజలకు అవసమైన సేవలు అందిస్తోంది.అయితే కొందరు అటవీ అధికారుల అతి ఉత్సాహం కారణంగా అవధూత శ్రీ కాశిరెడ్డి నాయన అసెంబ్లీ వేదికకు మారిపోయారు.కడప జిల్లా జ్యోతి క్షేత్రంలోని అవధూత శ్రీ కాశిరెడ్డి నాయన ఆశ్రమం, అన్నదాన సత్రం, అనాధల కోసం దాతలు నిర్మించిన షెడ్లు అటవీ అధికారులు కూల్చివేయడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తనయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందించి, కాశీనాయన భక్తులకు ప్రభుత్వం నుంచి క్షమాపణ కోరుతూ, తప్పు చేసిన అటవీ అధికారులపై చర్యలు తీసుకుంటాం, నా సొంత నిధులతో కూల్చివేసిన కాశీనాయనా ఆశ్రమంలోని షెడ్లు అక్కడే పునర్మిస్తా అని మంత్రి నారా లోకేష్ హామీ ఇవ్వడం, గురువారం నుంచే పనులు మొదలు కావడం పట్ల కాశీనాయన భక్తులతో పాటు యావత్ హిందూ సమాజం గర్వించి, సంతోషం వ్యక్తం చేసింది.రాష్ట్ర దేవాధాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ జ్యోతి క్షేత్రంను దేవాధాయ శాఖ పరిధిలోకి తీసుకొని అభివృద్ధి చేస్తాం, రోడ్డు రవాణా శాఖ మంత్రితో మాట్లాడి జ్యోతి క్షేత్రనికి ఆర్ టీ సి బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తాం అన్నారు.అటవీశాఖ అధికారులకు భాధితుడు కాబట్టి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అసెంబ్లీ వేదికగా తన ఆవేదన వ్యక్తం చేశారు. తన నియోజకవర్గంలోని నల్లమల అభయారణ్యం నిషిద్ధ అటవీ ప్రాంతంలో శ్రీశైలం, రుద్రకోటేశ్వర, ఓంకారం, మహానంది, నాగలూటి వీరభద్రాలయం, బైర్లూటి రేంజ్ పరిధిలో తిరుమల దేవుడు, గుండ్ల బ్రంహేశ్వర తదితర అతి పురాతన, చారిత్రక పుణ్య క్షేత్రాలు వెలిచాయని, లక్షల మంది భక్తులు కర్ణాటక, మహా రాష్ట్ర, రాయలసీమ జిల్లాల నుంచి శ్రీశైలంకు వందల కిలోమీటర్ల దూరం కాలినడకన నల్లమల అరణ్యం ద్వారానే మహా శివరాత్రి, ఉగాది, కార్తీక పౌర్ణమికి శ్రీశైలం వస్తున్నారని, కాలినడకన వచ్చే వేలాది భక్తులకు దాతలు మంచి నీరు, ఉచిత అన్నదానం ఏర్పాటుకు అటవీ అధికారులు అడ్డంకులు కల్పించడం వల్ల తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ప్రభుత్వం జ్యోక్యం చేసుకొని న్యాయం చేయాలని, ప్రతి సారి ఓంకారం లోని కాశిరెడ్డి నాయన నిత్య అన్నదానం తొలగిస్తామని అటవీ అధికారులు జేసీబిలతో వెళ్లడం, భక్తులు అడ్డుకోవడం, గొడవలు జరగకుండా తాను అడ్డుకోవడం పరిపాటిగా



మారిందని అసెంబ్లీలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అటవీ అధికారులపై ఘాటుగా ఫిర్యాదు చేశారు.నెల్లూరు జిల్లా సీతారామాపురం మండలం బేడుసుపల్లెలో కాశమ్మ, సుబ్బారెడ్డిల పుణ్య దంపతులకు జన్మించారు.నెల్లూరు, ప్రకాశం, కడప, చిత్తూరు, అనంతపురం, కర్నూలు ఉమ్మడి రాయలసీమ జిల్లలో కాశిరెడ్డి నాయన కలియతిరిగి, రాయలసీమ కరువు కష్టాలు దగ్గరుండి చూసి కడుపుకు అన్నం పెడితే మనిషి మనుగడ ఉంటుందని జాతి బేధం లేకుండా కుల, మత, వర్ణాలకు అతీతంగా తన శిష్య బృందంతో అన్నదానం చేయిస్తున్న అవధూత శ్రీ కాశిరెడ్డి నాయన.

తన శిష్యులు బిక్షాటన చేసి దాతల ద్వారా సేకరించిన ఆ నిధులు, ధన, ధాన్యంతో కాశిరెడ్డి నాయన వేలాది ఆశ్రమాల్లో అనాధలకు, నిరుభాగ్యులకు మేమున్నాం అని భరోసా ఇస్తూ ఆశ్రయం కల్పించి నిత్య అన్నదానం అందిస్తున్నారు. అన్నదానం సత్రాల్లో ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించి మూడు పూటల అన్నం పెట్టడం అవధూత శ్రీ కాశిరెడ్డి నాయన ఆశయం, లక్ష్యం. గురువుగా కాశిరెడ్డినాయన, ఆయన శిష్యుల సేవాగుణం గుర్తించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు మండల వ్యవస్థ ఏర్పాటు సమయం లోనే కడప జిల్లాలో ఒక మండలానికి కాశిరెడ్డి నాయన మండలంగా ఏర్పాటు చేసి ఆయన సేవలకు ఎన్ టీ ఆర్ ఆనాడే గుర్తింపు ఇచ్చారు.మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బద్వేల్ వీరారెడ్డి, బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తదితర ఎంతో మంది ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, ఉన్నతాధికారులు కూడా అవధూత శ్రీ కాశిరెడ్డినాయన శిష్యులే.కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల సమీపంలో అప్పటికే వందల సంవత్సరాలనుండి పూజలు అందుకుంటున్న శ్రీ లక్ష్మి నరసింహస్వామి క్షేత్రం ఉన్న అడవిలో అవధూత శ్రీ కాశిరెడ్డి నాయన జీవసామాధి పొందారు. జ్యోతి క్షేత్రంగా కొన్ని ఏళ్ళుగా స్వామి పూజలు అందుకుంటూ నిత్య అన్నదానం నిరంతరం కొనసాగుతోంది. కాశిరెడ్డి నాయన ఆశయ లక్ష్యం, ఆయన చూపిన ఆదర్శ మార్గంలో కాశీనాయన శిష్యులు రాయలసీమ ఉమ్మడి నాలుగు జిల్లలతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లా లలో కూడా అన్ని పుణ్య క్షేత్రాలలో కూడా నిత్య అన్నదానం కొనసాగిస్తున్నారు. రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లా లలో కొందరు అవధూత శ్రీ కాశిరెడ్డి నాయనను ఇంటి దేవుడుగా భావించి వారి ఇళ్ళలోని పిల్లలకు ఆడ బిడ్డ పుడితే కాశమ్మ, మగ బిడ్డ పుడితే కాశన్న, కాశిరెడ్డి అని పేర్లు పెట్టుకొని వారి పుట్టింటుకలు, వివాహ శుభ కార్యక్రమాలు కూడా కాశీనాయన దేవాలయాల్లో జరుపుకుంటున్నారు.కడప జిల్లా జ్యోతి క్షేత్రంకు సమానంగా శ్రీశైలం నియోజకవర్గం నల్లమల అరణ్యంలోని ఓంకార పుణ్య క్షేత్రంలో కాశిరెడ్డి నాయన ఆశ్రమం నిత్య అన్నదానంలో పోటీ పడుతోంది. అందుకు కారణం బండి ఆత్మకూరు మండల ప్రజల కృషి అనే చెప్పాలి. ప్రతి ఇంటి నుంచి ధనం, ధాన్యంతో పాటు మహిళలు, చిన్నారుల, వృద్ధుల సైతం వందల మంది స్వచ్ఛందంగా కాశీనాయన ఆశ్రమంలో ఉచితంగా సేవలు అందించడం ప్రత్యేకం. కాశిరెడ్డి నాయన నిత్య అన్నదానం మెనులో రాయలసీమ వంటకాలు రాగి, జొన్న సంకటి, మిరియాల రసం, మజ్జిగ చారు, బెల్లంతో తయారు చేసిన శనగ బ్యాల్ల పాశం, మజ్జిగ ఉంటాయి. రెండు, మూడు రకాల స్వీట్లు, విజిటబుల్ బిర్యానీ, తెల్ల అన్నం, పప్పు, రెండు రకాల పచ్చడి, సాంబారు, రసం, మజ్జిగ చారు, మజ్జిగ ఇలా ఫైవ్ స్టార్ హొటల్ మెనూ కాశీనాయనా ఆశ్రమాల్లో నిరుపేదలకు, అబాగ్యులకు అందడం దేవుడు అదృష్టంగా భావిస్తారు. ముందు అన్నపూర్ణదేవి, అవధూత కాశిరెడ్డి నాయన చిత్ర పటాలను దర్శనం చేసుకొని ఎవరి ప్లేట్ వారు తీసుకొని అన్నం తిన్న తర్వాత ప్లేట్ కడిగి అక్కడ ఉంచడం ఈ ఆశ్రమాల్లో సాంప్రదాయం.ఇలాంటి ఉచిత సేవలు అందిస్తున్న కాశిరెడ్డి నాయన ఆశ్రమాలపై అటవీ అధికారులు దృష్టి పెట్టడం భక్తులను ఆందోళన, ఆచ్చర్యానికి గురించేస్తోంది. అటవీ అధికారులు దాడుల కారణంగా నల్లమల అరణ్యంలోని నంద్యాల - గిద్దలూరు ప్రధాన రహదారిలో ఉన్న శ్రీ సర్వ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం వద్ద అన్నదానం చేస్తున్న కాశీనాయనా ఆశ్రమం, చదువుల తల్లి శ్రీ కొలనుభారతీ దేవి ఆలయంలో నిత్య అన్నదానం చేస్తున్న కాశిరెడ్డి నాయన ఆశ్రమాలు అటవీ అధికారులు బలవంతంగా మూయించారు.బండి ఆత్మకూరు మండలం ఓంకార పుణ్య క్షేత్రంలోని కాశీనాయన నిత్య అన్నదానం మూయించడానికి అటవీ అధికారులు అనేక సార్లు ప్రయత్నం చేసినప్పుడు స్థానికులు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని సంప్రదిస్తూ అటవీ అధికారులకు ఎమ్మెల్యే ద్వారా నచ్చజెప్పుతూ ముందుకు సాగుతున్నారు.ప్రభుత్వం, పురావత్తు, దేవాధాయ శాఖలు చేయని, పట్టించుకోని, శిథిలావస్థకు చేరుకున్న పురాతన దేవాలయాలను అవధూత శ్రీ కాశిరెడ్డి నాయన శిష్యులు కలుగొట్ల రామచంద్రారెడ్డి నాయన, శ్రీ రామకృష్ణ విద్యా సంస్థల అధినేత డాక్టర్. జి. రామకృష్ణా రెడ్డి, నంద్యాల కల్పనా సెంటర్ లోని గంగప్ప, రిటైర్డ్ ఇంజనీర్ శివరామకృష్ణయ్య, తదితరుల పర్యవేక్షణలో వారి సొంత డబ్బు, దాతల సహకారంతో బాగుచేశారు. అందులో వేల ఏళ్లుగా శిథిలావస్థలో నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం నల్లమల అరణ్యంలోని శ్రీ కొలనుభారతీ ఆలయం, అందులోనే సప్త శివాలయాలు, శ్రీ జనార్ధనస్వామి ఆలయాలకు సుమారు రెండు కోట్ల రూపాయలు ఖర్చు చేసి పునర్మించి నిత్య పూజలు జరిగేలా చేశారు. అలాగే గడివేముల మండలం శ్రీ దుర్గ భోగేశ్వరస్వామీ ఆలయంలో పంచ బుగ్గల కోనేర్ల పునరుద్ధరణ, అమ్మవారి నూతన ఆలయ నిర్మాణం, ఓంకారంలోని కోనేరు పునరుద్ధరణ, కోటి రూపాయలకు పైగా వెచ్చించి నల్లమల అరణ్యంలోని శ్రీ సర్వ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంకు వారధి నిర్మాణం ఇలా అనేక పురాతన ఆలయాల జీర్నోద్ధరణ పనులు కాశిరెడ్డి నాయన శిష్యులే పూర్తి చేశారు. కాశిరెడ్డి నాయనతో మంచి జరిగిందన్న నమ్మకం, భావంతో పాణ్యం బ్రాహ్మణులు వారి కుటుంబ సభ్యులు కలిసి కాశీనాయన శిష్యులు ఎక్కడ శిథిలావస్థకు చేరుకున్న ఆలయాల, జీర్నోద్ధారణ, పునర్నిర్మాణ ప్రతిష్ట పూజలు, ఉచిత చేయడం విశేషం.నూతనంగా ఏర్పడ్డ నంద్యాల జిల్లా కేంద్రానికి ప్రతి సోమవారం ఫిర్యాదుల కేంద్రాలు జిల్లా కలెక్టరేట్, జిల్లా ఎస్. పి కార్యాలయాలలో జిల్లా నలుమూలల నుంచి వచ్చే ఫిర్యాదు దారులకు మధ్యాహ్నం కాశీనాయనా ఆశ్రమం ఆధ్వర్యంలో ఉచిత అన్నదానం కలెక్టర్, ఎస్పీ ల సలహా మేరకు నేటికీ కొనసాగుతోంది.

# ప్రజలందరికీ రంగుల పండగ హోలీ శుభాకాంక్షలు





## -సమైక్యతకు అద్దం పట్టే హోలీ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలి -ఎన్ఎండి ఫిరోజ్

నంద్యాల అగ్రికల్చర్. మార్చి 14 .పల్లె వెలుగు ):రంగుల పండుగ 'హోలీ' సందర్భంగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నెరవాడ దగ్గర ఉన్న ఆర్ఆర్ పరివార్ డాబా నందు ప్రవీణ్ కుమార్ , సుధీర్ రెడ్డి , సునీల్ రెడ్డి వారి టీం ఏర్పాటు చేసిన హోలీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారుఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ అందరూ ఐకమత్యంగా జరుపుకునే హోలీ పండుగ మన జీవితాల్లో కొత్త రంగులు నింపాలని, ఈ రంగుల పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. వసంత కాలంలో మన ఆరోగ్యం కోసం నిర్వహించుకునే హోలీ పండుగను రసాయనాలు ఉపయోగించి కలుషితం చేయవద్దని ఈ సందర్భంగా ప్రజలందరికీ ఫిరోజ్ విజ్ఞప్తి చేశారు. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాలు జరుపుకునే ఈ పండుగ సమైక్యతకు అద్దం పడుతుందని అభిప్రాయపడ్డారు. అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎన్ఎండి ఫిరోజ్ భరోసా ఇచ్చారు.



ఈ హోలీ పండుగ అందరి కుటుంబాల్లో ఆనందోత్సాహాలు నింపాలని కోరుకుంటూ ప్రజలందరికీ ఫిరోజ్ మరోసారి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువత , తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు , అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జగన్ నాకు చేసిన అన్యాయం గురించి చెప్పాలంటే సమయం సరిపోదు: బాలినేని

జనసేన పార్టీ ఆవిరావే సభలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వైసీపీ అధ్యక్షుడు జగన్ పై ధ్వజమెత్తారు. జగన్... నువ్వు మీ నాన్నను అడ్డంపెట్టుకుని ముఖ్యమంత్రివి అయ్యావు... మా నాయకుడు పవన్ కళ్యాణ్ స్వశక్తితో ఎదిగారు అని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చిన్న చిన్న వాళ్లనే అరెస్ట్ చేస్తున్నారని, స్కాములు చేసి కోట్లు సంపాదించిన వారిని అరెస్ట్ చేయలేదని బాలినేని విచారం వ్యక్తం చేశారు. తాను వైసీపీ నుంచి బయటికి వస్తానా, లేదా అని చాలామంది సందేహించారని వెల్లడించారు. తనను జనసేనలోకి తీసుకువచ్చింది నాగబాబు అని తెలిపారు.




ప్రాణం ఉన్నంతవరకు పవన్ కళ్యాణ్ తోనే ఉంటానని ప్రతిజ్ఞ చేశారు. పిఠాపురం సాక్షిగా తాను అన్నీ నిజాలే చెబుతానని అన్నారు. "నాడు నా మంత్రి పదవిని జగన్ తీసేశారు... అందుకు నేనేమీ బాధపడలేదు. నా ఆస్తులను, నా వియ్యంకుడి ఆస్తులను జగన్ లాగేసుకున్నారు. చేసిన పాపాలు ఎక్కడికీ పోవు అని జగన్ తెలుసుకోవాలి. జగన్ నాకు చేసిన అన్యాయం గురించి చెప్పాలంటే ఈ సమయం సరిపోదు... మరోసారి చెబుతా" అని బాలినేని వివరించారు.

## సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి అటనమాస్ పోస్టర్ విడుదల చేశారు




ప్రొద్దుటూరు పల్లె వెలుగు పత్రిక ప్రతినిధి మార్చి 14 స్థానిక శ్రీకృష్ణ గీత ఆశ్రమం నందు గల శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల స్వతంత్ర ప్రతిపత్తి ని సాధించింది .ఈ సందర్భంగా దాని సంబంధించిన ప్రకటనలో భాగంగా సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు శ్రీ ఒంటెరు శ్రీనివాసులు రెడ్డి గారు అటానమస్ పోస్టర్ను విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరులో అటానమస్ సాధించిన ఏకైక డిగ్రీ కళాశాల మన వెంకటేశ్వర డిగ్రీ కళాశాలని దీని ద్వారా విద్యార్థిని విద్యార్థులు మంచి విద్యాభ్యాసంతో పాటు ఉద్యోగ రక్షణ కూడా పొందేటందుకు మంచి అవకాశం ఉందని విద్యార్థులకు మారుతున్న కాలం కొద్ది వాళ్లకు అవసరమైనటువంటి కోర్సులను తీసుకురావడంలో భాగంగా ఈ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఫ్యాషన్ డిజైనింగ్ కూడా ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అరకట వేముల హరి నారాయణ మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా ఈ కళాశాల విద్యార్థినీ విద్యార్థుల అభివృద్ధి కొరకు చేస్తున్నటువంటి కృషికి ఈరోజు మా కళాశాల అటానమస్ కావడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల విజయంలో తోడున్నటువంటి ఆరోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ గారికి ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ గౌరీ శంకర్, ప్రిన్సిపల్ డాక్టర్ ముస్తఫా ,వైస్ ప్రిన్సిపల్ శారద భవాని మరియు హెచ్ ఓ డి లు విద్యార్థిని విద్యార్థులు ఎన్సిసి ఎన్ఎస్ఎస్ బృందానికి సంబంధించిన యూనిట్ సభ్యులు కూడా పాల్గొని వెంకటేశ్వర డిగ్రీ కళాశాలకు అటానమస్ గుర్తింపు రావడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ప్యాపిలి లో ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్యాపిలి,మార్చి 14 పల్లె వెలుగు స్థానిక మండల కేంద్రమైన ప్యాపిలి బస్టాండ్ ఆవరణలో జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జనసేన పార్టీ మండల అధ్యక్షులు క్రిష్టిపాడు చంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం జనసైనికులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ అధ్యక్షులు ఏపీ డిప్యూటీ సీఎం



పవన్ కల్యాణ్ %ఎ% స్థాపించిన రాజకీయ పార్టీ జనసేన నేటితో 12వ వార్షికోత్సవ సందర్భంగా పార్టీ నాయకులు, అభిమానులు బాణ సంచాలు పేల్చి, కేక్ కట్ చేసి వేడుకలు చేసుకున్నారు. క్రిష్టిపాడు చంద్ర మాట్లాడుతూ పిఠాపురంలో జరగబోయే జనసేన జయకేతనం భారీ బహిరంగ సభలో ఉత్సవం జరుగుతుంది. అక్కడికి విచ్చేస్తున్న నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరికీ కృతజ్ఞతలు తెలియచేశారు. ప్రతి ఒక్కరు కూడా తమ ఇంటికి జాగ్రత్తగా చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జక్కల చెరువు సురేష్, జక్కల శ్రీను, సుధాకర్, రమేష్, వెంకటరమణ,రంగస్వామి, శేఖర్, ప్రసాద్, కళ్యాణ్ జనసైనికులు పాల్గొన్నారు.

## నవోదయం ప్రచార రథాన్ని ప్రారంభించిన జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి మచ్చ సుధీర్ బాబు



కర్నూలు పల్లె వెలుగు...ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాటు సారాయిని సమూలంగా నిర్మూలించే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన నవోదయం 2.0 కు ప్రజలలో అవగాహన కల్పించాలనే సంకల్పంతో నేడు కర్నూలు ఎక్సైజ్ కాంప్లెక్స్ ఆవరణంలో కర్నూలు జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి మచ్చ సుధీర్ బాబు ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ ప్రచార రథం జిల్లాలోని 110 నాటుసార ప్రభావిత గ్రామాలలో సంచరిస్తూ నాటు సారా వల్ల కలిగే దుష్ప్రభావాలను మరియు నాటు సారాయిని మానుకోవాలని సంకల్పించే నేరస్తులకు కల్పించే ప్రత్యామ్నాయ ఉపాధి గురించి తెలియజేస్తూ అవగాహన కల్పిస్తుంది. నేడు కర్నూలు పట్టణంలోని సారా ప్రభావిత ప్రాంతాలైన బంగారు పేట మరియు బుధవారపేటలలో ప్రచార రథం కలియతిరిగింది. ఈ కార్యక్రమంలో %సూజూ% లు రాజశేఖర్ గౌడ్ మరియు రామకృష్ణారెడ్డి మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు చంద్రహాస్ ,రాజేంద్రప్రసాద్ మరియు ఇతర ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## హైద్రాబాద్‌లో ఘనంగా హోలీ సంబరాలు



# 6 నెలలో ఇంటిగ్రేటెడ్ టొమాటో ప్రాసెసింగ్ యూనిట్ అందుబాటులోకి తీసుకొని వచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం

## ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ల ఏర్పాటు ద్వారా ఉపాధి అవకాశాలు కల్పన రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి వర్యులు టీజీ భరత్





కర్నూలు పల్లె వెలుగు...6 నెలలో ఇంటిగ్రేటెడ్ టొమాటో ప్రాసెసింగ్ యూనిట్ అందుబాటులోకి తీసుకొని వచ్చేందుకు అని రకాల చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి వర్యులు టీజీ భరత్ తెలిపారు..శుక్రవారం పత్తికొండ మండలం, దూదేకొండ రెవెన్యూ గ్రామం, కోతిరాళ్ళ గ్రామ పంచాయతీ వద్ద రూ.11 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ టమోటా ప్రాసెసింగ్ యూనిట్ కు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి వర్యులు భూమి పూజ నిర్వహించి శిలాఫలకం ఆవిష్కరించారు...ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టొమాటో ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని కర్నూలు ఎంపీ, పత్తికొండ ఎంఎల్ఏ గారు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి కోరగా వెంటనే అందుకు సంబంధించిన పనులు చేయాలని ముఖ్యమంత్రి వర్యులు గారు ఆదేశించడం జరిగిందన్నారు.... ఆ మేరకు ఈ టొమాటో ప్రాసెసింగ్ యూనిట్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు.. ఈ ప్రాజెక్టు ఏర్పాటు కొరకు నిధులు పుష్కలంగా ఉన్నాయని.. ఈ ప్రాజెక్టు ఏర్పాటు 6 నెలలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి ఏపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈఓ, కాంట్రాక్టర్ లను ఆదేశించారు.. యూనిట్ స్థాపన త్వరగా ఐపోతే ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి వర్యులు గారు విచ్చేసే అవకాశాలు ఉన్నాయన్నారు...ఈ ప్రాజెక్టు స్థాపనకు 11 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందన్నారు... ఈ ప్రాజెక్టు ద్వారా 32 మందికి ప్రత్యక్ష ఉపాధి, 100 మందికి పరోక్ష ఉపాధి కల్పన ఉంటుందన్నారు..టొమాటో కెచప్, టొమాటో పేస్ట్, టొమాటో పికిల్ లాంటి ఉత్పత్తులు తయారు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఏ రకమైన బాటిల్ లో అయినా

కెచప్ ఒకటే రకంగా ఉంటుందని ఇక్కడ టొమాటో పంట పండించే రైతులతో మాట్లాడి ప్రత్యేకమైన జిన్ తో టొమాటో పంట పండిస్తే అదే రకమైన కెచప్ లాగా ఉండడంతో పాటు నాణ్యత కూడా ఉండడంతో సేల్ చేసుకునే దానికి ఎక్కువ అవకాశం ఉంటుందన్నారు.. టొమాటో పంటలు పండించే రైతులకి అటువంటి విషయాల గురించి వారిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు... టొమాటో పల్ప్ చేసినట్లయితే రోజు 10 నుండి 15 మెట్రిక్ టన్నులు చేయవచ్చునన్నారు.. డీహైడ్రేషన్ కి ఐతే రోజు 5 మెట్రిక్ టన్నులు చేయవచ్చునన్నారు.. ఒకవేళ టొమాటో పంట లేని పక్షంలో మామిడి, బనానా, పప్పయ్య, జామ పండ్లను ప్రాసెస్ చేసుకోవచ్చునన్నారు.. జిల్లాలో పత్తికొండ మండలంలో టొమాటో పంట సాగు చాలా ఎక్కువగా ఉంటుందన్నారు.. ఈ యూనిట్ ఏర్పడిన తర్వాత టొమాటో లు రోడ్ల మీద పడేసే పరిస్థితి ఎక్కడ ఉండదన్నారు... ఈ యూనిట్ ద్వారా ఇన్కమ్ ఎక్కువ జెనరేట్ అవ్వే ప్రైవేట్ వారు కూడా చాలా మందికి యూనిట్ లు పెట్టేందుకు ముందుకు వస్తారన్నారు.. అదే విధంగా తుగ్గలి, దేవనకొండ, క్రిష్ణగిరి, ఆదోని, గొనెగండ్ల, ఆస్పరి, ఆలూరు ప్రాంతాల వారికి ఈ యూనిట్ చాలా ఉపయోగపడే అవకాశం ఉంటుందన్నారు... ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు కి సంబంధించి కేంద్ర, రాష్ట్రంలో చాలా మేరకు రాయితీలు ఉన్నాయన్నారు.. ఫుడ్ ప్రాసెసింగ్ అంశం పై రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు సమీక్ష నిర్వహించిన సమయంలో ఈ 5 ఏళ్లలో 30 వేల కోట్ల పెట్టుబడులు పరిశ్రమల నుండి రావాలని ముఖ్యమంత్రి గారు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అందుకు అనుగుణంగా పని చేస్తున్నామన్నారు.. దుబాయి కి వెళ్ళిన సమయంలో ఫుడ్ ప్రాసెసింగ్ కి సంబంధించి చాలా మంది పారిశ్రామిక వేత్తలను కలవడం జరిగిందన్నారు.. వారిని కూడా ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టాలని రిక్వెస్ట్ చేయడం జరిగిందన్నారు.. ఫుడ్ ప్రాసెసింగ్ కి సంబంధించిన వాటిలో ఉపాధి అవకాశాలు కూడా ఎక్కువ స్థాయిలో వచ్చే అవకాశం ఉందన్నారు.. 2014 నుండి 2019 సమయంలో నారా చంద్రబాబు నాయుడు ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు... ఆ ఇండస్ట్రియల్ ప్లాంట్ లో స్టీల్ ప్లాంట్ కూడా వచ్చే నెల 19 వ తేది ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.. వలసలు నివారించి పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ లో చాలా మేరకు పెద్ద ఎత్తున్న పరిశ్రమలు రానున్నాయన్నారు.. విద్యార్థులకు చదువుతో పాటు స్కిల్ కూడా అవసరమన్నారు...భారతదేశంలో ఏ రాష్ట్రం లోనూ ఇవ్వని విధంగా పెన్షన్ మొత్తాన్ని మన రాష్ట్రంలో ఇస్తున్నామన్నారు... వైజాగ్ లో కూడా ఎన్నో దిగ్గజ ఐటి కంపెనీ లు రానున్నాయన్ని మంత్రి పేర్కొన్నారు.కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ పింఛన్ల పంపిణీ నిమిత్తం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పత్తికొండకు వచ్చిన సందర్భంగా మన ప్రాంతానికి టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని కోరామని, ఆ మేరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రూ. 11 కోట్ల రూపాయలతో టమోటా ప్రాసెస్ యూనిట్ కు శంకుస్థాపన జరిగిందన్నారు. ఇదే విధంగా ఓర్వకల్లు మండలంలో కూడా ఉల్లి ప్రాసెసింగ్ యూనిట్ కూడా ఏర్పాటు చేయాలని మంత్రివర్యులు మరియు జిల్లా కలెక్టర్ ని పార్లమెంటు సభ్యులు కోరారు .. ఈ కూటమి ప్రభుత్వంలోనే కర్నూలు నుండి బళ్లారికి హైవే రోడ్డు నిర్మాణం కొరకు కేంద్ర మంత్రి ఖడ్గే గారిని కోరడం జరిగిందన్నారు. సాధ్యమైనంత వరకు ఈ ప్రభుత్వ హయాంలోనే రోడ్డు నిర్మాణం కూడా పూర్తి చేయడం జరుగుతుందని ఎంపీ అన్నారు. కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలోని వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టు ల పై అసెంబ్లీలో చర్చించడం జరిగిందన్నారు.

ఇరిగేషన్ పరంగా ఇన్చార్జి మంత్రి నిమ్మల రామనాయుడు, పారిశ్రామిక పరంగా జిల్లాలో టీజీ భరత్ మంత్రివర్యులు ఉన్నారు కావున ఈ ఐదు సంవత్సరాల్లో ఇరిగేషన్ పరంగా మరియు పారిశ్రామికంగా కర్నూలు అభివృద్ధి చెందుతుందని పార్లమెంట్ సభ్యులు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ టమాటో పండించే రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ఈ టొమాటో ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టు ను 11 కోట్ల రూపాయలతో తీసుకొని రావడం జరిగిందన్నారు... రాష్ట్రంలో టమోటో పంట లక్ష 20 వేల ఎకరాలలో పంట సాగు చేస్తే 7 వేల 900 హెక్టార్ల పంట మన జిల్లాలో సాగు అవుతుందని అందులో కూడా 30 నుండి 40 శాతం పంట సాగు పత్తికొండ లో అవుతుందన్నారు.. రేట్ ఉన్నపుడు మార్కెట్ లో అమ్ముకున్నప్పటికీ, మిగతా రోజులలో వాటిని ప్రాసెసింగ్ చేసి వివిధ రకాల ఫార్మాట్ లకు మార్చి వాటిని మార్కెటింగ్ చేసేందుకు వీలుగా ఈ యూనిట్ ను ఏర్పాటు చేయబోతున్నాం అన్నారు... వీటి ద్వారా రైతులకు ఉపయోగపడుతుందన్నారు.. వీటి ద్వారా ప్రత్యక్షంగా 32 మంది పరోక్షంగా 100 మంది కి ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు... ఏ విధమైన ప్రొడక్ట్ ద్వారా లాభాలు వస్తాయనే అంశం మీద కూడా రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు.. టొమాటో నే కాకుండా వీటితో పాటు బొప్పాయి, అరటి, జామ లాంటి పండ్లను కూడా ప్రాసెసింగ్ చేసుకోవచ్చన్నారు... జిల్లాలో అనేక రకాల యూనిట్ లను తీసుకొని రావాలని కలెక్టర్ మంత్రిని కోరారు..పత్తికొండ శాసనసభ్యులు కే ఈ శ్యాంబాబు మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గంలో రైతులు ఎక్కువగా టమోటా పంటను సాగు చేస్తూ ఉంటారు, ఒక్కొక్కసారి టమోటా కు గిట్టుబాటు ధర కూడా లేకుండా రేటు పూర్తిగా పడిపోవడం చేత రైతు చాలా నష్టపోతున్నారు, ఇది దృష్టిలో పెట్టుకొని మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు పత్తికొండ నియోజకవర్గంలోని దూదేయకొండ రెవెన్యూ గ్రామ పరిధిలో 11 కోట్ల రూపాయలతో ఈ యూనిట్ నిర్మించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అంతేకాకుండా ఈ యూనిట్ను 6 లేక 7 నెలలు పూర్తి చేస్తామని మంత్రి తెలియజేయడం చాలా సంతోషమన్నారు. ఈ టమోటా ప్రాసెసింగ్ యూనిట్ లో టమోటాలు మాత్రమే కాకుండా, వివిధ రకాల పండ్లను కూడా ప్రాసెసింగ్ చేయవచ్చునని అన్నారు, ఈ ప్రాంత రైతులు నాణ్యత కలిగిన టమోటాలను పండించాలన్నారు, ఈ ప్రాంత రైతులకు ఏ పంటను పండిస్తే ఈ యూనిట్ కు పనికి వస్తుందో దాని పైప్రభుత్వం రైతులకు శిక్షణ కూడా శిక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంత రైతులందరూ వ్యవసాయపరంగా బాగుపడాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ను ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో పందికోన కుడి కాలువ ద్వారా దేవనకొండ మండలంలో మంచి పంటలు పండిస్తున్నారు. ఎడమ కాలువ నుండి కూడా నీరు



ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు... ఏపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈఓ డా.గెడ్డం శేఖర్ బాబు మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ లలో ఎక్కువ గ్రాంట్ మొత్తంలో 11 కోట్ల రూపాయలతో ఈ జిల్లాలో టొమాటో ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గ్రాంట్ ఉందన్నారు.. ప్రాజెక్టు కి సంబంధించిన నిర్మాణం కూడా 6 నెలలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు... కార్యక్రమంలో వాల్మీకి సంఘం చైర్మన్ బొజ్జమ్మ, పత్తికొండ ఆర్డీఓ భరత్, జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, తుగ్గలి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు..

# పదవ తరగతి పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి.



దొర్నిపాడు మండలంలో ఈనెల 17 నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షల సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు దొర్నిపాడు మండల విద్యాశాఖాధికారి మనోహర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ దొర్నిపాడు మండలంలోని భాగ్యనగరం, దొర్నిపాడు, అమ్మిరెడ్డి నగరం కస్తూర్బా పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులందరికీ దొర్నిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు . మొత్తం 181 మంది విద్యార్థిని,విద్యార్థులు పరీక్షలు దొర్నిపాడు జడ్పీహెచ్ పాఠశాలలో పరీక్షలను రాస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు పరీక్ష కేంద్రాల వద్దనే మంచినీటి సౌకర్యము, తదితర వసతులను కల్పించినట్లు ఆయన తెలిపారు. ఎలాంటి మాస్ ఇంకా తావు లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 వ సెక్షన్ ను కూడా పోలీస్ శాఖ వారు అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులందరూ కష్టపడి చదివి పరీక్షలు వ్రాసి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని ఎంఈఓ మనోహర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## మానవాళి మనుగ డ కొరకు ముస్లిం సోదరుల ఉపవాస దీక్షలు ఎంతో అభినందనీయం జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి



కర్నూలు పల్లె వెలుగు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే మరియు వైఎస్ఆర్సిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు నిజమైన సెక్యులర్ లీడర్ ఎస్ వి మోహన్ రెడ్డి నగర వైఎస్ఆర్సిపి ముస్లిం మైనారిటీ అధ్యక్షులు పత్తా భాష మరియు ఇతర ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు నగరంలోని కబు సూరత్ బడే సాహెబ్ మజీద్ ( లాల్ మసీద్ దగ్గర ) ఏర్పాటుచేసిన ఇఫ్తార్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సామూహిక ప్రార్థన లో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళి మనుగడ కొరకు ముస్లిం సోదరులు చేసే ఉపవాస దీక్షలు ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు కార్యక్రమంలో మైనారిటీ నగర అధ్యక్షులు పత్త భాషా, 10వ వార్డ్ కార్పొరేటర్ యూనస్ భాష, బాబు,షైక్ షా, వలి, జిల్లా మరియు నగర అనుబంధ అధ్యక్షులు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మరియు ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## అహోబిలంలో నేత్రపర్వంగా శ్రీవారి రథోత్సవం..

ఆళ్లగడ్డ, (ప్రతినిధిమార్చి 14 పల్లె వెలుగు. ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన రథోత్సవం దిగువ అహోబిలంలో శుక్రవారం భక్తజన సందోహం నడుమ ఘనంగా జరిగింది. ఆళ్లగడ్డ టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి టెంకాయలు కొట్టి రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు వేలాది సంఖ్యలో భక్తులు తరలి రావడంతో భక్తజన సంద్రంగా మారింది. శ్రీ ప్రహ్లాద వరద స్వామి, శ్రీదేవి భూదేవి అమ్మవార్లను స్వర్ణాభరణాలతో రథంపై అలంకరించి 46 వ పీఠాధిపతి రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు గోవింద నామస్మరణలు చేశారు. ఆలయ మాడవీధులలో రథోత్సవం ముగిసిన అనంతరం రథం వద్ద పీఠాధిపతి సాంప్రదాయ పద్ధతుల్లో పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో సేవలు అందించిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను, పాత్రికేయులకు కూడా దేవస్థానం తరఫున ఘనంగా సత్కరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డి.ఎస్.పి కె ప్రమోద్ పర్యవేక్షణలో జరిగిందిఈ కార్యక్రమంలో, ఆళ్లగడ్డ సిఐ మురళీధర్ రెడ్డి, హనుమంతు నాయక్,వంశీధర్ రమేష్ కుమార్,మండల తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి, ఎస్ఐ హరిప్రసాద్, వరప్రసాద్ భూపాలుడు ఆళ్లగడ్డ విద్యుత్ శాఖ ఏడిఈ రవి కాంత్ చౌదరి పోలీస్ సిబ్బంది టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## బుల్లెపల్లి లో త్రాగునీటి పైప్ లైన్ ధ్వంసంపై పోలీసులకు ఫిర్యాదు



మడకశిర/అమరాపురం పల్లె వెలుగు.. మార్చి 14: మండల పరిధిలోని బసవనపల్లి గ్రామపంచాయతీ బుల్లేపల్లి గ్రామం నందు నీటి సమస్యపై వారం రోజుల క్రితం గ్రామస్థులు స్థానిక మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజుకు రాతపూర్వకంగా గ్రామస్తులు లేఖ రాసి వాట్సాప్ సోషల్ మీడియా ద్వారా పంపించడం పై స్పందించిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక ఆర్డబ్ల్యూఎస్ డీఈఈ మనోహర్ నాయక్ మరియు వారి సిబ్బంది పంచాయతీ కార్యదర్శి మనోహర్ శర్మ స్పందించి సమస్య పరిష్కారానికి స్థానిక సర్పంచ్ భాగ్యమ్మ నరసింహ మూర్తి ఆధ్వర్యంలో ఈనెల 12న త్రాగునీటి సమస్య పరిష్కారానికై చర్యలు చేపట్టి పైపులైన్ ద్వారా నీటి సరఫరా చేయడం జరిగిందని సర్పంచ్ తెలియజేశారు. అనంతరం ఈనెల 13న గురువారం గుర్తుతెలియని వ్యక్తులు కావాలనే ఉద్దేశంతో త్రాగునీరు సరఫరా పైపును ఉద్దేశపూర్వకంగా పగలగొట్టి గ్రామంలో నీటి సమస్య ప్రేరేపించేలా పైపు ధ్వంసం చేయడంపై అమరాపురం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ రామాంజనేయులు కు పంచాయతీ కార్యదర్శి మనోహర్ శర్మ సర్పంచ్ భాగ్యమ్మ నరసింహమూర్తి ఫిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ పోలీసు వారు త్వర తగిన పైపు ధ్వంసం చేసిన ఆకతాయిలను కనిపెట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

## గ్రామాలలో నాటు సారాను నిర్మూలిద్దాం,ప్రశాంత వాతావరణంలో జీవనం సాగిద్దాం..

గడివేముల పల్లె వెలుగు.. నంద్యాల జిల్లా గడివేముల మండల పరిధిలోని చిందుకూరు గ్రామంలో నాటు సారా పై గురించి అవగాహన కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్ %ఎ% ఎక్సైజ్ అధికారి, నంద్యాల్ (శ్రీ %ూ%. రవి కుమార్ ఆదేశాల మేరకు ప్రొహిబిషన్ %ఎ% ఎక్సైజ్ స్టేషన్, నంద్యాల్ పరిధిలో నవోదయం 2.0 కార్యక్రమం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామ సభను నిర్వహించి నాటు సారాయి దుష్ప్రభావాలు గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం తో పాటు నవోదయం 2.0 సంబంధించిన పంప్లెట్ లను గ్రామం లో ప్రజలకు పంచుతూ నాటు సరాయికి దూరంగా ఉండమని అవగాహన కల్పించడం జరిగింది. నాటు సారాయి, (డ్రగ్స్) కి సంబంధించినటువంటి ఏ సమాచారము అయినా తెలుపాలంటే టోల్ ఫ్రీ నెంబర్ 14405 కాల్ చేయవచ్చునని మరియు ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, నంద్యాల్ 9440902586 ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్-ఇన్స్పెక్టర్, నంద్యాల్– 7989409125 మాకు అయిన తెలుపవచ్చునని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# టీడీపీ ఆరాచకాలను అడ్డుకోండి

## కర్నూలు రేంజ్ డి ఐ జి కి కాటసాని సోదరుల వినతిపత్రం



బనగానపల్లె మార్చి 14 పల్లె వెలుగు. జిల్లాలోవైసీపీ నాయకులు, కార్యకర్తల పై టీడీపీ నాయకులు చేస్తున్న అరాచకాలు, దాడులను అరికట్టాలని వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి, బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి శుక్రవారం కర్నూలు రేంజ్ డి ఐ జి కోయ ప్రవీణ్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జిల్లాలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు లక్ష్యంగా టీడీపీ నాయకులు దాడులు చేస్తున్నారని దీనివల్ల జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని డి ఐ.జి కి. వివరించినట్లు తెలిపారు. టిడిపి నాయకుల దాడులు కొనసాగడం వల్ల జిల్లాలో శాంతిభద్రతలు అదుపు తప్పి ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారని అందులో పేర్కొన్నట్లు వారు తెలిపారు. కంపమళ్ళ గ్రామ వైయస్సార్సిపి పార్టీ నాయకుడు లోకేశ్వర్ రెడ్డి పై జరిగిన దాడిలో పాల్గొన్న టిడిపి నాయకులను వెంటనే అరెస్టు చేయాలని వినతి లో పేర్కొన్నట్లు తెలిపారు.

## అహోబిలంలో ఘనంగా లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవం..



ఆళ్లగడ్డ, ప్రతినిధిమార్చి 14 పల్లె వెలుగు. ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ వైష?వ పుణ్యక్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన రథోత్సవం దిగువ అహోబిలంలో శుక్రవారం అశేష భక్తజన సందోహం నడుమ ఘనంగా జరిగింది. ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజంద్రారెడ్డి గంగుల ఫణీంద్ర రెడ్డి,గంగుల భరత్ రెడ్డి ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి నాసారి వెంకటేశ్వర్లు, యాదవాడ నరసింహారెడ్డి వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు వేలాది సంఖ్యలో భక్తులు తరలి రావడంతో భక్తజన సంద్రంగా మారింది. శ్రీ ప్రహ్లాద వరద స్వామి, శ్రీదేవి భూదేవి అమ్మవార్లను స్వరా?భరణాలతో రథంపై అలంకరించి 46 వ పీఠాధిపతి రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందరరేగా భక్తులు గోవింద నామస్మరణలు చేశారు. ఆలయ మాడవీధులలో రథోత్సవం ముగిసిన అనంతరం రథం వద్ద పీఠాధిపతి సాంప్రదాయ పద్ధతుల్లో పూజలు నిర్వహించారు.

## చౌడేశ్వరి అమ్మవారికి పల్లకి సేవ



బనగానపల్లె మార్చి 14 పల్లె వెలుగు. నందవరం చౌడేశ్వరి దేవత దేవస్థానం నందు శుక్రవారం సందరరే గా అమ్మవారి కి పల్లకి సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ఇందులో ఆలయ సిబ్బంది మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అహోబిలంలో రాష్టస్థాయి ఎద్దుల పందాలను ప్రారంభించిన: మాజీ ఎమ్మెల్యే గంగుల నాని

ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 14 పల్లె వెలుగు. అహోబిలం క్షేత్రంలో శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు సందరమేుగా శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో గంగుల తిమ్మారెడ్డి జ్ఞాపకార్థం నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎద్దుల పందేలను మాజీ ఎమ్మెల్యే శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్రారెడ్డి గంగుల ఫణీంద్రా రెడ్డి గంగుల భరత్ రెడ్డి గజ్జల రాఘవేంద్ర రెడ్డి మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి యాదవాడ నరసింహారెడ్డి నా సారి వెంకటేశ్వర్లు లతో కలిసి ప్రారంభించారు. ఈ పోటీలలో ఉత్తమ వృషభరాజములకు బహుమతులను నిర్వాహకులు అందజేయనున్నారు. ఎద్దుల పందాల సందరరేగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు



# వై.సి.పి. యువత పోరులో పంచకట్టిన వారు వయో వృద్దులు తప్ప యువకులు లేరు

## సోమిశెట్టి వెంకటేశ్వర్లు

కర్నూలు పల్లె వెలుగు...వై యస్ ఆర్ పి ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడు పై ఇటీవల యువత పోరు కార్యక్రమాన్ని నిర్వహించిగా యవకులు రాకపోగా, కేవలం పంచకట్టిన వారు, వయోవృద్ధులు హాజరయ్యారనీ, యువకులు లేరనీ నేటి యువతరమంతా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వెంట ఉన్నారనీ విరూపణ అయిందనీ తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ రోజు వారు పత్రికల వారితో మాట్లాడుతూ ఒక్క అవకాశమంటూ ప్రజలను వేడుకుంటే వై. యస్. జగన్మోహన్రెడ్డికి ఒకసారి ఓటు వేసి గెలిపించి అధిగారాన్నిస్తే వారి పాలన మొత్తం కక్షసాధింపు రాజకీయాలకు, ఇసుక, మద్యం, మైనింగ్, గంజాయి మాఫీయాలకు రాష్ట్రాన్ని నిలయంగా మార్చివేసి ప్రజలను అష్టకష్టాలపాలు చేసి, యువతను గంజాయివంటి మత్తుపదార్థాలకు బానిసలను చేశారనీ, అందుకే వారిని ప్రజలు తిరస్కరించి ఇంటికి పంపారనీ గుర్తుచేశారు.జగన్ పాలనలో యువతను పూర్తిగా విస్మరించారనీ, చదువుకున్న ఎంతో మందిని రోడ్లపాలు చేశారనీ, వారి పాలనలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ తీసుకొని రాలేదనీ, నిరుద్యోగులను పెంచేశారని, తాను పరిశ్రమలు తీసుకొని రాకపోగ గతంలో తెలుగుదేశం హయాంలో రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలు కూడా వెళ్లిపోయేలా చేశారనీ, వారి దోపిడిని, అరాచకాలను తట్టుకోలేక ఎన్నో పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు వెళ్లాయనీ, చదువుకున్న విద్యార్థులకు ఫీజు రియింబర్స్ మెంట్ చెల్లించని కారణంగా ఎంతో మంది విద్యార్థుల సర్టిఫికెట్లను కళాశాల యాజమాన్యాలు ఇవ్వని కారణంగా ఉద్యోగవకాశాలు కోల్పోయారనీ, అలాగే ఉన్నత చదువులకు దూరమయ్యారనీ, అనాటి జగన్ ప్రభుత్వ బకాయిలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం చెల్లించి విధ్యార్దులకు న్యాయం జరిగేలా చేసిందనీ అన్నారు. జగన్ ప్రభుత్వం హయాంలో ఏ ఒక్కరికైనా మంచి జరిగిందా అని నిలదీశారు. ఒక పక్క రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొని వచ్చేందుకు చంద్రబాబు , లోకేష్ , ఎన్నో విధాల శ్రమిస్తున్నారనీ, అందువల్లనే నేటి యువత వారికి అండగా నిలస్తున్నారనీ, ఇటీవల జరిగిన పట్టబద్రుల యం.యల్.సి. ఎన్నికల్లో టిడిపి అభ్యర్థుల గెలుపే ఇందుకు నిదర్శనమనీ, 5 సంవత్సరాలు రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి యువత భవిష్యత్తు నిర్వీర్యం చేసిన జగన్ యువత పోరు అంటూ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు పిలుపునిస్తే యువకులు ముందుకు రాకపోవడంతో వై.సి.పి. నాయకులు వృద్ధులను తీసుకొని వచ్చి కార్యక్రమాన్ని మ.మ. అనిపించుకున్నారనీ, ఎద్దేవా చేశారు. జగన్కు చిత్తశుద్ధి ఉంటే తన ప్రభుత్వం హయాంలో ఎంతమంది యువతకు ఉపాది, ఉద్యోగవకాశాలు కల్పించారో వెల్లడించాలనీ సవాల్ చేస్తున్నా. ప్రతి జనవరిలో జాబ్ క్యాలెండర్ అంటూ తన పదవీ కాలం పూర్తిచేసుకొని ఒక్క జనవరిలో కూడా జాబ్యాలెండర్ విడుదల చేయకుండానే గడిపారని గుర్తుచేస్తున్నా. జగన్లా చంద్రబాబ కానీ, లోకేష్ గాని కక్షసాధింపులకు పాల్పడరనీ, అట్టి అవసరం తెలుగుదేశం, కూటమి ప్రభుత్వానికి లేదనీ మీరు కక్షసాధింపు రాజకీయాలు చేసినందునే ఈ రోజు మీ నాయకులు అనుభవిస్తున్నారని అన్నారు. ఇకనైనా ఇలాంటి చౌకబారు కార్యక్రమాలను మానుకోవాలనీ, మీకు ధైర్యముంటే గెలిచిన సభ్యులు శాసనసభకు వెళ్లి ప్రజల సమస్యలు పరిష్కరించాలని అన్నారు.

# నంద్యాల జిల్లా రజక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రజకుల ఆత్మీయ సమావేశం.

## ముఖ్యఅతిథిగా పాల్గొననున్న రజక ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి.

నంద్యాల ప్రతినిధి మార్చి 14పల్లె వెలుగు ఈనెల 14 వ తేదీన నంద్యాలలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో నంద్యాల జిల్లా రజక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రజకుల ఆత్మీయ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏపీ రజక ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి పాల్గొననున్నారు. ఈ సందర్భంగా రజక జేఏసీ నాయకులు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని ఉన్నటువంటి అన్ని రజక సంఘాలను కలుపుకొని ఒక జేఏసీగా ఏర్పడి సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్న సందర్భంగా నంద్యాల పట్టణంలోని మరియు పరిసర గ్రామాలలో ఉన్నటువంటి రజకులందరు స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక జేఏసీ అధ్యక్షులు సురేష్, గౌరవ అధ్యక్షులు జూటూరు పెద్ద వెంకటేశ్వర్లు, నందవరం శ్రీనివాసులు,కార్యదర్శి నాగరాజు, సహాయ కార్యదర్శి రాము తదితరులు పాల్గొన్నారు.



# దేవదేవుని సేవలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు



ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 14 పల్లె వెలుగు శ్రీ అహోబిల లక్ష్మి నరసింహ స్వామి రథోత్సవం సందరరేగా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ఆళ్లగడ్డ పట్టణ శాఖల అధ్వర్యంలో నిర్వహించిన భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమంను శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం అహోబిలం మఠం జనరల్ మేనేజర్ వి మురళీధరన్ ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ మురళీధరన్ వి మాట్లాడుతూ భక్తులకు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు చేస్తున్న సేవలను కొనియాడారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న రీజినల్ మేనేజర్ పింగళి వెంకట రమణ మాట్లాడుతూ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు నందు డిపాజిట్ల పైన అన్నీ ప్రభుత్వ రంగ బ్యాంకులకంటే అత్యధిక వడ్డీ ప్రగతి సిరి 333 %ఞ% 444 డిపాజిట్ పథకముల ద్వారా ఇస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా ఖాతాదారులకు గృహ, వాహన, విద్యా ఆస్తి తనఖా, వ్యాపార, సోలార్ రూఫ్ టాప్ తదితర ఎళీళీణములను తక్కువ సమయం లో మంజూరు చేయుటకు సరళ రుణ కేంద్రంను ఆళ్లగడ్డ లో ప్రారంభించినట్లు తెలిపారు. ఇంకను బ్యాంకు గారంటీ సదుపాయాన్ని గురించి వివరించారు. కావున ప్రజలందరూ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు సేవలందుకోవలసిందిగా విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమం లో నంద్యాల రీజినల్ ఆఫీస్ చీఫ్ మేనేజర్ రవికుమార్ ఆళ్లగడ్డ మెయిన్ శాఖ సీనియర్ మేనేజర్ సాయి కిరణ్ ఆళ్లగడ్డ మార్కెట్ సెంటర్ బ్రాంచ్ మేనేజర్ వెంకట శివయ్య ఆళ్లగడ్డ పట్టణం లోని ఇరు శాఖల సిబ్బంది, ఆళ్లగడ్డ పట్టణ సమీప శాఖల మేనేజర్లు, సిబ్బంది మరియు ఇతర శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం క్రీడారంగంపైన ప్రత్యేక దృష్టి సారించి క్రీడా మైదానాలు అందుబాటులో తెస్తున్నాం

## తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో గల గొల్లవాని గుంట క్రికెట్ మైదానం ను శాప్ చైర్మన్ రవి నాయుడు, మున్సి పల్ కమిషనర్ నారపురెడ్డి మౌర్యతో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్


తిరుపతి, చీఫ్ బ్యూరో మార్చి 14: పల్లె వెలుగు నగరపాలక సంస్థ పరిధిలో గల గొల్లవాని గుంట క్రికెట్ మైదానం ను శాప్ చైర్మన్ రవి నాయుడు, మున్సిపల్ కమిషనర్ నారపురెడ్డి మౌర్యతో కలిసి అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ పరిశీలించారు. శుక్రవారం ఉదయం నగరపాలక సంస్థ పరిధిలోని ఆటోనగర్ నందు స్మార్ట్ సిటీలో భాగంగా గొల్లవాని గుంట క్రికెట్ గ్రౌండ్ అభివృద్ధి పనులు పరిశీలించి అనంతరం మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ మైదానం పనులు దాదాపు పూర్తయ్యాయని మరియు 65 మంది సీటింగ్ సామర్థ్యంతో పెవిలియన్ మరియు 315 మంది సభ్యుల సీటింగ్ సామర్థ్యంతో గ్యాలరీ పురోగతిలో ఉన్నాయని తెలిపారు. అన్ని ప్రాజెక్టుల మొత్తం విలువ రూ. 6 కోట్లు రూపాయలని, అందులో పూర్తయిన పనుల విలువ సుమారుగా రూ. 4.5 కోట్లని తెలిపారు. ఇంకా 1.5 కోట్ల రూపాయల పనులు పూర్తి చేయాల్సి ఉందని, ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు అదనముగా శాప్ వారి నుండి 2 కోట్లు నిధులను మంజూరు చేస్తామని శాప్ చెర్మన్ తెలిపారన్నారు. మన రూరల్ స్పోర్ట్స్ అయినటువంటి కబడ్డీ, కోకో వాలీబాల్ వంటివి ఇందులో నిర్వహించుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. క్రికెట్ పిచ్ లను ఈ నెలలోనే అందుబాటులోకి తేవడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. మిగిలిన పనులు సకాలంలో పూర్తిచేసి శాప్ అథారిటీ వారికి అప్పగించడం జరుగుతుందని తెలిపారు. దాని నుండి వచ్చే ఆదాయాన్ని దాని అభివృద్ధి పనులకు, స్టేడియం నిర్వహనకు ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు.%ఖ% ఇక్కడ డ్రై స్టోన్ పిచింగ్ మరియు వాకింగ్ ట్రాక్, బండ్ లైటింగ్, రైలింగ్, బండ్ లైటింగ్ మరియు హార్టికల్చర్ అభివృద్ధి పనులు, 3 పిచ్‌లతో కూడిన క్రికెట్ మైదానం, హై మాస్ట్ లైటింగ్, గడ్డి టర్ఫ్‌రేగ్, డ్రెయిన్లు మరియు పెవిలియన్ తదితర పనులు సకాలంలో పూర్తి చేస్తాం అన్నారు. మున్సిపల్ కమిషనర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ స్మార్ట్ సిటీ లో భాగంగా ఈ క్రికెట్ మైదానాన్ని అభివృద్ధి చేస్తున్నామని, నగర వాసులకు అనుకూలమైన ప్రదేశం అని, ఈ మైదానం నగర నడి బొడ్డున ఉన్నందున క్రీడ ప్రియులకు, ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. అతి త్వరలో పనులు పూర్తి చేసి స్పోర్ట్స్ అథారిటీ వారికి అప్పగించడం జరుగుతుందన్నారు. శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత క్రీడా, విద్య, వైద్య టూరిజం ఇతర రంగాల్లో గతంలో ఎప్పుడూ లేని విధంగా కొత్త జిల్లాలో వివిధ కార్యక్రమాలు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. తిరుపతిని క్రీడా హబ్, సంస్కృతిక హబ్ , టూరిజం హబ్ గా మార్చాలని రాష్ట్ర ముఖ్య మంత్రి దృఢ సంకల్పంతో ఉన్నారన్నారు. వారి ఆదేశానుసారం ఇప్పటికే శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ చొరవతో దాదాపు 80 శాతం పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. గొల్లవాని గుంట క్రీడా మైదానం అందుబాటులోకి వస్తే జిల్లా నుండి ఎంతో మంది క్రీడాకారులను తయారు చేయవచ్చు అన్నారు. ఈ మైదానంలోనే స్థానికులకోసం కబడ్డీ, కోకో, వాలీబాల్ వంటి ఇతర క్రీడల కొరకు ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ తీసుకొస్తున్నామన్నారు. క్రికెట్ ఆటకు పిచ్ ను సిద్ధం చేస్తామని, త్వరలోనే ఈ మైదానాన్ని సంపూర్తిగా అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, తిరుపతి నగరపాలక సంస్థ ఎస్ ఈ సురేంద్ర, జిల్లా స్పోర్ట్స్ అభివృద్ధి అధికారి సయ్యద్ సాహెబ్, మున్సిపల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఇంజనీరింగ్ సిబ్బంది, స్పోర్ట్స్ సిబ్బంది మరియు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పౌర్ణమి శుభ సందర్భంగా సీతారాముల కళ్యాణం

ఒంటిమిట్ట పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 14

ఒంటిమిట్ట కోదండ రామాలయంలో సీతారాముల పౌర?మి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది ప్రతి నెల పౌర?మి రోజున ఆలయంలో సీతారామ కళ్యాణం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం ఆలయంలో సీతారామ కళ్యాణాన్ని కనుల పండగ నిర్వహించారు వేకువ జామునే మూలవిరాట్లకు అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ అర్చకులు వీర రాఘవాచార్యులు మనోజ్ కుమార్లు ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి కళ్యాణ వేదికపై ఆసీనులను గావించారు వేద మంత్రోచ్ఛారణలతో ఆలయ అర్చకులు కళ్యాణ తంతును ప్రారంభించారు 10 గంటలకు ఉత్సవమూర్తులపై జిలకర బెల్లం అమర్చారు అనంతరం మాంగళ్య ధారణ కార్యక్రమం నిర్వహించారు స్వామివారి కల్యాణోత్సవ సందరరేగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు విచ్చేసి కళ్యాణోత్సవాన్ని కనులారా వీక్షించారు ఈ సందరరేగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టీటీడీ అధికారులు ఏర్పాటులను చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్స్పెక్టర్ నవీన్ ప్రవీణ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు



# స్వర్ణాంధ్ర- స్వచ్ఛదివస్ కార్యక్రమంలో పాల్గొనున్న సీఎంచంద్రబాబు నాయుడు





**తణుకు చీఫ్ బ్యూరో మార్చి 14. పల్లె వెలుగు** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఆరోగ్యానికి పెద్దపీట వేయడం జరిగింది అని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు అన్నారు శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వరా?ంధ్ర – స్వఛ్ ే దివాస్ కార్యక్రమంలో భాగంగా శనివారం తణుకు పట్టణం లో పాల్గొంటారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు అన్నారు. దీనిలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కొరకు చేసే ఏర్పాట్లను రాష్ట్ర స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కె.పట్టాభి రామ్, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, స్థానిక ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాక ృష?, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, జిల్లా జాయింట్ కలెక్టర్ టి .రాహుల్ కుమార్ రెడ్డి, తో కలిసి సంయుక్తంగా పరిశీలించారు, ఈ సందరరేగా జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్ ఆవరణలో ప్రజా వేదిక వద్ద రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డా .నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేక ఆరోగ్యానికి పెద్దపీట వేయటం జరిగింది అన్నారు. ఈ సమాజంలో ప్రతి ప్రాంతం,దేశం అభివ ృద్ధి చెందాలంటే ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలి అన్నారు. అప్పుడే తాను చేయవలసిన పనులు సాధ్యమై సక్రమంగా నిర్వర్తించగలరు అన్నారు. వ్యక్తిగతంగా మనం ఎంత శు భ్రంగా ఉంటామో మన చుట్టుపక్కల కూడా అంత శుభ్రంగా ఉండాలి అన్నారు. మానవ వనరులను పరిపూర?ముగా వినియోగించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్య ఆనంద ఆంధ్రప్రదేశ్ గా మార్చాలని ప్రతి నెల మూడో శనివారం స్వఛ్ ే ఆంధ్ర ప్రదేశ్ రోజుగా పరిగణలోనికి తీసుకోవటం జరిగిందని అన్నారు. దీనిలో భాగంగా శనివారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా తణుకు పట్టణం లో పాల్గొని రాష్ట్ర ప్రజలకు ఒక మెసేజ్ అందజేయడం జరుగుతుందని చెప్పారు. ముందుగా స్థానిక ఎన్టీఆర్ పార్క్ లో పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు. అనంతరం తణుకు హెూల్ సేల్ కూరగాయల మార్కెట్ పాల్గొని వేస్ట్ మెటీరియల్ నీ ఎట్లా ప్రాసెస్ చేయాలని ఉద్దేశంపై మాట్లాడతారని చెప్పారు. గత ప్రభుత్వంలో పార్కులు అభివ ృద్ధికి నోచుకోక వేలవేల బోయి ఉన్నాయని పి4 మోడల్ గా అభివ ృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. పబ్లిక్ శానిటేషన్ సిబ్బందితో ముఖ్యమంత్రి ముఖాముఖిగా మాట్లాడతారని అన్నారు. అనంతరం పార్టీ శ్రేణులతో పాల్గొనటం జరుగుతుందని అన్నారు. తదుపరి విజన్ 2047 పై తీసుకోవలసిన చర్యలపై అధికారులతో సమీక్ష ఇస్తారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు అన్నారు. ముందుగా స్వరా?ంధ్ర స్వఛ్ ే దివస్ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పాల్గొనే హెలీ ప్యాడ్, ప్రజా వేదిక, ఎన్టీఆర్ పార్క్, హెూల్సేల్ కూరగాయల మార్కెట్, ప్రాంతాలోజరుగుచున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందరరేలో రాష్ట్ర స్వఛ్ ే ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కె. పట్టాభిరామ్, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, శాసనసభ్యులు ఆరమిల్లి రాధాక ృష?, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి,జిల్లా అదనపు ఎస్పి వి. భీమారావు, ఆర్డీవోలు ఖతిబ్ కౌసర్ భానో, దాసిరాజు, యూ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చీపురు గూడెం పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్.




**చాట్రాయి’ చీఫ్ బ్యూరో మార్చి 14 పల్లె వెలుగు** రిజె ఏలూరు జిల్లా చాట్రాయి మండలం చీపురుగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి బి, మాధవిని సస్పెండ్ చేస్తూ ఏలూరు జిల్లా కలెక్టర్, వెంట్రి సెల్వి ఉత్తర్వులు జారీ చేశారని చాట్రాయి ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు. పారిశుద్ధ్య పనుల విషయంలో పనుల విషయంలో నిర్లక్ష్యంగా వహించారని ఆరోపణలు రావడంతో విచారణ జరిపిన అనంతరం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారని ఎంపీడీవో తెలిపారు.

# ఒంటిపూట బడి



**పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 14** ఆంధ్రప్రదేశ్ : రాష్ట్రంలోని పాఠశాలలకు ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 23 వరకు కొనసాగుతాయి. ఉదయం7.45 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు తరగతులు నిర్వహిస్తారు. పదో తరగతి పరీక్షలు జరిగే పాఠశాలల్లో మాత్రం.. ఆ పరీక్షలు ముగిసే వరకు మధ్యాహ్నం 1.15 నుంచి సా.5 గంటల వరకు తరగతులు ఉంటాయి.

# వాలంటీర్ వ్యవస్థను కొనసాగించాలిని

## మర్చ్ 17 చలో విజయవాడ జయప్రదం చేయండి



**ఎమ్మిగనూర్ పల్లె వెలుగు మార్చి 14** శుక్రవారం సిఐటీయు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఏపీ గ్రామ వార్డు వాలంటీర్ యూనియన్ గౌర అధ్యక్షులు సురేష్ సిఐటీయు మండల కార్యదర్శి రాముడు వాలంటీర్ యూనియన్ కార్యదర్శి నవీన్ మాట్లాడుతూ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వాలంటీర్స్ కి 5000 నుండి 10000రూ ఇస్తం అని హామీ ఇచ్చారు కొట్టి మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాలంటర్స్ గురించి పట్టించకపోవడం లేదు ఈ బడ్జెట్ లో అయినా ప్రవేశపెట్టాలని వాలంటీర్స్ ను విధుల్లోకి తీసుకోవాలని వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు, వెంటనే పెండింగ్ లో ఉన్న వేతనాలు చెల్లించి వాలంటీర్ వ్యవస్థను కొనసాగించేలాగా ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ నెల 17వ తేదీన చలో విజయవాడలో మహాధర్నా కార్యక్రమాన్ని ప్రతి వాలంటీర్ జయప్రదం చేయాలని కోరుతూ ఈ కార్యక్రమంలో ఏపీ గ్రామ వార్డు వాలంటర్ యూనియన్ నాయకులు రవి, కుమార్, లోకనాథ్, రమేష్, గఫూర్, నవిన్, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు

# రేపు అహెూబిలం కు చీఫ్ సెక్రటరీ విజయనంద్ రాక




**ఆళ్లగడ్డ ప్రతినిధి పల్లె వెలుగు** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సీనియర్ ఐఏఎస్ అధికారి కె.విజయనంద్ శనివారం అహెూబిలం క్షేత్రానికి రానున్నట్లు మండల తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ అహెూబిలం బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకునేందుకు రానున్నట్లు తెలిపారు. ఆయన వెంట జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, రెవెన్యూ ఉన్నత అధికారులు కూడా రానున్నట్లు తెలిపారు. చీఫ్ సెక్రటరీ విజయానంద్ రాక సందరరేగా ప్రోటోకాల్ అనుసరించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తాసిల్దార్ రత్నకుమారి తెలిపారు.

# జగన్ వంటి హాస్యనటుడు ఎన్నో కలలు కన్నాడు: నాగబాబు

జయకేతనం సభలో జనసేన పార్టీ ఎమ్మెల్సీ నాగబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల జగన్ చేసిన వ్యాఖ్యలు నవ్వు తెప్పించే విధంగా ఉన్నాయని అన్నారు. జగన్ వంటి హాస్యనటుడు ఎన్నో కలలు కన్నాడని, మరో 20 ఏళ్ల వరకు కలలు కంటూనే ఉండాలని జగన్ కు నా సలహా అని పేర్కొన్నారు. నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఏం జరుగుతుందో మొన్నటి ఎన్నికల్లో చూశామని తెలిపారు. ప్రజలు ప్రతిపక్ష హెూదా కూడా లేకుండా చేశారని నాగబాబు పేర్కొన్నారు. పిఠాపురం ప్రజలు, జనసైనికులకు రుణపడి ఉన్నామని స్పష్టం చేశారు.

“పవన్ పుట్టేటప్పుడు కూడా తల్లికి నొప్పి, బాధ తెలియనివ్వలేదు... ప్రజల కోసం నిలబడే వ్యక్తి పవన్ కల్యాణ్. పవన్ లా గొప్ప వ్యక్తి మాదిరిగా తయారవ్వాలి... లేకుంటే ఆయన అనుచరుడిగానైనా ఉండాలి. మరో రెండు మూడు తరాల గురించి ఆలోచించే వ్యక్తి పవన్. నాకు ఎమ్మెల్సీ అవకాశం ఇచ్చినందుకు, ఇవాళ జనసేన పార్టీ ఆవిరావే సభా ముఖంగా పవన్ కల్యాణ్ కు క ృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

దేవుడు అడిగితేనే వరాలు ఇస్తాడు... అడగకుండానే వరాలు ఇచ్చే వ్యక్తి పవన్ కల్యాణ్. నేను జనసైనికుడ్ని అని చెప్పుకునేందుకు గర్వపడుతున్నా. పిఠాపురంలో ఘనవిజయం సాధించే విషయం పవన్ కల్యాణ్ కు ముందే తెలుసు. పిఠాపురంలో పవన్ విజయానికి తానే కారణం అని ఎవరైనా అనుకుంటే అది వారి కర్మ. పిఠాపురంలో విజయానికి పవన్, ప్రజలే కారణం” అని నాగబాబు పేర్కొన్నారు.

# కూటమి ప్రభుత్వంపై నోటికి వచ్చినట్టు మాట్లాడితే సహించేదే లేదు.

## ఎమ్మెల్యే గిత్త జయ సూర్య



**నందికొట్కూరు మార్చి 14 పల్లె వెలుగు** కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకులు నోటికి వచ్చినట్లు మాట్లాడితే సహించేదే లేదని, గత ప్రభుత్వ విధానాల వల్ల అన్ని వ్యవస్థలు సర్వనాశనం చేయడమే కాకుండా రాష్ట్ర అభివ ృద్ధిని దిగదార్చిన ఘనుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆ విషయాన్ని తెలుసుకున్న తెలుగు ప్రజలు ఓటుతో సమాధానం చెప్పారని అది గమనించుకొని మాట్లాడాలని ఎమ్మెల్యే గిత్త జయసూర్య హెచ్చరించారు. శుక్రవారం మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో ఎమ్మెల్యే గిత్త జయ సూర్య మాట్లాడుతూ నందికొట్కూరు నియోజవర్గ వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వంపై నోటికి వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదన్నారు. గత ఎన్నికలలో ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పడం ద్వారా నియోజవర్గం వైసీపీ నాయకులు ప్రజల కంటికి కనిపించకపోవడం, అలాంటిది ఏదో కేసు విషయంలో కోర్టుకు వచ్చి తన ఉనికి చాటుకోవడం కోసం కూటమి ప్రభుత్వంపై నోటికి వచ్చినట్లు మాట్లాడడం సరికాదన్నారు. గత ప్రభుత్వంలో ఎటువంటి అభివ ృద్ధి జరగకపోగా యువతను గంజాయి వైపు ప్రేరేపించి వారి జీవితాలను సర్వం నాశనం చేశారన్నారు. ఆడదాం ఆంధ్రపై మండలిలో ప్రశ్నించింది వైయస్సార్సీపీ పార్టీకి సంబంధించిన సభ్యులు కాదా అని ప్రశ్నించారు. దానిపైన వివరణ ఇస్తే ఉలిక్కిపాటు ఎందుకంటూ గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తరుముకున్నట్టు నియోజవర్గ వైసిపి నాయకుడు తీరు ఉందని ఎద్దేవా చేశారు. ఆడదాం ఆంధ్రలో ప్రభుత్వం విచారణలో అవినీతిపరులు ఎవరు అనేది బయటపడుతుందని త్వరలోనే తెలుస్తుందన్నారు. గత ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా నేను కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్ష నెరవేరుస్తూ రాష్ట్రాన్ని అభివ ృద్ధి పరచడమే తమకూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడక పది నెలల్లోనే పెన్షన్ పెంపుదల నగదును అందజేయడం, ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ చేయడం ఇలాంటి హామీలను నెరవేరుస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వంపై ఓర్వలేని తనంతో ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం సరికాదని నోరు అదుపులో పెట్టుకోవాలని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వీరం ప్రసాద్ రెడ్డి, నాగులుటి చిన్న బాబు, బాల బాబు, తెలుగు యువత నాయకులు ప్రేమ్ కుమార్ (లాల్ ) తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంగల్ దర్వేసి ఖాద్రి ఉరుసు.



**గడివేముల పల్లె వెలుగు** నంద్యాల జిల్లా గడివేముల మండల పరిధిలో గని గ్రామ సమీపంలోవెలిసిన రంగల్ దర్వేసి ఖాద్రి,హిందూ ముస్లిం అనే తేడా లేకుండా ఐకమత్యంతో ఉరుసు మహెూత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు ,కులమతాల ఆతీతంగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు కొండపైన రాతి గ ృహంలో స్వయంభుగా వెలిసిన శ్రీ లక్ష్మీ రంగనాయక స్వామి కొలువుతీరిన స్వామివారిని భక్తులు ఈరోజు దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు, కొలిచిన వారికి కోర్కెలు తీర్చే కొంగుబంగారంలా రంగనాయక స్వామిని దర్శించుకోవడం ఇక్కడ భక్తుల యొక్క నమ్మకం. ఇక్కడ సదురు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఉచిత భోజన సౌకర్యాన్ని ఆర్యవైశ్య సంఘం సోదరులు ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గడివేముల ఎస్ఐ. సిసి.నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో భారీ పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఆలయ పర్యవేక్షణ అధికారి రాధాక ృష? ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటుచేసి స్వామివారి దర్శించుకునె విధంగా సులువుగా క్యూలైన్లలో ఏర్పాటు చేయడం జరిగినది. రంగల్ దర్వేసి తిరణాల సందరరేగా గడివేముల నుంచి ప్రత్యేక ఆర్టిసి బస్సులను ఏర్పాటు చేశారు. రంగల్ దర్వేసి ఖాద్రి తిరణాలకు వచ్చిన భక్తులకు ఎటువంటి ఆరోగ్య సంబంధిత సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వ మరియు రెడ్ క్రాస్ సిబ్బంది ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శుక్రవారం సాయంత్రం కావడంతో నలుమూలల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి కాయ కర్పూరం అర్పింప చేయడం జరిగినది.

# అహెూబిలం స్వాతి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 14 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలంలోని అహెూబిలం గ్రామంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే స్వాతి హాస్పిటల్ ఆవరణలో శుక్రవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల సందరరేగా , పీఠాధిపతి శ్రీ రంగనాథ యతేంద్ర మహాదేశికన్ స్వామి వారి ఆదేశాల మేరకు, ఆళ్లగడ్డ డాక్టర్ వెంకటసుబ్బారెడ్డి హాస్పిటల్ ఎం.డి. డాక్టర్ నరసింహారెడ్డి సూచనల మేరకు భక్తులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. నంద్యాలకు చెందిన జ్యోతి ఫార్మా వారి సౌజన్యంతో నిర్వహించిన వైద్య శిబిరంలో స్వాతి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ అభిలాష్ వైద్య పరీక్షలు నిర్వహించి సమస్యలు ఉన్న రోగులకు ఉచితంగా మందులను కూడా అందజేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వాతి హాస్పిటల్ ఆవరణలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ మధుసూదన్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో దొంగతనానికి విఫలయత్నం




**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 14** ఆసుపత్రిలోనే డాక్టర్ చైన్ కొట్టేయడానికి ఓ వ్యక్తి ప్రయత్నించాడు. ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రిలో డాక్టర్ శ్రీవాణి గైనకాలజిస్ట్ గా పనిచేస్తున్నారు. ఆపరేషన్ రూము వైపు వెళ్తుండగా.. మెట్ల వద్ద ఓ వ్యక్తి ఆమె మెడలోని చైన్ లాగడానికి ట్రై చేశాడు. అతడిని వెనక్కి నెట్టేయగా.. మరోసారి చైన్ తీసుకోవడానికి ప్రయత్నించాడు. డాక్టర్ కేకలు వేయడంతో పారిపోయాడు. ఈ ద ృశ్యాలన్నీ సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి.

# ఘనంగా హెూలీ

**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 14 పల్లె వెలుగు** హెూలీ పండుగ సందర్భంగా అహెూబిలా ప్రైమ్ నేచర్ హెూమ్స్ వెలేరే అసోసియేషన్ తరపున శిల్పా నేచర్ హెూమ్స్ నందు హెూలీ వేడుకలు ఘనంగా జరిగాయని డాక్టర్ రాంగోపాల్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో 50 మంది సభ్యులు ఎంతో ఉత్సహంగా పాల్గొన్నారు. అనంతరం పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో లక్ష్మీరెడ్డి, నాగేంద్ర ప్రసాద్, మాధురి, సుధ, సుజాత మొదలగు వారు పాల్గొన్నారని ఆయనతెలిపారు.



# జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

## రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నరేంద్ర సుబ్బారాయుడు ,,,,

**ఎమ్మిగనూర్ పల్లె వెలుగు మార్చి 14** ప్రగతిశీల విద్యార్థి సంఘం నాలుగో జాతీయ మహాసభలు కేరళ రాష్ట్రం త్రివేంద్రంలో మే 9 నుంచి 11వ తేదీ వరకు జరుగనున్నాయి జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని వారి కార్యాలయంలో కరపత్రం విడుదల చేయడం జరిగింది. అనంతరం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్సులు నరేంద్ర, సుబ్బరాయుడు మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన జాతీయవిద్యా విధానం ఏకపక్షంగా అమలు చేస్తుందనిఅన్నారు.దీనికరణంగా ప్రభుత్వ విద్యా సర్వనాశనం అయ్యింది. అలాగే దేశంలో ని ప్రభుత్వ ఆస్తిని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా అమ్మేస్తుంది. ఇలాంటి నేపథ్యంలో బీజేపీ నుండి దేశాన్ని కాపాడుకోవాల్సిన భాద్యత దేశంలోని విద్యార్థి, యువతపై వున్నదనిపేర్కొన్నారు. కావున ప్రభుత్వ విద్యను, దేశాన్ని కాపాడుకుందాం, నూతన జాతీయవిద్యా విధాన్ని రద్దు చేయాలనీ, దేశంలో బీజేపీని వ్యతిరేకింగా భవిష్యత్ ఉద్యమ ప్రణాళికను రూపొందించు కోవడానికి ఈ మహాసభలు వేదిక అవుతుందని తెలిపారు. దేశావ్యాప్తంగా అన్ని రాష్ట్రాలనుండి 250 మంది ప్రతినిధులు హాజరు అవుతున్నారని అన్నారు.అలాగే 77 తెచ్చి పిజీ, ఎం బి ఏ, ఎం సి ఏ లాంటి ఉన్నత చదువులలు చదవాలనే పేద మధ్యతరగతి విద్యార్థులకు స్కాలర్షిప్స్ రావడానికి రాకపోవడానికి కారణమైన జీవోరద్దు చేయాలని డిమాండ్ చేశారు. 32మంది బలిదానం వల్ల సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేట్ పరంకాకుండా ఆపాలని కోరారు.విభజన హక్కు చట్టంలో పొందవలసిన విధంగా సెయిల్ ఆధ్వర్యంలో కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మించడం వల్ల వెనుక బడిన రాయలసీమ జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లభించి వలసలు ఆగుతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో విద్యారంగా నిరుద్యోగ సమస్యల కోసం పిఎస్ యు చేసే పోరాటలకువిద్యార్థులు,నిరుద్యోగ యువత సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపు అయ్యన్న రాంచరణ్, నరసింహ పాల్గొన్నారు.




# విద్యార్థి మృతికి సంబంధిత జిల్లా అధికారులు బాధ్యత వహించాలి..

## అధికారుల పర్యవేక్షణ లోపం వలనే పదేపదే అక్కడి హాస్టల్ విద్యార్థులు సూసైడ్లు...అక్షయ మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలి..

## వార్డెన్ ప్రభావతి మేడం గారిని తక్షణ విధుల నుండి తొలగించాలి...

## రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్డిమాండ్...

**జమ్మలమడుగు పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 14**

స్థానిక జమ్మలమడుగు పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ నెంబర్ వన్ కాలేజ్ హాస్టల్ నందు ఈరోజు అక్షయ అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకోని మరణించడం జరిగింది



అయితే ఇక్కడి హాస్టల్ వార్డెన్ ప్రభావతి గారు పర్యవేక్షణ అదేవిధంగా అక్కడి వర్కర్స్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్య వైఖరి పై సమగ్ర విచారణ చేపట్టాలి, ఈ సందరరేగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జగన్,లింగమయ్యా తదితరులు మాట్లాడుతూ, జమ్మలమడుగు పట్టణంలోని నాగలకట్ట వీధిలో ఉన్న ఎస్సీ సంక్షేమ శాఖ నెంబర్ వన్ కాలేజ్ గర్ల్స్ హాస్టల్ నందు పదేపదే విద్యార్థులు ఆత్మహత్యలకు గురవుతున్నారు అయితే ఇక్కడి వార్డెన్ పై గతంలో కూడా ఏ ఒక్క అధికారి చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారు గనుక మరల ఇటువంటి విషయాలు పునరావృతం అవుతున్నాయని చాలా స్పష్టంగా అర్థం అవుతుంది హాస్టల్లో విద్యార్థులకు ఏదైనా జరిగితే అది అక్కడి వార్డెన్ గారు జిల్లా అధికారులు బాధ్యత వహించాలని అధికారుల తప్పిదం వల్లనే ఇటువంటి విషయాలు జరుగుతున్నాయని దీనికి అధికారుల బాధ్యత వహించాలని అక్కడి వార్డెన్ వర్కర్లపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి అదే విధంగా పర్యవేక్షణ సంబంధిత అధికారులపై జిల్లా కలెక్టర్ గారు చర్యలు తీసుకొని వారిని విధులను తొలగించి ఇటువంటి విషయాలు పునరావృతం కాకుండా చూడాలని ఈ సందరరేగా డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో ఉద్యమాలు చేపడతామని తెలియజేస్తున్నాం.....

# వర్గీకరణ కు చట్టబద్ధతే లక్ష్యం,



## ఈ విధ్యా సంవత్సరం నుండే అమలు చేయాలి ,,,,

## బీసీ లకు ఎస్సీ హొదా కోరడం రాజ్యాంగ విరుద్ధం ,,,,

## మాదిగ ఉధ్యోగుల సమాఖ్య డిమాండ్ ,,,,

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 14** ఈ విధ్యా సంవత్సరం నుండే వర్గీకరణ ను అమలు చేసి వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించాలని మాదిగ ఉధ్యోగుల సమాఖ్య ఎమ్మిగనూరు శాఖ డిమాండ్ చేశారు . ఎం ఈ ఎఫ్ తాలుకా అధ్యక్షులు సుధాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అత్యవసర కార్యవర్గ సమావేశంలో గౌరవ అధ్యక్షులు , సలహాదారులు మాధన్న , ప్రసన్న రాజులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష? మాదిగ నాయకత్వం లో ముప్పై సంవత్సరాల సుదీరి సామాజిక పోరాటాల ఫలితంగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు తీర్పు , కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఆంధ్రప్రదేశ్ లో వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ తన నివేదికను సమర్పించిన నేపథ్యంలో ఎస్సీల రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి ఈ విధ్యా సంవత్సరం నుండే వర్గీకరణ అమలు చేయాలని డిమాండు చేశారు , ఎం ఈ ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తిమ్మరాజు , తాలుకా నాయకులు బజారప్ప , రాజశేఖర్ , జయానంద్ మాట్లాడుతూ వర్గీకరణ కమీషన్ నివేదికను బహిర్గతం చేసి ప్రజల్లో ఉన్న అనుమానాలను తీర్చాలని కోరారు , మరియు ఎం ఈ ఎఫ్ తాలుకా నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్యం నాటికి ముందే బీసీ లుగా ఉన్న కురువ / కురుబ కులస్తుల కు ఎస్సీ హొదా కోరడం , ఎమ్మిగనూరు శాసన సభ్యులు బీవి అసెంబ్లీ సాక్షిగా వారికి ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు కోరడం ముమ్మాటికి రాజ్యాంగ విరుద్ధమని , రాజ్యాంగంలో ఆర్టికల్ 340 ప్రకారం అది చెల్లదని , రిజర్వేషన్ల ఫలాల కోసం తరాలుగా బీసీ లైన వారికి రాజకీయ ప్రయోజనాల కోసం లేని పోనీ డిమాండ్లను చేసి ఎస్సీ సామాజికవర్గంలో అనేక అనుమానాలకు , అలజడికి తావివ్వడం ఎమ్మెల్యే బీవికి తగదని వారు అన్నారు . ఎం ఈ ఫ్ తాలుకా అధ్యక్షులు ముప్పసాని సుధాకర్ మాట్లాడుతూ నియోజకవర్గం లో మాదిగల , ఇతర దళిత సమస్యలను ఎప్పటికప్పుడు పద్మశ్రీ మందకృష? మాదిగ దృష్టికి తీసుకెళ్ళి సమస్యల పోరాటానికి పని చేస్తామని , మాదిగ ఉధ్యోగుల సమాఖ్య సమాజంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేసి సమాజానికి తోడుగా ఉంటుందని , మాది కేవలం కుల ఉధ్యమం మాత్రమే కాకుండా సామాజిక సేవ సంస్థ అని గుర్తు చేశారు , జిల్లా ఎం ఈ ఎఫ్ జిల్లా నాయకులు ఆనంద్ , తాలుకా నాయకులు అశోక్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ , ఎంఈఎఫ్ , ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల ద్వారా భవిష్యత్తు లో అనేక ప్రజా , న్యాయమైన పోరాటాలకు సిద్ధం అని అందుకు మాదిగ ఉధ్యోగులు అందరూ ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు , ముగతి ప్రతాప్ కుమార్ మాదిగ పాల్గొన్నారు

# సంపాదనే ధ్యేయంగా ఉద్యమాలలోకి వచ్చిన

## ప్రజా, కుల ఉద్యమకారులకు వార్నింగ్ ,,,,

## బిఎస్ఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ప్రెసిడెంట్ రామతీర్థం అమ్రేష్,,,,,

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 14** ఆంధ్రప్రదేశ్ బిఎస్ఎస్ రాష్ట్ర కార్యాలయం బుదూరు గ్రామం నందు బిఎస్ఎస్ జిల్లా కార్యదర్శి బోయ విజేయుడు ఆధ్వర్యంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేసి ఈ సందరరేగా రాష్ట్ర అధ్యక్షుడు రామతీర్థం అమరేష్ మాట్లాడుతూ..ప్రస్తుతం ప్రజా,కుల ఉద్యమకారులకు ఉద్యమ భావజాలాలు ,రాడికల్ భావాలు, విలువలు ఇవి ఏమీ తెలియకుండా నేను ప్రజాసంఘనాయకుడును, కుల సంఘ నాయకుడును అంటూ వివిధ కుల, ప్రజా సంఘ నాయకులు ఆదోని డివిజన్లో సంపాదనే ధ్యేయంగా, నైతిక విలువలు లేకుండా ప్రజాస్వామ్య భావాలను తుంగలో తొక్కుతున్నారు.అలాంటి నాయకులకు హెచ్చరికలు జారీ చేస్తున్నాను నేను ఆ కుల సంఘ నాయకుడును నేను ఈ ప్రజా సంఘ నాయకుడును అంటూ రిజిస్ట్రేషన్లు లేకుండా జాతిని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న జాతి, కుల ద్రోహులకు మొదటిసారిగా వార్నింగ్ ఇస్తున్నాను, మీ ధోరణిని మార్చుకోకపోతే మీరు ఎక్కడ అన్యాయం చేస్తూ ఎవరి దగ్గర ఎంత లాబింగ్ చేశారో అనేక



విషయాలను జిల్లా ఎస్పీ గారి దృష్టికి తీసుకువెళ్తానని హెచ్చరించారు. నైతిక విలువలు, సాంఘిక విలువలు, ఆర్థిక విలువలు, చారిత్రక విలువలు వివిధ సమస్యలపై అవగాహన ఉన్న నాయకులు ప్రజా కూల ఉద్యమాల్లో ఉంటే బాగుంటుందని తెలియజేశారు, ఎప్పటికైనా ప్రతిభా ఆధారంగా సంస్థాగత నిర్మాణం చేస్తే మన దేశం బాగుపడుతుందని తెలియజేశారునా దగ్గర కుల ఉద్యమకారులు ఎన్నెన్ని తప్పులు చేశారో ఎక్కెడేక్కడ డబ్బులు తీసుకుని లాబింగ్ చేశారో మొత్తం డేటా ఉంది అన్నారు, వారు వారి ధోరణి నీ మార్చుకోకపోతే త్వరలో తోక కత్తరిస్తానని హెచ్చరించారు అనేకమంది కుల, ప్రజా ఉద్యమకారులు అని చెప్పుకునే వారు మీ విలువలు దిగజార్చుకొని అన్యాయంగా బాధితుల పొట్ట కొట్టి లక్షల్లో, కోట్లల్లో సంపాదించుకున్నారు. మీ ధోరణి ను మార్చుకొని ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తే బాగుంటుంది లేకపోతే మీపై త్వరలో ఐటి రిటర్న్ వేస్తానని తెలియజేశారు, నేను ఏ కుల సంఘ నాయకులను, ఏ ప్రజా సంఘ నాయకులను అంటున్నానో వారికి తెలుసని తెలియజేశారు.

# గడివేములలో జనసేన పార్టీఆవిర్భావం సందర్భంగా సంబరాలు..






**గడివేముల పల్లె వెలుగు** నంద్యాల జిల్లా గడివేముల మండలంలో జనసేన పార్టీ కార్యకర్తలు 12వ సంవత్సరము లోనికి అడుగుపెడుతున్న సందరరేగా గడివేముల మండల ప్రెసిడెంట్ చంద్రమోహన్ గారి ఆదేశాల మేరకు గడివేముల్లో జనసేన కార్యకర్తలు సంబరాలు అంబరాన్ని అంటాయి,జనసేన పార్టీ ఆవిరావేం ఏర్పడిన తర్వాత పవన్ కళ్యాణ్ గారు 11 సంవత్సరాల కష్టపడి ప్రజల కోసం పని భారం అని తెలిసి ఆయన ముందు నడిపించిన పార్టీకి జనసేన పార్టీ నాయకుడు పవన్ కళ్యాణ్,అలాంటి పార్టీ ఇప్పుడు (21)ఇరవై ఒక్క ఎమ్మెల్యేల సీటుతో గెలుపొంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రిగా ఎన్నికైన ఏకైక పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కొరకు అభిమానులు మధ్య భారీ కేక్ కట్ చేసి గడివేముల్లో సంబరాలు చేసుకున్నా పార్టీ కార్యకర్తలు, ఈ కార్యక్రమంలో షేక్ ఫరూక్, సమీర్, హర్షిద్. రామకృష? గోహార్ సాహెబ్. జనసేన పార్టీ జనసైనికులు పాల్గొన్నారు.

# పడగ విప్పినపాత కక్షలు

## టిడిపి నేత దారుణ హత్య

## 30 వ వార్డు కార్పొరేటర్ తండ్రి సంజన

## షరీన్ నగర్ లో కలకలం రేపిన ఘటన

## పాత కక్షలే కారణమా?



**కర్నూలు పల్లె వెలుగు బ్యూరో** కర్నూలు 30 వార్డు కార్పొరేటర్ జయరాముడు తండ్రి టిడిపి నేత సంజన్నను దారుణంగా హత్యకు గురైన ఘటన శుక్రవారం రాత్రి నగరంలోని షరీఫ్ నగర్ లో చోటుచేసుకుంది. దీంతో కాలనీలో కలకలం రేగింది. ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. శుక్రవారం రాత్రి సుమారు 9:30 గంటల సమయంలో సంజన్న నివసిస్తున్న షరీఫ్ నగర్ లోని మందిరం గూడేకల్లు అల్లిపీర స్వామి మందిరానికి ప్రార్థన చేసుకోవడం కోసం ప్రతి శుక్రవారం వెళ్లేవాడు. ఈ నేపథ్యంలో బైకు మందిరం ముందర ఆపి లోపలికి వెళ్లే ప్రయత్నం చేస్తుండగా హఠాత్తుగా కొంతమంది గుర్తుతెలియని దుండగులు ఒక్కసారిగా కత్తులతో దాడి చేసినట్టు తెలుస్తోంది. దుండగులు పథకం ప్రకారం ముందస్తుగానే ప్రణాళిక రచించి ఈ దాడికి తెగబడినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. ఈ హత్య వెనక పాత కక్షలు కారణమై ఉండొచ్చని చర్చ జరుగుతోంది. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తేలనుంది.

# కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు..

## తీవ్రంగా స్పందించిన శ్రీనివాస్ గౌడ్

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేత శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "మాకు స్టేచర్ ఉందని విర్రవీగితే స్ట్రెచర్ మీదకు వెళ్లారు, తర్వాత వెళ్లేది మార్చురీకే" అని కేసీఆర్‌ను ఉద్దేశించి రేవంత్ రెడ్డి అన్నారని బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఈ వ్యాఖ్యలపై శ్రీనివాస్ గౌడ్ స్పందిస్తూ, రేవంత్ రెడ్డి చేసిన మార్చురీ వ్యాఖ్యలు అత్యంత హేయమైనవని, ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తండ్రి వంటి కేసీఆర్ మరణం కోరుకుంటారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో అసెంబ్లీ ఎలా జరిగింది, ఇప్పుడు ఎలా జరుగుతుందో ప్రజలు చూస్తున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ హయాంలో సభ కౌరవ సభను తలపిస్తోందని అన్నారు.









# ఆనందోత్సాహాలతో హోళీ సంబరాలు.

**కేసముద్రం, మార్చి 14పల్లె వెలుగు :** శుక్రవారం రంగుల పండుగ హొలీని తర తమ వేదం లేకుండా అందరూ కలిసి ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. క ృత్రిమ రంగులు కాకుండా సహజ రంగులు పూసుకుంటూ, డిజె పాటలతో ఆడి పాడారు. గౌడన్నలు తాటి చెట్లపైకి సామూహికంగా ఎక్కి అందరికీ హోళీ శుభాకాంక్షలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలిసి సంతోషంగా సాగాలని సందేశాన్ని ఇచ్చే హోలీ పండుగను వసంతానికి స్వాగతం పలుకుతూ ప్రజలందరూ సంబరాలు జరుపుకున్నారు.







## పాడి రైతుల పాల బిల్లు వెంటనే మొత్తం విడుదల చేయాలి

### బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జెనిగల మహేష్ యాదవ్



**వెల్దండ, మార్చ్,15పల్లె వెలుగు** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం ఎక్వాయిపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జెనిగల మహేష్ యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత మా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు పాడి రైతులకు 15 రోజులకు ఒకసారి పాల బిల్లు ఇచ్చేది ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అసలు రైతులను పట్టించుకోవడం లేదు మండలంలో విదవిధ గ్రామాలలో పాడి రైతులకు పాల బిల్లు కొంతవరకు కొంతమందికి వచ్చాయి చాలామంది రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు అయినా కాంగ్రెస్ ప్రభుత్వానికి కనికరం లేదు నెలలు గడుస్తున్న బిల్లులు రావడంలేదని పాల రైతులు చాలా ఆవేదన చెందుతున్నారు పాల బిల్లులు మొత్తం వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తామని ఈ సందరరేగా హెచ్చరించారు

## ఎమ్మెల్యే కి హోలీ శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు



**కాప్రా పల్లె వెలుగు మార్చి 14:** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారిని (డీ ఆర్)

ఏ ఎస్ రావు నగర్ డివిజన్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి హోలీ పండుగ శుభకాంక్షలు తెలియజేసిన. మైనార్టీ నాయకులు బద్రుద్దిన్, రహీం, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బైరీ నవీన్ గౌడ్, ఇంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# హోలీ వేడుకల్లో మనుమరాళ్లతో కలిసి మాజీ మంత్రి మల్లారెడ్డి డ్యాన్స్..

డ్యాన్స్, స్పీచ్‌లతో అలరించే మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. హైదరాబాద్ బోయిన్‌పల్లిలోని తన నివాసం వద్ద మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డితో కలిసి వేడుకల్లో సందడి చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి రంగులు పూస్తూ, కాసేపు మనుమరాళ్లను తన భుజాలపై మోసుకొని మాజీ మంత్రి డ్యాన్స్ చేశారు. ఇలా సరదాగా న ృత్యం చేసి, డప్పు కొడుతూ స్థానికులు, పిల్లలను ఆయన ఉత్సాహపరిచారు. మల్లారెడ్డి హోలీ సంబరాల తాలూకు వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది.



## హోలీ సంబరాల్లో పాల్గొన్న ఎస్ఐ వెంకటేశ్వర్లు



**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 14పల్లె వెలుగు** శుక్రవారం హోలీ పండుగ సందరరేగా ములుగు జిల్లా కేంద్రంలో హనుమకొండ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అల్లం అప్పయ్య మా బావగారు మరియు ములుగు ఎస్సై వెంకటేశ్వర్లు గారు గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ మరియు జర్నలిస్టులు ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ములుగు జిల్లా కేంద్రంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి డీజే సాంగ్స్ ఆధ్వర్యంలో హోలీ ఉత్సవాలు వేడుకలు ఘనంగా పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగినది అని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ హోలీ వేడుకలు ములుగు జిల్లా ప్రజలందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్న మీ ముంజాల బిక్షపతి గౌడ్ ములుగు జిల్లా మంత్రివర్యులు సీతక్క గారికి ములుగు జిల్లా కలెక్టర్ గారికి ములుగు జిల్లా ఎస్పీ గారికి హోలీ శు భాకాంక్షలు తెలియజేస్తున్న ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ హోలీ సందరరేగా ముంజల మాట్లాడుతూ హోలీ వేడుకలు జిల్లా కేంద్రంలో ప్రశాంతంగా జరిగినాయి ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ హోలీ పండుగను సాంప్రదాయ నడుమ ఘనంగా జరుపుకున్నారు ప్రక ృతి సహజ సిద్ధమైన రంగుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది జిల్లా ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ తెలిపారు అందరినీ ఒకచోటకు చేర్చి ములుగు జిల్లా ప్రజలందరి లో సంతోషం నింపాలని అందరి జీవితాల్లో వెలుగు నింపాలని ముంజాల అన్నారు హోలీ పండుగను భారతదేశంలోనే కాకుండా నేపాల్ బంగ్లాదేశ్ ఇతర దేశాలలో కూడా పెద్ద ఎత్తున వైభవంగా హోలీ పండుగను ఘనంగా జరుపుకుంటారని హోలీ పండుగ సందరరేగా జిల్లా కేంద్రంలో ఆయన అన్నారు ఈరోజు జరిగిన హోలీ వేడుకల్లో నాయకులు నాయకపోడు జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్ దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోయిల మహేష్ టిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆదివాసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు అన్నవరం రవికాంత్ మంకిడి రవి ఉపాధ్యాయ సంఘం జేఏసీ ములుగు జిల్లా అధ్యక్షులు మధు సుదన్ తెలంగాణ ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు గుల్ల గట్టు సంజీవ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు బాబురావు గారు ఆదివాసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు అన్నవరం రవికాంత్ జర్నలిస్టు సంఘ నాయకులు భూక్య సునీల్ గుండ్ల రాజు గాదం దేవేందర్ కుమార్ పాండ్యా ఉపాధ్యాయ సంఘం ములుగు జిల్లా నాయకులు బాణాల సుధాకర్ ప్రజాసేన రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ కంటి రమేష్ వర్మ సీతక్క పిఏ లక్కీ బొమ్మ కంటి రమేష్ విశ్వబ్రాహ్మణ సంఘం ములుగు జిల్లా ఎల్కతుర్తి రాజన్న ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు అశోక్ మాజీ ఎంపిటిసి తిరుపతిరెడ్డి ఉపాధ్యాయ సంఘం నాయకులు రహీముద్దీన్ తదితరుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో డీజే పాటలతో ఘనంగా నిర్వహించిన ములుగు జిల్లా ప్రజా సంఘాల నాయకులు



## మేము నిలబడ్డాం నాలుగు దశాబ్దాల టిడిపిని కూడా నిలబెట్టాం ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్




**పిఠాపురం చీఫ్ బ్యూరో మార్చి 14 పల్లె వెలుగు** జనసేన పార్టీ 12వ ఆవిరావే దినోత్సవం సందరరేగా భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడ లో జయ కేతనం పేరుతో సభను ఏర్పాటు చేశారు ఈ సభకు భారీ ఎత్తున ప్రజలు హాజరయ్యారు ఈ సభలో పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రసంగిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు ఆయన మాట్లాడుతూ 2018లో పోరాట యాత్ర చేశాము 2019లో పోటీ చేశాము అడుగు ముందుకు వేసాం మనం నిలబడ్డాం అలాగే గతంలో నిర్బంధంలో ఉంచారు నన్ను తిట్టని తిట్టు లేదు చెయ్యని కుట్ర లేదన్నారు అసెంబ్లీ గేటును కూడా తాకలేవని చెప్పారు 100% స్ట్రైక్ రేటుతో ఘనవిజయం సాధించాము ఇవాళ జయకేతనం ఎగురవేస్తున్నామని పవన్ పేర్కొన్నారు అలాగే పార్టీ ఆవిరావేం గురించి మాట్లాడుతూ కర్మ స్థలం ఆంధ్ర నాకు పునర్జన్మ ఇచ్చింది అని ఆయన అన్నారు ఆడపడుచుల పోరాట సూర్తిని మరచిపోలేను ప్రజల ద ృష్టిలో అందరూ ద ృష్టిలో రాణి వీరనారి గున్నమ్మలు జనసేన ఆడపడుచులు అందరి క్షేమము ఆకాంక్షించే సూర్య దేవుని లేలేత కిరణాలు తేడా వస్తే కాల్ చెయ్ కతం చేసే లేజర్ టీములు జనసేన వీర మహిళలని ఆయన పేర్కొన్నారు




## ఘనంగా జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 14 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి సోదరుడు ఇరిగేలా సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని జనసేన పార్టీ ఆఫీస్ కార్యాలయంలో జనసేన పార్టీ12వ ఆవిరావే దినోత్సవ వేడుకలను కార్యకర్తలు అభిమానుల మద్య ఘనంగా నిర్వహించారు ఈ సందరరేగా ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ 11 సంవత్సరాల నుండి పోరాట పటిమ చేసిన జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నేడు పిఠాపురంలో జరగబోయే జనసేన జయకేతనం భారీ బహిరంగ సభలో తొలిసారి ఉత్సవం జరుగుతుంది ఈ సభకు మహా కుంభమేళా రీతిలో అక్కడికి విచ్చేస్తున్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అందరికీ క ృతజ్ఞతలు సభకు విచ్చేసిన ప్రతి ఒక్కరూ తమ ఇంటికి జాగ్రత్తగా చేరుకోవాలని ఆయన సూచించారు.. ఈ కార్యక్రమంలో ఆళ్ళగడ్డ తాలూకా మైనార్టీ మాబు హుస్సేన్, సిరివెళ్ల మండల నాయకులుపెసరాయి చాంద్ భాష , ఉయ్యాలవాడ మండల నాయకులు దూదేకుల బాబు, రుద్రవరం నాయకులు డేవిడ్, ఆళ్లగడ్డ పట్టణ నాయకులు రంగస్వామి, నాగేంద్ర, సాధక్ , హుస్సేన్ ,డాలు రత్నమయ్య, దూదేకుల గురప్ప మరియు ఇరిగెల,జనసేన పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499